ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

31-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 361, పేజీలు : 12 వెల : 6.50


అమరరాజా ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం 2లో

పాక్ మసీదులో పేలుడు 44 మంది మృతి 5లో



సోమవారం విశాఖలో జరిగిన ఉక్కు గర్జనలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

## ఉక్కు ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు

### భవిష్యత్ పోరాటాలను ముందుండి నడిపిస్తాం

### ఇది ముఖ్యమంత్రి మాటగా చెబుతున్నా

### విశాఖ ఉక్కు కేంద్రం హక్కు కాదు... తెలుగోడి హక్కు

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ఉంటుందని, ఉక్కు కర్మాగార పరిరక్షణ కోసం భవిష్యత్తులో జరిగే ఉద్యమాలను ప్రభుత్వం ముందుండి నడిపిస్తుందని ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటగా చెబుతున్నానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు సోమవారం ప్లాంట్ ఆవరణ అయిన త్రిష్నా గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఉక్కు ప్రజాగర్జన సభలో మంత్రి అమర్‌నాథ్ ప్రసంగించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ప్రారంభించిన ఆయన ప్రసంగం ఆద్యంతం కార్మికులకు భరోసాను కల్పిస్తూ ఉద్యమానికి మరింత ఊతమిస్తూ సాగింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ మీద లక్షలాది మంది ఆధారపడి పనిచేస్తున్నారని, లాభాలలో కొనసాగుతున్న స్టీల్‌ప్లాంట్‌ను దొంగ చాటుగా ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచనను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు 7వందల రోజులకు పైగా కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవట్లేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. 60వ దశకంలో తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు అనేక పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి అప్పటి ప్రధానుల మెడలువంచి ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నారని ఆయన తెలియజే ≫2

యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం: దద్దరిల్లిన ఉక్కు ప్రజాగర్జన 2లో

# అభివృద్ధిలో రాష్ట్రం దూకుడు

● 11.43% వృద్ధిరేటుతో ముందంజ ● బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మరింత సాయం ● ఇప్పుడు జరుగుతున్నది పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం ● 'జగనన్న చేదోడు' మూడోవిడత పంపిణీలో సిఎం జగన్



సోమవారం వినుకొండ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**వినుకొండ (పల్నాడుజిల్లా), జనవరి 30, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో తోడేళ్లందరూ ఒక్కటవుతున్నారని.. అయతే మీ బిడ్డలా సింహంలా ఒక్కడినే నడుస్తున్నానని సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పేదలకు, పెత్తందారులకు మధ్య నడుస్తున్న యుద్ధం అన్నారు. మాట ఇస్తే నిలబడే వ్యక్తి ఒకవైపు ఉంటే, వెన్నుపోట్లు, మోసాలు చేసే తోడేళ్ల మరోవైపు ఉన్నారని సిఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న చేదోడు పథకం కింద లబ్దిదారులకు మూడవ విడత సాయాన్ని సోమవారం పల్నాడుజిల్లా వినుకొండలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు.. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిఎం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గతంలో మునలాయన పాలన ఉండేదని, వారందరూ దోచుకో, పంచుకో, తినుకో అన్న విధానంలో పనిచేశారని దుయ్యబట్టారు. కాగా, మీ బిడ్డ నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ అన్ని వర్గాల ప్రజలకుతోడుగా నిలిచాడని అన్నారు. 'నవరత్నాలు' ఇతర సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నామన్నారు.

వినుకొండలో ఇవాళ్ల దేవుడి దయతో,మీ అందరి చల్లని దీవెనలతో మరో మంచి కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. వెనుకబడిన కులాలను, వర్గాలను, వెన్నెముక కులాలుగామారుస్తామని మాటఇచ్చామని, ఈ మూడేళ్లలో నవరత్నాలులోని ప్రతి పథకాన్ని రాష్ట్రంలోని ప్రతి వర్గాలకుటుంబానికి మేలు జరిగేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఇచ్చిన మాట అమలుచేసే విషయంలో భాగంగా ఇవాళ సొంత దుకాణం ఉన్న రజక సోదరుడికి, నాయీ బ్రాహ్మణులకు, దర్జీ అక్కా ≫2

## ఢిల్లీకి జగన్

### ప్రత్యేక విమానంలో పయనం

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్త ప్రతినిధి:** వాయిదా పడుతుకుందన్న సోమవారం నాటి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిల్లీ ప్రయాణం యథాతథంగా కొనసాగింది. కాకుంటే అనుకున్న విమానంలో కాకుండా ప్రత్యేక విమానంలో సిఎం జగన్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఢిల్లీ వెళ్లారు. షెడ్యూల్‌ప్రకారం సిఎం జగన్ ఢిల్లీ వెళ్లాలి. అయితే ఆయన ఢిల్లీ వెళ్లే విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో టెకాఫ్ అయిన కొద్ది సేపటికి సురక్షితంగా పైలెట్లు ల్యాండ్ చేసారు. విమానం కచ్చితంగా నేటి సాయంత్రం ≫2

## సిఐడి విచారణలో విజయ్

### మళ్లీ ఫిబ్రవరి 16న హాజరు కావాలని ఆదేశం



**గుంటూరు లీగల్, జనవరి 30, ప్రభాతవార్త :** సరైన ప్రశ్నలకు సరైన సమాధానాలు అందించామని, సిఐడి పోలీసులు ఎటువంటి ఇబ్బందికి గురిచేయలేదని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడి కుమారుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయకుమార్ వెల్లడించారు. భారతి పే పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో విజయ్‌కు సీఐడీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం సిఐడి కార్యాలయంలో హాజరయ్యారు. ఉదయం 11.30గంటల నుండి సాయంత్రం 6.45వరకు విచారణ కొనసాగింది. ఉదయం ఆయన తండ్రి అయ్యన్నపాత్రుడుతో కలసి విజయ్ గుంటూరు వచ్చారు. విశాఖపట్నంకి చెందిన సీనియర్ న్యాయవాది ఈశ్వరరావు, గుంటూరుకు చెందిన మరో సీనియర్, యువన్యాయవాది మాగులూరి హరిబాబుల సమక్షంలో సిఐడి పోలీసులు పలు ప్రశ్నలు సంధించారు. విచారణ అనంతరం విజయ్ విలేకరులతో మాట్లాడుతూ అసంబద్ధమైన కొన్ని ప్రశ్నలకు తాను సమాధానాలు చెప్పలేదని, ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. ^Finance scheme/credit/down payment mentioned in the advertisement shall be at the sole discretion and terms and conditions specified by Mahindra financier only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above shown offers are applicable on MY-2022 models only. Above offers are valid till 31st January 2023.



సోమవారం రాజ్‌భవన్‌లో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

## మహాత్మాగాంధీ జీవితం

# అందరికి ఆదర్శనీయం

## గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అహింసా దినోత్సవం" ఆయన జయంతిని. షహిద్ దినోత్సవంగా వర్ధంతిని జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వ కారణమన్నారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు.

గవర్నర్ జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ విశ్వవ్యాప్తంగా శాంతి, సహనం, నిబద్ధత నిజాయితీకి నిదర్శనంగా నిలిచారన్నారు. ఆయన అనుసరించిన విధానాలు జాతీయోద్యమాన్ని బలోపేతం చేసాయన్నారు. సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పౌరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకు రాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాది మంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు. గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు.

గాంధీ మార్గం నేటి తరానికి ఆదర్శనీయం కావాలన్నారు. గాంధీ ద్వారా పట్టుదల, ఆత్మనిబ్బరతను ఆలవర్చుకోవాలన్నారు. జాతీయాభిమానం మనలో వృద్ధి కావాల్సి వుందన్నారు. రాష్ట్రం, దేశం సుస్థిర లక్ష్యాలను సాధించడానికి యువత గాంధీని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌పి సిసోడియా, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాష్ట్రం దూకుడు

≫ చెల్లెమ్మలకు ఏలా రూ.10వేలు ఆర్థికసాయం చేసేలా జగనన్న చేదోడు పథకాన్ని తీసుకొచ్చామని అన్నారు. ఎక్కడా లంచాలకు తావులేని వ్యవస్థతో ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా వివక్ష లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు.. ఇవాళ రూ.330 కోట్లు నేరుగా ఖాతాల్లోకి జమచేస్తున్నామని వివరించారు.. మొత్తంగా జగనన్న చేదోడు పథకం కింద రూ.927 కోట్లు జమ చేసినట్టు అవుతుందన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా గ్రామస్థాయిలో పారదర్శకంగా జరుగుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం మొత్తంగా 43 నెలల పాలనలో కేవలం బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లమ్మల కుటుంబాల్లోకి చేర్పించిన సొమ్ము అక్షరాల రూ.1,92,937 కోట్లు ఇచ్చామని సగర్వంగా చేశానని సంతోషంగా తెలియజేస్తున్నానని అన్నారు. నాన్ డిబిటి ద్వారా రూ.3లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాలకు ఇవ్వగలిగానని చెప్పారు. బీసీలకు సంబంధించి, ఎస్సీలకు సంబంధించి, ఎస్టీలకు సంబంధించి, మైనారిటీలకు సంబంధించి మొట్టమొదటి వైకాపా ప్రభుత్వం ఇవాళ్ల వైఎస్ జగన్ నోటి నుంచి వచ్చే మాట నాబీసలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు నావాళ్లు అని అనని రోజు లేదన్నారు.. ప్రతి రోజు ప్రభుత్వం వీళ్ల మంచి కోసం ఉందని నా.నా.నా అని సంబోధిస్తూ పాలన చేస్తున్నామన్నారు. వర్గాలుగా తీసుకుంటే రైతులు, అక్కచెల్లెమలు, అవ్వ, తాతలు, చదువుకుంటున్న పిల్లలు ఇలా ఎవరిని తీసుకున్నా.. ఏ ప్రాంతాన్ని తీసుకున్నా ప్రతి గడపకు ఇంతముందు ఏ ప్రభుత్వం చేయని విధంగా దేవుడి దయతో , ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. జగన్న చేదోడు ద్వారా ఇవాళ ప్రయోజనగం పొందుతున్న నాయీబ్రాహ్మణులు 47,537 మంది, రజక సోదరులు 1,14,661 మంది, టైలర్ అక్కచెల్లెమ్మలు 1,67,951 మంది వెరసి 3.30లక్షల మంది ఇవాళ వారి కుటుంబాల్లో సంక్రాంతి వేడుకలు జరగబోతున్నాయని చెప్పటానికి గర్వపడుతున్నానని అన్నారు. వీరి గురించి ఎపుడూ కూడ గతంలో ఎవరూ ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రం దేశంలో జీడిపి ప్రకారం చూస్తే మన పెరుగుదల 11.43 శాతంతో జీఎస్‌డిపిలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉందని చెప్పటానికి గర్వపడుతున్నానని అన్నారు. అన్ని రాష్ట్రాల కంటే ఏపి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అయితే ఇది నచ్చనవాళ్లు రాష్ట్రం శ్రీలంక అవుతుందని అబద్ధాలు చెబుతున్న నేపథ్యంలో ఒక్కసారి ఆలోచన చేయండి అని అన్నారు. వాళ్ల హయాంలో ఎపుడూ జరగని విధంగాదేశానికి దిక్సూచిలా ఏపి ఎందుకు పరుగులు తీస్తుందో ఆలోచన చేయండి అని కోరారు. రాష్ట్రంలో ప్రతి రంగాన్ని చేయిపట్టుకుని నడిపిస్తేనే అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని, ప్రతి కుటుంబం బాగుపడుతుందన్నారు. ఇవాళ రాష్ట్రంలోకులాల మధ్య యుద్ధం జరగటం లేదని, క్లాస్‌వారు, పేదవారు ఒక వైపున ఉంటే పెత్తందారులు మరోవైపు ఉండి యుద్ధం జరుగుతోందన్నారు. ఇవాళ యుద్ధం జరుగుతుంది మాట ఇస్తే మాట నిలబడే వ్యక్తి ఒకవైపు, వెన్నుపోట్లు, మోసాలు చేసేవారు మరోవైపు ఉన్నారన్నారు. వైఎస్సార్సీకి పొత్తులు లేవని, ఎవరిమీద నిలబడదని అన్నారు. మీ బిడ్డ ఒక్కడే సింహంలా ఒక్కడే నడుస్తున్నాడని, తోడేళ్లందరూ ఒక్కటవుతున్నారని అన్నారు. అయితే భయపడేది లేదన్నారు. ఇంకా మంచి చేసే ఆలోచనలు, పరిస్థితులు ఇవ్వాలని , ప్రజల దీవెనలు కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా బటన్ నొక్కి 'జగనన్న చేదోడు' పథకం కింద బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమచేశారు.

# సిఐడి విచారణలో విజయ్

≫ప్రధానంగా పార్టీ సోషల్ మీడియా, ఐటిడిపి అంశాలతోపాటు, తెలుగుదేశం పార్టీ స్ట్రక్చర్ విధానాలు గురించి ఎక్కువ ప్రశ్నలు సంధించారని పేర్కొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో తాను పార్టీలో పని చేస్తున్నానని, అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పానని వివరించారు. తన ఫోన్ తీసుకోలేదని తెలిపారు. బీసీల సంక్షేమం చూస్తున్నామంటూ, బీసీలపై ప్రభుత్వం దాడులు చేస్తుందని ఆరోపించారు. ఇలా ఉండగా విజయ్ హాజరు నేపథ్యంలో సీఐడి కార్యాలయానికి వెళ్ళే మార్గంలో పోలీసులు ఉదయం నుండి ఆంక్షలు విధించారు. కార్యాలయానికి దూరంగానే తెదేపా శ్రేణులను ఆపేశారు. తెదేపా నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో అక్కడ పెద్దసంఖ్యలో పోలీసులు మోహరించారు.

ఈ కేసు పూర్వాపరాల్లోకి వెళితే, భారతి పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో ఇదివరకు హైదరాబాద్‌లో విజయ్ నివాసానికి వెళ్ళిన ఏపిసిఐటి పోలీసులు అక్కడ హంగామా సృష్టించారని, విజయ్ ఇంట్లో లేకపోవడంతో చిన్నపిల్లలను, పనిమనిషిని భయ భ్రాంతులకు గురిచేశారని, పోలీసుల వైఖరిపై విజయ్ తరపున న్యాయవాది కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సీఐడి పోలీసుల తీరును తప్పుపట్టింది. విచారణ చేయాలనుకుంటే ముందుగా 41(ఎ) నోటీసు జారీచేసి వెళ్ళాలని సూచించింది. దీంతో విజయ్‌పై చర్యలను తాత్కాలికంగా నిలిపేయాల్సి వచ్చింది. ఉన్నట్టుండి అదే కేసులో మళ్ళీ నోటీసులు ఇవ్వడంతో విజయ్ సోమవారం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి వచ్చింది. సిఐడి సిఐ పెద్దిరాజు సహా మరో ఇద్దరు సిఐలు విజయ్‌ను విచారించినట్లు తెలిసింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:30/01/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:172 | DAY - KUIL SERIES Dr No:172 |
| 1st Prize Rs.100000/- 734195 | 1st Prize Rs.100000/- 336682 |
| 2nd Prize Rs.7000/- 24721 | 2nd Prize Rs.7000/- 51766 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15478 17203 39817 52818 68130 | 06583 06942 14362 19689 65520 |
| 74275 80396 86544 91225 99462 | 69896 70851 82803 83988 98594 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3149 4121 4617 5075 5580 6546 8300 | 0301 0584 2893 3414 4284 4992 6254 |
| 9390 9765 9806 | 8247 9435 9595 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0016 1642 2367 3522 3959 4294 4775 | 0578 1147 2163 3836 3968 4145 4265 |
| 4972 5912 8629 | 6539 7878 8587 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0022 1708 2828 5021 6492 7442 9238 | 0018 1049 2651 4443 5794 7260 8613 |
| 0118 1761 3047 5226 6539 7678 9289 | 0029 1349 2733 4473 5877 7339 8708 |
| 0214 1817 3053 5513 6563 7752 9389 | 0069 1374 3050 4514 6056 7354 8991 |
| 0240 2119 3084 5593 6574 7879 9499 | 0131 1435 3106 4639 6206 7500 9138 |
| 0337 2184 3549 5642 6617 7895 9522 | 0187 1449 3114 4929 6404 7636 9212 |
| 0370 2198 3568 5727 6737 7965 9615 | 0226 1504 3219 4978 6580 7748 9454 |
| 1014 2246 3744 5742 6813 8033 9662 | 0279 1670 3228 5003 6598 7815 9520 |
| 1025 2257 3825 5942 6907 8066 9686 | 0304 1886 3308 5035 6736 7826 9624 |
| 1038 2305 3872 6002 6908 8112 9831 | 0529 1917 3336 5066 6783 7888 9861 |
| 1186 2382 4068 6126 7079 8299 9928 | 0586 1943 3415 5115 6844 7968 9870 |
| 1384 2443 4090 6236 7084 8559 | 0659 1982 3552 5298 6863 8094 |
| 1464 2513 4217 6278 7259 8689 | 0803 1997 3575 5318 6988 8413 |
| 1507 2516 4474 6365 7333 8887 | 0841 2077 3719 5331 7121 8463 |
| 1530 2546 4506 6443 7344 9172 | 0934 2202 3800 5496 7173 8536 |
| 1583 2702 4673 6445 7385 9228 | 0956 2408 4154 5689 7234 8550 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:30/01/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:172 | DAY - DEAR SERIES Dr No:172 |
| 1st Prize Rs.100000/- 689124 | 1st Prize Rs.100000/- 539251 |
| 2nd Prize Rs.7000/- 63020 | 2nd Prize Rs.7000/- 12762 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23956 25967 27096 37867 79460 | 02756 03411 19822 38297 41479 |
| 85250 88732 90815 96421 96628 | 52621 63788 73515 82425 92503 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0342 2559 3986 4106 5651 8145 8555 | 0501 4931 5417 5465 7815 8594 8755 |
| 8733 9200 9700 | 9274 9401 9577 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1353 2222 3768 4022 4298 5135 5991 | 3053 3243 3626 3637 3944 4237 5314 |
| 7705 7853 9619 | 6523 7519 8900 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0221 1823 3047 4346 6524 7837 9126 | 0056 1316 2785 4384 6222 8381 9398 |
| 0452 1913 3108 4540 6526 7983 9408 | 0127 1357 2950 4458 6236 8382 9413 |
| 0486 1989 3163 4793 6667 8098 9597 | 0242 1430 3027 4565 6383 8408 9467 |
| 0830 2000 3333 4848 6704 8111 9624 | 0247 1466 3054 4646 6578 8424 9529 |
| 0917 2188 3434 4962 6748 8174 9677 | 0445 1471 3267 4654 6649 8472 9551 |
| 1051 2195 3493 5212 6763 8218 9710 | 0485 1749 3497 4783 6867 8583 9583 |
| 1056 2282 3577 5289 6843 8284 9884 | 0607 1957 3608 5054 7020 8616 9717 |
| 1246 2464 3618 5328 6952 8316 9889 | 0689 1984 3829 5186 7021 8692 9823 |
| 1268 2554 3638 5441 6979 8367 9957 | 0861 2074 3834 5426 7149 8696 9835 |
| 1284 2650 3786 5505 7306 8378 9975 | 0903 2143 4054 5615 7227 9023 9908 |
| 1334 2699 3813 5980 7371 8389 | 0934 2270 4151 5801 7281 9054 |
| 1364 2719 3958 5988 7436 8419 | 1047 2278 4244 5872 7565 9131 |
| 1374 2807 4292 6169 7490 8578 | 1126 2343 4312 5883 7848 9248 |
| 1590 2815 4306 6448 7535 8584 | 1140 2364 4326 6180 8104 9284 |
| 1628 3008 4312 6484 7684 9033 | 1267 2410 4334 6204 8210 9385 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:30/01/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:172 | DAY - VAIRAM SERIES Dr No:31 |
| 1st Prize Rs.100000/- 163837 | 1st Prize Rs.50000/- 256479 |
| 2nd Prize Rs.7000/- 44159 | 2nd Prize Rs.7000/- 94986 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05770 07653 09626 12627 44405 | 05441 13046 22039 28338 30550 |
| 48118 76863 80567 93405 97402 | 43072 68733 93559 94315 94387 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0589 3680 4278 5405 6851 7514 7767 | 0954 2715 3919 5059 6274 7498 8063 |
| 9038 9605 9876 | 9090 9605 9649 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1921 2612 2688 2763 3187 4126 4286 | 0476 1113 3032 3047 3499 4938 6616 |
| 7529 7818 9809 | 8052 9348 9819 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1400 2792 4544 6460 7891 9302 | 0142 1699 3363 5261 6812 7796 9000 |
| 0222 1458 2808 4619 6775 8016 9368 | 0209 1704 3364 5339 6830 7846 9049 |
| 0424 1606 2971 4638 6777 8060 9390 | 0335 1821 3651 5344 6885 7859 9180 |
| 0629 1621 3182 4649 6834 8074 9419 | 0422 1827 3738 5408 6900 7909 9230 |
| 0641 1782 3254 4705 7036 8288 9610 | 0534 1943 4027 5446 6929 8300 9399 |
| 0653 1923 3275 5195 7104 8307 9630 | 0566 2098 4194 5669 7052 8348 9419 |
| 0657 1931 3489 5421 7157 8311 9704 | 0610 2224 4207 5771 7073 8363 9442 |
| 0762 1948 3515 5469 7182 8343 9786 | 0784 2301 4623 5792 7128 8412 9641 |
| 0855 1958 3611 5486 7221 8388 9795 | 0831 2394 4829 5887 7190 8440 9692 |
| 0859 2041 3782 5716 7304 8444 9970 | 0880 2433 4870 5930 7250 8521 9818 |
| 0927 2069 3809 5779 7368 8652 | 0883 2546 4878 5956 7317 8558 |
| 1179 2231 3908 5781 7403 8838 | 1185 2680 5042 6061 7370 8616 |
| 1269 2374 3928 5788 7476 8938 | 1382 2683 5137 6085 7401 8633 |
| 1349 2666 4198 5943 7679 8976 | 1607 3041 5143 6595 7540 8702 |
| 1389 2785 4342 6373 7870 9068 | 1637 3334 5180 6722 7542 8867 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:30/01/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:172 | DAY - MANI SERIES Dr No:31 |
| 1st Prize Rs.50000/- 371128 | 1st Prize Rs.50000/- 583535 |
| 2nd Prize Rs.7000/- 49131 | 2nd Prize Rs.7000/- 31730 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02228 24691 37507 48175 50248 | 21516 28501 28998 51171 56105 |
| 59167 61616 65604 70004 90435 | 56862 76054 76074 79302 81795 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0099 0584 3956 4952 5198 5518 6420 | 0191 0499 0601 0677 2504 2827 2866 |
| 7312 9631 9759 | 3457 5040 6246 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1563 2665 2980 3274 3285 3809 4208 | 0077 0613 1684 3473 5943 7746 7940 |
| 6456 7258 7462 | 8503 9200 9272 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1326 3150 4587 5748 7652 9201 | 0268 2238 3285 4526 5968 7219 8858 |
| 0085 1427 3230 4651 5808 7790 9205 | 0388 2306 3409 4569 6063 7264 9262 |
| 0284 1447 3366 4778 5967 7907 9212 | 0603 2346 3527 4587 6134 7719 9276 |
| 0297 1577 3446 4871 6203 7941 9272 | 0686 2393 3538 4658 6137 7795 9392 |
| 0339 1656 3478 4942 6370 8048 9340 | 0869 2463 3568 5091 6222 8126 9423 |
| 0762 1993 3557 4965 6422 8317 9526 | 0987 2512 3639 5109 6268 8181 9468 |
| 0786 2008 3563 5004 6651 8361 9610 | 1058 2596 3683 5242 6318 8315 9529 |
| 0910 2037 3922 5030 6686 8505 9789 | 1301 2629 3799 5259 6411 8469 9611 |
| 0914 2148 4047 5032 6696 8515 9872 | 1611 2651 3817 5302 6420 8489 9733 |
| 0979 2171 4090 5071 6705 8884 9888 | 1650 2721 4096 5412 6485 8492 9946 |
| 1129 2459 4141 5166 6881 8914 | 1792 2734 4193 5526 6507 8703 |
| 1199 2897 4280 5339 7002 8986 | 1828 2814 4232 5539 6671 8705 |
| 1261 2922 4343 5450 7269 9003 | 2115 3002 4334 5775 6787 8785 |
| 1262 3064 4429 5451 7420 9067 | 2150 3082 4467 5851 6950 8793 |
| 1323 3137 4484 5689 7510 9080 | 2227 3220 4516 5946 7179 8797 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:30/01/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:172 | DAY - VISHNU SERIES Dr No:172 |
| 1st Prize Rs.50000/- 445243 | 1st Prize Rs.50000/- 857758 |
| 2nd Prize Rs.7000/- 37517 | 2nd Prize Rs.7000/- 52331 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01459 19819 25508 28390 37945 | 00158 12575 13199 30225 30912 |
| 46197 59159 68636 71641 91535 | 32339 40515 42826 65821 85724 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0674 0786 1760 3712 5293 5975 7233 | 0804 1337 2249 3096 3467 3650 4650 |
| 7555 7637 7796 | 8075 8616 9959 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1731 1808 1984 4588 4914 5051 5225 | 2293 3743 4476 5591 6204 6652 9102 |
| 7646 8252 9784 | 9482 9637 9745 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 0859 2390 4076 5258 6592 8682 | 0187 1352 2811 4360 5794 7173 8855 |
| 0034 0863 2564 4151 5340 6642 8714 | 0231 1491 2835 4383 5798 7191 8987 |
| 0083 0931 2606 4227 5363 6699 8972 | 0337 1527 2838 4407 5828 7252 9087 |
| 0146 1001 2807 4369 5396 6722 9010 | 0646 1884 3017 4590 5883 7467 9214 |
| 0193 1122 2868 4371 5654 6738 9018 | 0701 1925 3101 4660 5946 7475 9259 |
| 0222 1169 3077 4472 5804 6892 9058 | 0902 2159 3115 4774 6023 7514 9405 |
| 0360 1265 3085 4502 5809 7239 9208 | 0975 2167 3340 4890 6072 7594 9506 |
| 0376 1302 3107 4931 5985 7366 9429 | 0981 2320 3397 4927 6377 7657 9561 |
| 0418 1309 3109 4942 6096 7549 9531 | 1004 2369 3430 4956 6383 7681 9795 |
| 0532 1711 3487 4959 6124 7886 9959 | 1089 2396 3661 5445 6413 7682 9897 |
| 0558 1754 3566 4994 6179 8244 | 1123 2424 3709 5481 6445 7748 |
| 0601 1900 3592 5036 6292 8266 | 1165 2524 3927 5575 6807 7812 |
| 0624 2034 3932 5068 6320 8307 | 1289 2578 3965 5602 6978 8013 |
| 0648 2080 3967 5120 6326 8411 | 1327 2588 4017 5622 7056 8549 |
| 0661 2373 4023 5230 6383 8527 | 1328 2670 4061 5789 7059 8836 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:30/01/23

| | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:172 | DAY - LION SERIES Dr No:31 |
| 1st Prize Rs.50000/- 719835 | 1st Prize Rs.50000/- 153612 |
| 2nd Prize Rs.7000/- 87534 | 2nd Prize Rs.7000/- 31807 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19604 21325 32189 43525 54225 | 18488 29120 29553 31416 42200 |
| 54796 65849 76641 87932 98300 | 53347 64933 75446 86314 97773 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0114 1502 1670 2651 2714 3942 5087 | 0483 1652 3501 4477 5986 7133 7343 |
| 5983 9112 9953 | 7991 9149 9251 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0449 1588 2492 4242 4462 5506 6654 | 1510 3173 4923 4942 5451 5598 6342 |
| 7450 8768 9336 | 7545 9847 9987 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0105 1737 3273 4615 5568 7607 9056 | 0015 1104 2826 4167 5441 7059 9155 |
| 0213 1749 3284 4650 6354 7778 9153 | 0060 1256 2949 4189 5621 7150 9262 |
| 0524 1844 3572 4660 6394 7910 9171 | 0067 1280 2954 4194 5716 7526 9284 |
| 0534 1975 3677 4757 6471 7919 9185 | 0122 1476 3019 4224 5912 7582 9289 |
| 0575 2209 3752 4766 6565 7983 9259 | 0163 1492 3072 4280 6060 7659 9334 |
| 0729 2249 3790 4840 6760 8090 9317 | 0193 1642 3138 4313 6116 7862 9455 |
| 0841 2252 3793 5023 6775 8117 9455 | 0197 1827 3239 4524 6218 7926 9468 |
| 0872 2409 3869 5128 6776 8120 9509 | 0246 1877 3261 4574 6229 8028 9564 |
| 0906 2652 3898 5198 6876 8173 9608 | 0247 1910 3262 4764 6397 8197 9672 |
| 1062 2929 3913 5263 6948 8383 9753 | 0274 2075 3471 4919 6554 8414 9816 |
| 1257 2950 4136 5328 7006 8721 | 0410 2199 3541 4922 6577 8568 |
| 1354 2974 4270 5358 7009 8857 | 0437 2295 3771 5037 6646 8633 |
| 1519 3070 4286 5428 7079 8941 | 0551 2412 3899 5218 6837 8846 |
| 1657 3150 4290 5429 7325 8962 | 0987 2558 4058 5314 6935 8885 |
| 1663 3151 4607 5513 7449 9033 | 1002 2724 4059 5425 7013 8969 |



సోమవారం విశాఖలో జరిగిన ఉక్కు ప్రజాగర్జనకు హాజరైన ప్రజలు

# ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు

≫ శారు. అదేవిధంగా దేశంలో పలు రాష్ట్రాలలో సముద్ర తీర ప్రాంతాలు ఉన్నప్పటికీ విశాఖపట్నంలో ప్లాంటును ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్టీల్ ప్రపంచంలోని వివిధ దేశాలకు సులభంగా రవాణా చెయొచ్చన్న ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటి సముద్ర తీర ఉక్కు కర్మాగారాన్ని విశాఖలో ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయటానికి గత రెండు సంవత్సరాలుగా కేంద్రం ప్రయత్నిస్తోందని దానిని అడ్డుకోవడానికి కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు పోరాడుతున్న సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కార్మిక సంఘాల నాయకులు కలిసి సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. అప్పట్లోనే జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు మద్దతు తెలియజేశారని ఇటీవల ప్రధాని మోదీ విశాఖ వచ్చినప్పుడు జరిగిన సభలో తమకు ప్రజాప్రయోజనాలు తప్ప మరే ప్రయోజనాలు లేవని స్పష్టం చేయడంతో పాటు, ప్రైవేటీకరణను నిలిపివేయాలని ప్రధానికి పలు సందర్భాలలో జగన్మోహన్‌రెడ్డి లేఖలు కూడా రాశారని అమర్నాథ్ తెలియజేశారు. స్టీల్‌ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమిని ఇక్కడ ప్రజలు వదులుకున్నారని, అనేకమంది నిర్వాశితులయ్యారని ఇప్పటికీ వారికి ప్లాంట్‌లో ఉద్యోగాలు లభించలేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ అందక అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అటువంటి సమయంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆక్సిజన్‌ని సరఫరా చేసి, ఉక్కు కాదు ఊపిరి అని కూడా నిరూపించుకుందని అమర్‌నాథ్ చెప్పారు. ఇటువంటి స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించాలన్న ఆలోచనకు వ్యతిరేకంగా ఏ సభలోనైనా ముఖ్యమంత్రి ప్రతినిధిగా గళమెత్తి మాట్లాడుతానని అమర్ స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు ఇంత కాలంగా చేస్తున్న ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు ఉందన్న విషయాన్ని అమర్‌నాథ్ గుర్తు చేశారు.

# యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం

## దద్దరిల్లిన ఉక్కు ప్రజాగర్జన

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉక్కునగరం త్రిష్ణా గ్రౌండ్స్‌లో సోమవారం జరిగిన ఉక్కు ప్రజాగర్జనకు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని అంటే యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నామంటూ నాయకులు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మూడు జిల్లాల వైసీపీ ఇంచార్జి, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, విశాఖ జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక జనసేన ఇంచార్జి కోనతాతారావు, మాజీ జెడి లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కోసం 32మంది ప్రాణాలు కోల్పోయారని లాభాల బాటలో ముందుకెళ్తున్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ గుండెల్లో ప్రకంపనలు తెప్పించిన ఈ ప్రజాగర్జన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎంతోమంది కార్మికులు ఆధారపడి ఉన్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటపరం కానివ్వమని అవసరమైతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. విశాఖ ఉక్కు తెలుగోడి హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అఖిలపక్ష నాయకులు, పోరాట కమిటీ సభ్యులు, ఉక్కు కార్మికులు, నిర్వాసితులు, కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరరాజా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం

**చిత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త:** యాదమరి మండలం మోర్ధానపల్లి గ్రామ సమీపంలోని అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీలు సోమవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంతో ఫ్యాక్టరీలు మంటలు చెలరేగాయి. అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీలో బ్యాటరీలు తయారు చేయడానికి ఆసిడ్‌లు ఉపయోగించడంతో మంటలకు ఆసిడ్ తోడు కావడంతో ఒక్కసారిగా భారీ మంటలు వ్యాప్తి చెందాయి. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని ప్రాథమికంగా ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్ధారించింది. అయితే ఫ్యాక్టరీలో ఈ అగ్నిప్రమాదంలో భారీ ఆస్తి నష్టంజరిగింది. అమరరాజా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే యాదమరి పోలీసులు, చిత్తూరు ఫైర్ అధికారులు సంఘటనా స్థలం చేరుకొన్నారు. ఎస్ఐ సుమన్‌తో పాటు ఫైర్‌ఆఫీసర్ కరుణాకర్‌లు అక్కడికి చేరుకొని ఫైర్ ఇంజన్లతో మంటలనుఆర్పడానికి శాయశక్తుల ప్రయత్నించారు. అయితే మంటలు అదుపులోకి రాకపోవడం ఫ్యాక్టరీ మొత్తం మంటలు వ్యాపిస్తుం డటంతో పలమనేరు, పాకాలల నుండి హుటాహుటిన ఫైర్ ఇంజన్లు రప్పించారు. ప్రస్తుతం మూడు ఫైర్‌ఇంజన్లు మంటలను అదుపు చేస్తున్నాయి.

# ఢిల్లీకి జగన్


≫ 5.03గంటలకు విజయవాడ నుంచి ఢిల్లీ బయలు దేరింది. అయితే విమానం గాలిలోకి ఎగిరి రూట్‌లో స్టడీ అవుతున్న సమయంలో పైలెట్ సాంకేతిక కారణాలున్నట్లు గుర్తించాడు. విమానంలో ఏసీ వాల్వ్‌లో లీకేజీవల్ల సమస్య ఏర్పడినట్లు సీఎంవో అధికారులు తెలిపారు. అధికారుల సూచనల మేరకు సిఎం జగన్ తన ఢిల్లీ పర్యటన వాయిదావేసుకునితననివాసగృహానికి చేరుకున్నారు. ఈ పూటే ఢిల్లీ వెళ్లడానికి ఒక దశలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన ప్రయా ణాన్ని సీఎం జగన్ ఉదయానికి వాయిదా వేసుకు న్నారు. ఆయన మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో దౌత్యవేత్తలతో జరిగే కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి వుంది. సీఎంతో విమానాశ్రయ అధికారులు రాత్రి ఆయన ఢిల్లీ వెళ్ళడానికి ప్రత్యేక విమానం అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు సమాచారం అందించారు. దాంతో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నట్లు సమాచారం.

# కోలుకుంటున్న తారకరత్న

## శరీర అవయవాలు స్పందిస్తున్నాయి..

## లైఫ్ సపోర్టులు తగ్గించారు: రామకృష్ణ

**కుప్పం, జనవరి 30 ప్రభాతవార్త :** బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నటుడు నందమూరి తారకరత్న కోలుకుంటున్నట్లు దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం బెంగళూరులో తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న శరీర అవయవ భాగాలైన గుండె, కిడ్నీ, లివర్ బాగానే పనిచేస్తున్నాయన్నారు. వెంటిలేటర్‌పైనే ఉన్నా కొంత మేర అతనే శ్వాస తీసుకుంటున్నాడని పేర్కొన్నారు. తారకరత్నకు లైఫ్ సపోర్ట్ సైతం కొంత తగ్గించి వైద్యులు పర్యవేక్షిస్తున్నారన్నారు. న్యూరాలజిస్ట్ వైద్య నిపుణులు దగ్గరుండి వైద్యం అందిస్తున్నారన్నారు. నారాయణ హృదయాలయకు చెందిన వైద్య బృందం సమిష్టి కృషితో బాగా పనిచేస్తున్నారన్నారు. సోమవారం మధ్యాహ్నం 1.30గంటలకు సిటి స్కాన్ చేశారని అయితే ఇంకా రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. ఈ రిపోర్ట్ రాగానే వైద్యులు తదుపరి చికిత్సలు నిర్వహిస్తారన్నారు. న్యూరాలజీకి సంబంధించిన సమస్యలనుంచి కోలుకునేందుకు కొంత సమయం పడుతుం



దన్నారు. తాను కూడా 1987లో ప్రమాదానికి గురై న్యూరాలజీ సమస్యలు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. తారకరత్నను ఎక్మో ద్వారా చికిత్స అందించడం లేదన్నారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని అతనికి అందరి ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. తారకరత్న కోలుకుంటుండడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కాగా ఆదివారం రాత్రి సినీ నటుడు మంచు మనోజ్‌కుమార్ కూడా బెంగళూరు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు.

## వారం - వర్జ్యం

**31-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
దశమి మ.02-21; రోహిణి రా.02-41
వర్జ్యం సా.06-15 ల 07-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విదేశీ ప్రయాణ సూచన.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**కర్కాటకం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. అనుకోని సంఘటనలు జరుగుతాయి. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఆలోచనలు ఫలిస్తాయి. వాహన యోగం.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మకరం:** చిరు వ్యాపారులకు లాభం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** ఊహించని ఖర్చులు వచ్చిపడతాయి. భూ తగాదాలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శివయ్య పండుగకు సమన్వయంతో పని చేద్దాం

## అధికారుల సమీక్షలో ఇఒ సాగర్‌బాబు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ వికె సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,జనవరి 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళకు ముస్తాబౌతుంది. సోమవారం పరిపాలనా భవనంలో ఇఒ వికె సాగర్‌బాబు, ఆలయాధికారులు,ఇంజనీరింగ్ శాఖతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు టెండర్లు పిలిచిన పనులు ఎంత వరకు వచ్చాయని, సాంస్కృతిక వేదిక పనులు ఎలా నిర్వహిస్తున్నారని ఆలయం లోపల పనులు ఏవేవి పూర్తి చేసారని ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.

సమీక్షలు చేపట్టిన పనులకు సంబంధించి ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఇఒ సాగర్‌బాబు మాట్లాడుతూ శివయ్య పండగ అందరి పండగ. ఈ పండగను మనమందరం సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలని కోరారు. శివయ్య పండగ పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరు తమ సొంత ఇంట్లో కార్యక్రమాల్లా పూర్తి చేయాలని కోరారు.

**ఫిబ్రవరి 13నుంచి ఉత్సవాలు ప్రారంభం:**

ఫిబ్రవరి 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఆలయ ఇఒ వి కె సాగర్‌బాబుకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్లు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, కొత్తగా సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయని ఇంజనీరింగ్ అధికారులు ఇఒ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. గతంలో పని చేసిన ఇఒల హాయం కన్నా ప్రస్తుత ఇఒ హాయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. సిబ్బంది సంఘం ఇచ్చిన మాట ప్రకారం ఎవరి పరిధిలో వారు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం, పెండ్లిమండపం,బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్ళు వేయాలని కోరారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్య నిర్వహణాధికారి వికె సాగర్‌బాబు ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్లపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిథుల్ని ఆహ్వానించే కార్యక్రమాలు ఇంకొక వైపు ఆర్‌జెసి కాబట్టి ఇతర దేవాలయాల్లో పర్యవేక్షణలో తలమునకలై ఉన్నారు.

ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీధర్‌రెడ్డి సారధ్యంలో రధాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండు రోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులు తీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే విస్తృతంగా సమీక్షలు జరిపి ఏర్పాట్లును పలుమార్లు పునః సమీక్షించుకున్నారు. వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లు గురించి చర్చించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే పోలీసు బందోబస్తుకు సంబంధించి వచ్చే సుమారు 900మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

**సిబ్బందికి బాధ్యతల అప్పగింత:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని విమర్శలు,ఆరోపణలకు అతీతంగా నిర్వహించుటకు ఇఒ వికె సాగర్‌బాబు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. నిర్ణయాలు తీసుకోవటానికి సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేశారు. బాధ్యతలు తీసుకున్న సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకుంటే వారిపై చర్యలు తప్పవని ప్రకటించారు. వచ్చిన భక్తులకు 'సుదర్శనం' ముఖ్యమని వివరించారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహాకరించాలని కోరారు. కార్యాలయంలో ఫైళ్ల వేగంగా కదలటానికి ఎఇఒలు పర్యవేక్షణలో సిబ్బంది పని చేయాలని ఆదేశించారు.

సమీక్షా సమావేశంలో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణా రెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఒ సతీష్‌మాలిక్,సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరి యాదవ్, సుదర్శనం,రాజేశ్వరి,సురేష్‌రెడ్డి, కిషోం రెడ్డి, వెంకటస్వామి,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పారోహితుడు అర్ధగిరి స్వామి,శానిటరీ ఇన్స్పెక్టర్ రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య దిశగా ఎపి

## గాంధీకి ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** మహాత్మా గాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యానికి నిజమైన అర్థాన్నిచ్చే రీతిలో రాష్ట్రంలో పరిపాలన సాగుతుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులైనా శాంతియుతంగా,సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారన్నారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశమిచ్చారన్నారు. మాటలకన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాలన్నారు.

గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ట్విటరు ద్వారా జాతిపితకు నివాళిని అర్పించారు. ఇంటింటికి ప్రభుత్వ పథకాలు, గ్రామ గ్రామానికి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గాంధీ స్ఫూర్తితో గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. 1.50 లక్షల గిరిజనులకు 3.12 లక్షల ఎకరాల భూమి పంపిణీ, రైతుభరోసా కింద పెట్టుబడిసాయం అందిస్తున్నామని తెలిపారు. గిరిజనులకు భూమితోపాటు రైతుభరోసా క్రింద సాయం అందిస్తామన్నారు. పట్టాలు పొందిన గిరిజనులకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పంటలు పండించుకునేందుకు గిరిజనులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గిరిజనులకు ఫారెస్ట్ అధికారులతోపాటు కలెక్టర్లు దిశానిర్ధేశం చేస్తారని సీఎం జగన్ పేర్కొన్నారు. మన గ్రామాల్లో మన ఇంటి వద్దకే వచ్చి మన తలుపు తట్టి మనకు ఏ సహాయం కావాలన్నాకూడా వివక్షకు తావు లేకుండా, లంచాలకు తావులేకుండా మనకు మంచి చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి రెండేళ్లుదాటిందన్నారు. గ్రామ స్వరాజ్యం మన అందరికీ కూడా కళ్ల ఎదుటే కనిపించేవిధంగా వీరందరూ సేవలు చేస్తున్నారన్నారు. వీరి సేవలను అభినందిసూ ప్రజలంతా ఏక కాలంలో వారిని చప్పట్లు కొట్టి అభినందించడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజా సంబంధిత సేవ లకు సంబంధించి ఇప్పటికి అమలులో వున్న విధానాన్ని బట్టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. మండల కేంద్రాల్లోని తహసీల్దార్, మండల పరిషత్,వ్యవసాయ శాఖ,సహకార వ్యవస్థలపై ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదన్నారు. చిన్న ధృవీకరణ పత్రానికి సైతం వారాలు తరబడాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు.. ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు. సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.

## రైతుల నుండి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్



రాజవొమ్మంగి సమావేశంలో మాట్లాడుతున్న సిపియం జిల్లా కార్యదర్శి బి.కిరణ్

**రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం నుండి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలని సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ అన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో సిపియం మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం మండల కమిటీ సభ్యుడు మేలిన రమేష్ అధ్యక్షతన జరిగింది.

ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు మధ్యంతరంగా నిలిపివేయడం తగదన్నారు. రైతు లవద్ద ప్రతీధాన్యపు గింజను కొనుగోలు చేసి మద్ధతు ధరను ఇస్తామని చెప్పి ఇప్పుడు డివిజన్‌లో గల ఏడు మండలాల్లో లక్ష్యం పూర్తి అయ్యిందని కొనుగోలు నిలుపుదల చేయడం తగదన్నారు. కొనుగోలు తిరిగి ప్రారంబించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామారావు, మండల నాయకులు కోండ్ల సూరిబాబు, కోసూరి అప్పలరాజు, కె.దొరబాబు, టి.శ్రీను, పుట్టా రామరాజు, పాల్గొన్నారు.

## అనుభవ పశువైద్య చింతామణి బహూకరణ



**తిరుమల, జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మవ్యాప్తిలోభాగంగా దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం గుడికో గోమాత కార్యక్రమం చేపట్టి, గోమాత పూజచేయడం వల్ల సకల దేవతలకు పూజలుచేసినట్లేనని విస్తృత ప్రచారం సాగిస్తోంది. గోమాతకు విశిష్ట స్థానంకల్పించి, ప్రతి గుడిలో,ఇంటా గోమాతలను కాపాడాలనే నినాదంతో యుగతులసీ ఛైర్మన్ కె.శివకుమార్ కృషి చేస్తున్నాడు. ఇందులో భాగంగానే పశువైద్యానికి, గోసంరక్షణకు సంబంధించిన విజ్ఞాన సర్వస్వంగా భావించే అరుదైన ఈ గ్రంధాన్ని సేకరించి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అనుభవ పశువైద్యచింతామణి బహుకరించారు. సోమవారం తిరుమలలోని ఇఒ కార్యాలయంలో శివకుమార్‌అందజేశారు. 1952లో అభినవ సహదేవ యేజెళ్ళ శ్రీరాములు రచించిన పశువైద్యచింతామణి గ్రంధాన్ని యుగతులసీ ఛైర్మన్ డిజిటలైజ్ చేయడంతోబాటు అన్ని భాషల్లో అనువదించి,త్వరలోనే పునర్ముద్రిస్తామని చెప్పారు.

# దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలు

## ఎఎన్‌యులో ఎకోఫ్రెండ్లీ రవాణాకు శ్రీకారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి30, ప్రభాతవార్త:** వివిధ అవసరాల నిమిత్తం వర్సిటీకి వచ్చే దివ్యాంగులకు, వృద్ధులకు సౌకర్యవంతంగా ఉండేలా వర్సిటీ ఎకోఫ్రెండ్లీ బ్యాటరీ వాహనాలను ఏర్పాటుచేసింది. ఈ వాహనాలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ సోమవారం ప్రారంభించారు. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ విభాగం సహకారంతో సుమారు రూ.14లక్షలు వెచ్చింది ఈవాహనాలు కొనుగోలు ఏర్పాటుచేశారు. కోయంబత్తూర్ నుంచి ఈ వాహనాలను తెప్పించారు. వర్సిటీలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలలో భాగంగా ఎకోఫ్రెండ్లీ వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్లు ఉదయం 10గం. నుంచి వర్సిటీ మెయిన్ గేట్ వద్ద అందుబాటులో ఉంటాయి. వృద్ధులు, దివ్యాంగులు వర్సిటీలోకి వచ్చేటప్పుడు వాటిని వినియోగించుకోవచ్చు. మెయిన్ గేట్ నుంచి పరీక్షాభవన్, వసతిగృహాలు, దూరవిద్యా కేంద్రం, ప్రిన్సిపాల్స్ కార్యాలయాలు వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు వెసులుబాటు ఉంటుంది. విద్యా సంబంధ విషయాలలో ముందున్న వర్సిటీ సామాజిక సేవల్లో కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలనే ఆకాంక్షతో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు వీసి రాజశేఖర్ పేర్కొన్నారు.

కాగా వర్సిటీలో ఇప్పటికే సాయంత్రం సమయంలో వర్సిటీ నుంచి గుంటూరు, విజయవాడలకు విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యాన్ని వర్సిటీ కల్పించింది. అలాగే విద్యార్థులకు ఆరోగ్యానికి ఆల్కలైన్ వాటర్ సౌకర్యాన్ని నిన్ననే ప్రారంభించింది. వీటి ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే యూనివర్సిటీల్లో నాగార్జున యూనివర్సిటీ ముందుంటుందని పలువురు అధికారులు, ఉద్యోగులు వీసి ఆచార్య రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



బ్యాటరీకారును ప్రారంభిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

ఈవాహనాలు ట్రాన్స్‌పోర్ట్ విభాగం పర్యవేక్షణలో నడువనున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్, ఫార్మశీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య ప్రమీళారాణి, ఓఎస్‌డి సునీత, పాలకమండలి సభ్యులు, సిఎస్ఆర్ కోఆర్డినేటర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజీ, యూజీ పరీక్షల కోఆర్డినేటర్‌లు ఆచార్య ఉదయకుమార్, ఆచార్య సంధ్యాకోల్, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డా॥నాగరాజు, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ హరిబాబు, ఆచార్య ఎస్.మురళీమోహన్, సిఎస్ఆర్ ప్రోగ్రాం అధికారి డా॥ఎం.వి.రమణ, ఇంజనీర్ కుమార్‌రాజు, డి.ఇ.ఇ కంకణాల సుబ్బారావు, సిఇ నర్సా రెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే అబద్ధం

## లోకేష్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మరు

## టిడిపికి బిసిల గురించి మాట్లాడే అర్హత లేదు

### మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ

**సచివాలయం. జనవరి 30, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలల్లో 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారనా న్నరు. బలహీన వర్గాలను మోసం చేసిన తెలుగుదేశం పార్టీకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. చం ద్రబాబు హయంలో బిసిల అభివృద్ధికి తీసుకున్న చర్యలపైన, జగన్ హయంలో బీసీల సంక్షేమం, అభివృద్ధికి తీసుకున్న చర్యలపైన చర్చకు సిద్ధమా అని టిడిపిని ప్రశ్నించారు. బీసీల స్థితిగతులు మారడానికి నాడు దివంగత నేత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పునాది వేస్తే.. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిల అభివృద్ధి కృషి చేశారన్నారు. టిడిపి హయంలో బిసిలకు రుణాలు ఇవ్వలంటే లంచంతో పాటు జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షణలు చేసింది నిజం కాదాని ప్రశ్నించారు. చంద్రబాబు పరిపాలనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఒక్క సెంట్ ఇంటి స్థలమైనా ఇవ్వలేదన్నారు. పసుపు-కుంకుమ పేరిట మోసం చేశారన్నారు. నేను ఈ మేలు చేశాను..నాకు ఓటు వేయండి అని అడిగే ధైర్యం చంద్రబాబు ఉందాని ప్రశి ంచారు. పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు జగన్ అన్నారు. జగన్ సీఎం అయిన తరువాత దళారీ వ్యవస్థ లేదు, లంచాలకు అస్కారం లేదు, అర్హులైన లబ్దిదారులందరికి పారదర్శకంగా డిబిటి ద్వారా నేరుగా పథకాలు అందుతున్నాయన్నారు. 33 లక్షల మంది ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. రాజ్యసభ సీట్లలో 50 శాతం మంది బీసీలకు స్థానం కల్పించిన ఘనత కూడా సీఎం జగన్‌దే అన్నారు. బీసీల పట్ల జగన్‌కు ఉన్న అంకిత భావాన్ని ఎవరూ ప్రశ్నించలేరన్నారు. ఏదో ఒక అబద్దాన్ని ఇటు లోకేష్.. అటు పవన్ కళ్యాణ్ ద్వారా ప్రజల్లోకి పంపే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని విమర్శించారు. యాత్రల ద్వారా లోకేష్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మంన్నారు. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే అబద్దం అనే వాస్తవాన్ని ప్రజలు తెలుసుకు న్నారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు.

## వెంకన్న సేవలో యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్



**తిరుమల, జనవరి 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని సోమవారం ఉదయం యదుగిరి యతిరాజ్ మఠం పీఠాధిపతి యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయం మహాద్వారం వద్ద ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు ఎఇఒ రవి, శ్రీనివాస్, పార్‌పత్తేదారు తులసీప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇటు నిత్య కల్యాణం, అటు మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, జనవరి 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణమో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది.

ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవీత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభి షేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

## వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణం మరింత ఆహ్లాదకరం

**తిరుమల,జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఉన్న అన్ని వేదపాఠశాలలకు తలమానికంగా తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దే దిశగా మరింత ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తికి సూచించారు. వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో యజ్ఞవృక్షవాటిక, ఋషుల శిల్పాలతో కూడిన శిలావనం, ఔషధమొక్కలతో ధన్వంతర వనం, నవగ్రహవాటిక, నక్షత్రవనం, తామరచెరువు వంటి వినూత్నమైన అంశాలతో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణం మరింతగా వేదసారాన్ని తెలియజెప్పేలా దోహదపడుతుందన్నారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి రాణిసదాశివమూర్తితో కలసి టిటిడి ఇఒ ధర్మారెడ్డి విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని తనిఖీ చేశారు.

# దశలవారీగా ఎస్వీయూ పరిధిలోకి దేశంలోని వేదపాఠశాలలు

## ఒకే రకమైన పాఠ్యాంశాలకు కార్యాచరణ

## వేదవిద్య సదస్సులో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం పరిధిలోనికి దేశంలోని అన్ని ప్రైవేటు,ప్రభుత్వ వేదపాఠశాలలు దశలవారీగా తీసుకువచ్చే ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకు వేదపాఠశాలలకు చెందిన ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. తద్వారా మన ప్రాచీన జ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి బలమైన పునాది" అవుతుందని వెల్లడించారు. టిటిడి వేదపాఠశాలలన్నింటిలో ఒకే రకమైన పాఠ్యాంశాలు కలిగి ఉండేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంకు అనుబంధంగా ఉండేలా తీసుకువస్తామన్నారు. వేద విద్య, పరిపాలన అంశాలపై సోమవారం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో టిటిడిజెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకుల పతి రాణిసదాశివమూర్తితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ వేదవారసత్వాన్ని, విజ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు వేదవిశ్వవిద్యాలయం, వేదపాఠశాలల వేదపండితులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి వేదపాఠశాలలన్నింటిలో ఒకే రకమైన పాఠ్యాంశాలు కలిగి ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.

వేదపాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి అకడమిక్ బాడీని ఏర్పాటుచేసి, నెలవారీగా సమావేశాలు నిర్వహించాలని ఇఒ ఆదేశించారు. ఒక్కోడీన్‌కు ఒక్కో సంస్థను కేటాయించి,టిటిడి వేదపాఠశాలలన్నింటినీ తనిఖీ చేయాలని ఉపకులపతిని కోరారు. దీనివల్ల ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించవచ్చని ఇఒ సూచించారు. అంతకుముందు ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, టిటిడి ఆధ్వర్యంలో నడిచే అన్ని వేదపాఠశాలల ప్రిన్సిపాళ్లు పాఠశాలల్లోని విద్యార్థులు బోధన సిబ్బంది అవసరాలు, మౌళిక సదుపాయాలు,ఖాళీగా ఉన్న పలు శాఖల భర్తీలు తదితర సమస్యలను ఇఒ ధర్మారెడ్డికి వివరించారు.


**ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**

CIN:- U67100MH2007PLC174759

రీటైల్ కేంద్రీయ & నమోదిత కార్యాలయం: ఎడెల్‌వీస్ హౌస్, Off CST రోడ్, కలీనా, ముంబాయి-400098

Edelweiss Asset Reconstruction

**అనుబంధం IV (రూల్-8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్), 2002 క్రింద ఇందు పేర్కొనబడిన సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిగా ఉన్నారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3) ద్వారా చదువబడే విభాగము 13(12) క్రింద ఇవ్వబడిన అధికారములను నెరవేర్చే నిమిత్తం దిగువ తెలుపబడిన విధంగా రుణగ్రహీతలు తెలుపబడిన బకాయి మొత్తాన్ని ఈ ప్రకటన స్వీకరించిన (60) రోజులలోగా చెల్లించాల్సిందిగా నోటీసు ఇవ్వబడుచున్నారు.

తదుపరి, తెలుపబడిన అప్పగించిన వ్యక్తి ఆర్థిక ఆస్తులను **ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** వారికి మరియు దాని యొక్క స్వంత/దిగువ పేర్కొనబడిన వివిధ ట్రస్టుల ట్రస్టీ (ఇకపై **EARC** గా పేర్కొనబడినది) వ్యవహరిస్తున్న వారికి కట్టబెట్టడం జరిగినది. తనఖా ఒప్పందాల ప్రకారముగా, SARFAESI చట్టం, 2002 విభాగము 5 క్రింద, **EARC** కి నిర్ణయాధికారం ఇవ్వబడినది మరియు అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తిని, సెక్యూరిటీ హక్కులు, గ్యారంటీలు, తాకట్టులు **EARC** వారికి రుణగ్రహీత పొందిన ఆర్థిక సహాయమునకు బదులుగా సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాయందు కట్టబెట్టబడినవి. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందు రూల్ 8 ద్వారా చదువదగు చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) క్రింద తెలుపబడిన అధికారములను వినియోగించేందుకుగాను దిగువ సంతకందారు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలుపబడిన ఆస్తులను ప్రతీదానికి ఎదురుగా తెలుపబడిన తేదీల ప్రకారం స్వాధీనం చేసికొనియున్నారు.

చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) యందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగాగల సమయంలోగా తనఖాపెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకం తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలను జరుపరాదని హెచ్చరించడమైనది మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో **ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| అప్పగించిన వారి పేరు | ట్రస్టు పేరు | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు | బకాయి మొత్తం & డిమాండ్ ప్రకటన తేది | స్వాధీనత తేది | స్వాధీనత తరహా |
|---|---|---|---|---|---|---|
| PHFL | EARC TRUST SC 438 | HM/0090/H/17/100490 | బొట్ట సూరిబాబు (రుణగ్రహీత), బొట్ట దుర్గాభవానీ (సహ-రుణగ్రహీత) | రూ.10,81,197.39/- (రూపాయలు పది లక్షల ఎనభై ఒక్క వేల ఒక వంద తొంభై ఏడు పైసలు ముప్పది తొమ్మిది మాత్రమే) & 08/03/2022 | 27.01.2023 | ప్రతీకాత్మక స్వాధీనత |

**ఆస్తి వివరములు:** తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, గంగనపల్లి గ్రామ పంచాయతీ, గంగనపల్లి గ్రామము, సర్వే నెం.111/7A యందలి 145.44 చు॥గజములు=121.60 చు॥మీ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.2-121 గల RCC డాబా ఇల్లు తనఖాగా పెట్టబడినదాని **సరిహద్దులు: తూర్పు:** పంచాయతీ రోడ్డు, 34.0 ఫీట్లు, **పడమర:** ప్యాడీ కెనాల్, 34.0 ఫీట్లు, **ఉత్తరం:** గనిశెట్టి సత్యనారాయణకు చెందిన ఇల్లు, 38 1/2 ఫీట్లు, దక్షిణం: మంగ సత్యనారాయణకు చెందిన ఇల్లు, 38 1/2 ఫీట్లు. పైన తెలిపిన సరిహద్దులలో గల RCC డాబా ఇల్లు 145.44 చు॥గజములు గలది తలుపులు, ద్వారబంధాలు, కిటికీలు, కప్‌బోర్డులు, విద్యుత్ సర్వీసు కనెక్షను: DEONNG నెం.115113325-000163 మొ॥నవి అన్ని సాధారణ మరియు సదుపాయాలు, హక్కులతో కూడియున్న ఆస్తి.

ప్రదేశము: తూర్పు గోదావరి, ఆం.ప్ర.
తేది: 31.01.2023

అధీకృత అధికారి
ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

వార్త


కవులూ రచయితలూ బతికినంత కాలం వచ్చినట్లు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.

-ముని మాణిక్యం

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

భారత్ ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేన్నట్లు, ఇది మరింత దిగజారే అవకాశాలున్నట్లు ఆర్థికనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అటుకేంద్రం, ఇటు రాష్ట్రాలు అప్పులఊబిలో దిగబడిపోతున్నాయి. రానురాను పరిస్థితి మరింత విషమించే అవకాశాలున్నట్లు ఆర్థిక నిపుణులు చేస్తున్న హెచ్చరికలను పాలకులు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు కన్పించడంలేదు. దేశ వ్యాప్తంగా రాష్ట్రాల పరిస్థితి పరిశీలిస్తే అప్పుల్లో పంజాబ్ అగ్రస్థానంలో ఉంటే, రాజస్థాన్ రెండోస్థానంలో, ఆంధ్రప్రదేశ్ ఐదోస్థానంలోనూ, చివరి స్థానంలో కర్ణాటక ఉన్నట్లుచెప్తున్నారు. భారతేకాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అనేక దేశాలు రుణభారంతో క్రుంగిపోతున్నాయి. యేడాదియేడాదికి అప్పులు పెరిగిపోతున్నాయి. 2019తో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముప్ఫై శాతంపైగా పెరిగినట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నివేదికలో వెల్లడించింది. అయితే కొవిడ్ సంక్షేమ సమయంలో ప్రపంచవ్యాప్తంగా దేశాలు ఆదాయాలను మించి భారీగా అప్పులు చేయాల్సివచ్చింది. అభివృద్ధి చెందిన దేశాల్లో దాదాపు నలభైవరకు అధికరుణభారాన్ని మోస్తున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా వరుసగా కొవిడ్ విజృంభణతో ప్రభుత్వాలపై పెనుభారం పడింది. ప్రజారోగ్య సంరక్షణకు, పేదల ఆర్థికఅవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో వ్యయం ఊహించిన దానికంటే రెండురెట్లుగా పెరిగిపోయింది. 2018నాటికి జిడిపిలో 70.44 శాతం ఉన్న రుణభారం 2022 నాటికి 90.6శాతానికి చేరుకున్నది. ఇందులో కేంద్ర రుణాలు 60శాతం కాగా మిగిలినది రాష్ట్రాలవి. దేశంలో సగానికిపైగా రాష్ట్రాలు అప్పులో కూరుకుపోయాయని రిజర్వ్బ్యాంకు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2019 మార్చి నాటికి రాష్ట్రాలు చెల్లించాల్సిన అప్పులు దాదాపు 48 లక్షల కోట్లుకాగా మొన్న 2022 నాటికి డెబ్బైలక్షల కోట్లకుపైగా చేరుకున్నాయి. ఇలాగే కొనసాగితే తీవ్ర ఆర్థికమాంద్యానికి దారితీస్తుందని మొన్న ప్రధానితో జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక తెలుగు రాష్ట్రాలపరిస్థితికి వస్తే ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి తీవ్రఆందోళనకరంగా ఉంది. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతుంది. ఆదాయ, వ్యయాల మధ్య ఉన్న అంతరాయం పూడ్చేందుకు పాలకులు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇంకొకపక్క ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మరొకపక్క నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడిపోతున్నాయి. పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్లు నెలనెలా జీతభత్యాలు చెల్లించడమే గగనమైపోతున్నది. ఒకటో తేదీ వస్తున్నదంటే జీతాల డబ్బుకోసం వెతికి ఏఖాతాలో ఉన్నా వెనకా ముందు ఆలోచించకుండా తెచ్చి సరిపెడుతున్నారు. ఇక అప్పిచ్చువారు ఎక్కడున్నారా అని వెతుకుతున్నట్లుగా ప్రభుత్వాల పరిస్థితిఉంది. అప్పులు ఇచ్చేపెద్దలు ఎలాంటి నిబంధనలు విధించినా అప్పులు పుట్టడమేమహాభాగ్యంగా భావించి వాటిని అంగీకరిస్తున్నారు. యేటా ఈ అప్పులకు వేలాది కోట్ల రూపాయలు వడ్డీ రూపేణా చెల్లించాల్సి వస్తుంది. మరొకపక్క కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవడంకోసం అన్నింటిపై పన్నులు వేస్తున్నారు. తాగే విస్కీపైన, చూసే సినిమాపైన పన్నులు పెంచడానికి ఏమాత్రం వెనుకాడడంలేదు. ఇటు ప్రత్యక్ష పన్నుల్లోనూ, అటు పరోక్ష పన్నుల్లోనూ తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. వాహన పన్నులు, భూముల రిజిస్ట్రేషన్ పన్నులన్నీ ఎప్పటికప్పుడు పెంచుకుంటూనే ఉన్నారు. కొత్త పన్ను గూర్చి మార్గాన్వేషణ నిరంతరం జరుగుతూనే ఉంది. ఇప్పుడు ఎసిడి అంటూ విద్యుత్ వినియోగదారులపై డిపాజిట్లభారం మోపుతున్నారు. పెరిగిన ధరలతో అటు వ్యవసాయరంగం, ఇటు పారిశ్రామిక రంగాలకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. వేలాది పరిశ్రమలు మూతపడ్డాయి. గత రెండేళ్లలో క్రిమిసంహారక మందులు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పెట్టుబడులు ఎక్కువై, గిట్టుబాటుకాక వందలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక కేంద్ర పాలకులు పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో ప్రజానీకం జీవనం దుర్భరమవుతున్నది. బతుకుభారం మోయలేనంత అసాధ్యంగా పెంచివేస్తున్నారు. ఈ ఆర్థిక భారంతో సామాన్యుల రాబడి మూడుపూటల తిండితినేందుకు సరిపోవడం లేదు. పేద, మధ్యతరగతి వర్గాల్లో కొనుగోలుశక్తి నశించి పొదుపు అదృశ్యమై సంపదంతా సంపన్నవర్గాల జేబుల్లోకి చేరిపోతుంది. అప్పుల్లో కూరుకుపోతున్నామని బాధ్యత కలిగిన నాయకులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి పన్నులు పెంచక వేరే మార్గం లేదనే పాలకులవాదనను పరిశీలించాల్సిందే. మారుతున్న పరిస్థితులు, అవసరాలు పెరుగుతున్న ఖర్చుల రీత్యా ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆదాయం పెంచుకోవాల్సిందే. కానీ అవి ప్రజలకు మోయలేని భారం కాకూడదు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంప్రవేశపెడుతున్న పథకాలవిషయంలో పాలకులు పునరాలోచించాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వశాఖల్లో నిజాయితీ పరులైన అధికారులను నియమిస్తే రెవెన్యూ రాబడులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులే అంటున్నారు. అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్య క్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులుతెచ్చినా, మరెన్ని వేల కోట్లరూపా యలు పన్నుల రూపంలో ప్రజ లపై భారం మోపినా ఆర్థిక సంక్షోభం నుండి బయట పడే అవకాశాలు లేవు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపకల్పన చేస్తే కొంతలోకొంతయినా ఈ నష్టాల ఊబి నుండి బయటపడగలుగుతారు.

మస్త్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### సి.బి.ఐ.విచారణ జరపాలి!

నకిలీ నోట్ల కుంభకోణంలో పట్టుబడిన వైకాపా నాయకురాలు రసపుత్ర రజని గారిని బొందిలి కార్పోరేషన్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించారు. అయితే ఆవిడ ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలుఇప్పిస్తానని, ఇంకా అనేక మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఆవిడకు ఆదర్శ మహిళ పురస్కారం అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాలకపార్టీ మీడియాలో విశేష ప్రాచుర్యం కల్పించారు. పాలకపార్టీ పెద్దల సహాయ సహకారాలు లేకుండా అనేక నేరాలకు పాల్పడటం ఒక మహిళకు అసాధ్యం! పదవి నుంచి తొలగించారు కానీ ఆవిడపై కేసులు నమోదు చేసి విచారణ జరిపించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నేరాల తీవ్ర దృష్ట్యా ఇప్పటివరకు వచ్చిన, వస్తున్న ఆరోపణలపై సి.బి.ఐ విచారణ జరిపించాలి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కీలక పదవుల్లో ఉన్న నేతల మోసాలు బహిర్గతం కావడం అధికార పార్టీకి కోలుకోలేని దెబ్బ.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఇసుక ప్రహసనం!

రాష్ట్రంలో ఇసుక సరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచిపాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత ఆరు నెలలుగా ఇసుక అమ్మకం డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రివరకు అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలక పార్టీలోనే ఈ అక్రమ దందాల్లోకొట్లాటలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి, బడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాఠశాలల్లో పర్యవేక్షణ అవసరం

ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరంఉంది. చాలాచోట్ల ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మార్చుతున్నారు. మద్యం సేవించి విలువైన పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు చర్యలు తీసుకొని విద్యాలయాల పటిష్టతను కాపాడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### అందరూ సహకరించాలి!

వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యలో నిజం బయటకు రావాలని ఆరోపణలు ఎదుర్కొంటున్నఅవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రితోసహా ఆయన బంధువర్గం మొత్తం కోరుకుంటున్నారు. ఇప్పటికే హత్య జరిగి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది. అనేక అడ్డంకులతో కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాల మేరకు కేసు విచారణ పక్క రాష్ట్రానికి బదిలీ అయింది. ఈ పరిణామం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా వివేకానంద రెడ్డి బంధువుల కాల్ డేటా మొత్తం లోతుగా విచారిస్తే వాస్తవం బయటకు వస్తుంది. అందుకు సంబంధించిన వారందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హత్యలో వారి ప్రమేయం లేదని, హంతకులను కాపాడే ప్రయత్నం జరగలేదని నిరూపించుకోవాలి.

-కె.కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టిఆర్టీ నోటిఫికేషన్‌పై ఆశలు

ఎనభైవేల ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీకావడం జరుగుతుంది. కానీ టెట్‌ముగిసి ఎనిమిదినెలలు అవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం వల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలోఉన్నారు. టీచర్లపదోన్నతులు బదలీలప్రక్రియ రాబోయే 40 రోజుల్లో పూర్తి చేసిన తర్వాత మళ్లీ కొత్తగా టీచర్ల ఖాళీలు వివరాలు వెల్లడిఅవుతాయి. కొత్తఖాళీలకు మార్చ్ లేదా ఏప్రిల్‌లో ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే మేలో టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. గత సంవత్సరంక్రితం ఆర్థికశాఖ అనుమతికోసం 9600 పోస్టులతో విద్యాశాఖ అధికారులు ఫైల్‌పంపినారు. ఆఫైల్ ఇప్పటికీ పెండింగ్‌లోఉంది.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### టెట్ నిర్వహించాలి

తెలంగాణ ప్రభుత్వం ఇదివరకు చాలా వరకు నోటిఫికేషన్లను ఇవ్వడంజరిగింది. కావున అదేవిధంగా మరో టెట్‌ను నిర్వహించాల్సిన అవసరంఉంది. డిఎస్సీ, గురుకులాలకు సంబంధించి టిజిటి, పిజిటి రాయాలంటే ఖచ్చితంగా టెట్ అవసరం. కాబట్టి ఎన్‌సిఆర్‌టి ప్రకారం టెట్ అనేది సంవత్సరంగాను రెండుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. కానితెలంగాణఏర్పడినతర్వాత టెట్‌ను 2016,2017,2022 మాత్రమే నిర్వహించింది. దీనివలన చాలా మంది అభ్యర్థులు క్వాలిఫై కానీ వారు ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరోసారి టెట్ నిర్వహించాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# మూడు ఈశాన్య రాష్ట్రాలు దక్కేది ఎవరికి?

**ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు.**



డాక్టర్ తిర్మనాహరి శేషు

భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలు గిరిజన సంస్కృతికి సంప్రదాయాలకు నిలయాలు. భారత్‌కి సరిహద్దు రక్షణ భాగస్వామ్య ప్రాంతాలేకాదు చిన్న రాష్ట్రాలు కావడం వలన రాజకీయ అస్థిరతకు మారుపేరుగా మారిపోయినాయి. ఎనిమిది కీలకమైన ఈశాన్య రాష్ట్రాలు ఒక్కొక రాష్ట్రం ఒక్కొక్క ప్రత్యేకతను కలిగినవే. జనాభా జనసాంద్రత తక్కువగా ఉన్నా, అభివృద్ధిలో వెనుకబడి ఉన్నా, రాజకీయాలకు రాజకీయ పార్టీలకు మాత్రం ఈ ప్రాంతంలో కొదవలేదు. అసోంలో తరుణ్‌గోగోయ్, సిక్కింలో పవన్‌కుమార్ చామ్లింగ్, మేఘాలయ నుండి పిఏ సంగ్మ, నాగాలాండ్‌లో ఎస్‌ఏ జమీర్, త్రిపురలో మాణిక్ సర్కార్, అరుణాచల్ ప్రదేశ్‌లో గెగాంగ్‌అపాంగ్, మణిపూర్‌లో లాల్ తన్హావాలా లాంటి వారు ఈశాన్య రాష్ట్రాల నుండి భారతదేశ రాజకీయాల్లో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నవారే. ఒకనాడు కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న ఈశాన్యరాష్ట్రాల్లో నేడు ఏఒక్క ఈశాన్య రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని దయనీయస్థితిలోకి వెళ్లిపోయింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి బలం పుంజుకుంటుందనే చెప్పాలి. అసోం, త్రిపుర, మణిపూర్‌లలో బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్ సిక్కిం, నాగాలాండ్, మేఘాలయంలో సంకీర్ణ భాగస్వామ్యం పార్టీగా వ్యవహరిస్తుంది. మిజోరంలో జోరాం తుంగ నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పటికీ ఆపార్టీ కూడా ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షంగా ఉండటంతో ఈశాన్య రాష్ట్రాలపై బిజెపి పూర్తిస్థాయిలో పట్టు సాధించింది అనే చెప్పాలి. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ప్రభుత్వఏర్పాటులో కీలక భాగస్వామ్య పార్టీలుగా మారి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ శాసనసభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 2న ఎన్నికల ఫలితాలు వెల్లడికాబోతున్నాయి. త్రిపురలో భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉంటే మిగతా రెండు రాష్ట్రాలైన మేఘాలయ, నాగాలాండ్‌లో భారతీయ జనతాపార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యపక్షంగా కొనసాగుతుంది. కాబట్టి ఈ మూడు రాష్ట్రాలను తిరిగి బిజెపి, బిజెపి భాగస్వామ్యపక్షాలు నిలబెట్టుకుంటాయా లేక త్రిపురలో లెఫ్ట్‌ఫ్రంట్ మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ పాగా వేయబోతున్నాయా అనేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. మూడు ఈశాన్యరాష్ట్రాలకు జరుగుతున్న ఎన్నికలలో త్రిపుర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యత గల ఎన్నికలుగా భావించాలి. ఎందుకంటే 2018లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికలలో పాతికేళ్ల వామపక్ష పాలనకు తెరదించి బిజెపి అనూహ్య విజయం సాధించింది. వరుసగా 20 సంవత్సరాలు త్రిపురకు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాణిక్‌సర్కార్ నిరాడంబరత, అవినీతిరహిత పాలన అందించినా 2018 త్రిపుర శాసనసభ ఎన్నికలలో ఓడిపోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ జీర్ణించుకోలేపోతుంది. త్రిపురలో కమ్యూనిస్టులు సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం వీరి పాలనా కాలంలో త్రిపుర పెద్దగా అభివృద్ధి చెందకపోవడం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడకపోవడంతో యువతలో ఏర్పడిన సంతృప్తి గిరిజనులలో పట్టుకోల్పోవడంతో కమ్యూనిస్టులకు త్రిపురలో అనూహ్య ఓటమి ఎదురైంది. 2018 ఎన్నికలకు ముందు త్రిపురలో ఒక కౌన్సిలర్‌కానీ వార్డు మెంబర్ కానీ లేని బిజెపి శాసనసభ





ఎన్నికలలో మొత్తం 60శాసనసభ స్థానాలకుగాను 36 స్థానాలలో జయకేతనం ఎగురవేసి అధికారంలోకి రావటం సంచలనమే కానీ ఈ ఐదు సంవత్సరాల బిజెపి పాలనలో ముఖ్యమంత్రి బ్లిపవదేవ్ పేలవ పనితీరు పార్టీలో చెలరేగిన అసమ్మతి భాగస్వామ్య గిరిజన పార్టీ ఐ.పి.ఎఫ్.టితో సఖ్యతను కొనసాగించలేకపోవడంతో ముఖ్యమంత్రిని మార్చినా త్రిపురలో బిజెపి పరిస్థితి మెరుగుపడలేదు. కొత్త ముఖ్యమంత్రి మాణిక్ షా కూడా పరిస్థితిని చక్కదిద్దలేకపోయినారు. బిజెపి భాగస్వామ్యపక్షమైన గిరిజన ప్రాంతాలలో ప్రాబల్యం గల ఇండిజీనియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం బిజెపి విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎలాగైనా త్రిపురలో గెలిచి దేశంలో తన ఉనికిని కాపాడుకోవాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుని గెలుపుకోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గ్రేటర్ తిప్రాల్యాండ్ నినాదంతో ఎన్నికలలో ఒంటరిగా బరిలోకిదిగుతున్న ప్రద్యుత్ మాణిక్యదేవ్ బర్మన్ నాయకత్వంలోని తిప్రామోతా పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు బిజెపి కమ్యూనిస్టుల విజయ అవకాశాలను ప్రభావితం చేసే అవకాశంలేకపోలేదు. 1972లో రాష్ట్రంగా ఏర్పాటు అయిన మేఘాలయ రాజకీయ అస్థిరతకు సంకీర్ణ రాజకీయాలకు పెట్టింది పేరు. 60శాసనసభ స్థానాలు ఉన్న ఈ చిన్న రాష్ట్ర రాజకీయాలపై మేఘాలయ ముఖ్యమంత్రిగా లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన పూర్ణో ఏ సంగ్మ కుటుంబానికి 1988 నుండి బలమైన పట్టు కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో మేఘాలయలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎన్‌పిపి, యుడిఎఫ్, పిడిఎఫ్, బిజెపిలతో కలిసి మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ పేరుతో పిఏ సంగ్మా కుమారుడు కాన్‌రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు అయింది. కానీ ప్రస్తుతం మేఘాలయ శాసనసభకి జరుగుతున్న ఎన్నికలలో బిజెపి, నేషనల్ పుల్స్ పార్టీలు కూటమిగా కాకుండా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం మేఘాలయ మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్షనేత ముకుల్ సంగ్మ తృణమూల్ కాంగ్రెస్‌లో చేరటం వలన టిఎంసి బలపడటంతో మరొకసారి శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ వచ్చే అవకాశం కనిపించడం లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో 21 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా నిలిచినా మాజీ ముఖ్యమంత్రి ముకుల్ సంగ్మాతో పాటు అనేకమంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందనే చెప్పాలి. ప్రధాన పోటీ మాత్రం ఎన్‌పిపి, తృణమూల్ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉండే అవకాశం ఉంది. మరొకసారి మేఘాలయలో సంకీర్ణసర్కారు ఏర్పాడే అవకాశం కనిపిస్తుంది. నాగాలాండ్ రాజకీయాలలో ఆది నుండి స్థానిక ప్రాంతీయ పార్టీలదే రాజకీయ ఆధిపత్యం. 2003లో ఏర్పాటు అయిన నాగా పీపుల్స్ ఫ్రంట్ నాగాలాండ్‌లో బలమైన రాజకీయ పార్టీగా కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో 26 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా అవతరించినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఎన్‌పిఎఫ్ నుండి బయటకు వెళ్లి నేషనలిస్టు డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్‌పార్టీ నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నిఫురియో బిజెపితో కలిసి సంకీర్ణ సర్కారుని 2018లో ఏర్పాటు చేశారు. తర్వాత జరిగిన పరిణామాలలో ఎన్‌పిఎఫ్ కూడా ప్రభుత్వంలో చేరడంతో రాష్ట్రంలో ప్రతిపక్షంలేని పరిస్థితులు ఏర్పడినాయి. గతంలో ఈ రాష్ట్రంలో ఉనికిలో లేని బిజెపి 2018 శాసనసభ ఎన్నికలలో ఏకంగా 12 శాసనసభ స్థానాలు గెలవడంతో ఈసారి మరిన్నిస్థానాలలో విజయం సాధించిప్రభుత్వ ఏర్పాటులో కీలకం కావాలని భారతీయ జనతాపార్టీ ఆశిస్తుంది. ప్రధాని పోటీ మాత్రం ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్ మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. 2003 తర్వాత నాగాలాండ్‌లో కాంగ్రెస్ క్రమంగా తన బలాన్ని కోల్పోతుందనే చెప్పాలి. ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయజనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు. ●

# కంటి వెలుగుతో అంధత్వ నిర్మూలన

**బొల్లం బాలకృష్ణ**

సర్వేంద్రియానం నయనం ప్రధానంఅంటారుపెద్దలు. అంటేఅన్ని అవయవాలల్లోకెల్లా కన్ను అత్యంత ప్రధానమైంది. మనకు తెలియకుండానే మన కంటికి పలు సమస్యలు వచ్చిఉంటాయి. అవి దీర్ఘకాలికంగా పట్టించుకోకపోయినట్లయితే అవితీవ్రమైన కంటి సమస్యలుగా మారుతాయి. చాలా మంది కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలోని 25 శాతంమంది ప్రజలు కంటిసమస్యలతో బాధపడుతున్నారు. తెలంగాణలో అంధత్వం నిర్మూలన కొరకైతెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఒకవరం అని చెప్పవచ్చు. కంటివెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. అంధత్వానికి గురైన అన్నిప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్నా, ఏమి చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్నవారైనా, నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యాన్ని ఖర్చులేకుండా అందుబాటులోనికి తేవడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లాద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందచేస్తున్నారు. అన్నివర్గాల ప్రజలకు ఎటువంటి కంటి సమస్యలు ఉన్నా ఉచితంగా వైద్యం అందించే కార్యక్రమం కంటివెలుగు పథకం. ఈ పథకాన్ని మొదటి విడత 15 ఆగస్టు 2018 మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. మొదటి విడతలో ఈ పథకం కోసం దాదాపు 107కోట్లు కేటాయించారు. మొదటి విడత విజయవంతం కావడంతో రెండో విడతకోసం దాదాపు200కోట్లు కేటాయించి2023 జనవరి18న ఖమ్మంజిల్లాలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రితోపాటు ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. జనాభా లెక్కించినట్లుగా ప్రతి ఇంటింటికి సర్వేకార్యక్రమం జరుగుతున్నది. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా క్యాంపులు నిర్వహించాలని ఇటీవల నిర్ణయించారు. ఎటువంటి అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా ఆధార్ నంబర్ నమోదు చేసుకొని సర్వేలో గుర్తించిన బాధితులకు పరీక్షలు, ఉచితంగా మందులు, కళ్లాద్దాలు ఇవ్వడం నిజంగా గ్రామీణ, పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగా, పట్టణాల్లో వార్డును పరిధిగా కంటివెలుగు క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో ఒక మెడికల్ ఆఫీసర్, కంటి వైద్యుడు, ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లతో కూడిన ఆరు నుంచి ఎనిమిది మందితో కూడిన బృందం సేవలందిస్తుంది. ఈ వైద్యబృందం రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో 250 మందికి, పట్టణ ప్రాంతాల్లో 300మదికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పథకంలో 799 బందాల్లో 940 మంది మెడికల్ ఆఫీసర్లు, వెయ్యి మంది కంటివైద్యనిపుణులు మొత్తంగా 33వేల మంది సిబ్బందిని ఈ కార్యక్రమం కోసం కేటాయించారు. ఈ కార్యక్రమంలో కంటి ఆరోగ్యానికి, రక్షణ చర్యలు కూడా వైద్యసిబ్బంది సూచిస్తున్నది. ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కంటివెలుగు పథకం, ఒడిశా ప్రభుత్వం సునేత్ర అనే పథకాలు రూపొందించాయి. ఇంత మంచి పథకాన్ని మరికొన్ని రాష్ట్రాలు కూడా ప్రారంభించే అవకాశం ఉంది. దేశం మొత్తం కూడా ఈ కార్యక్రమం అమలైతే భారతదేశం అంధత్వరహిత దేశంగా అవతరిస్తుంది. ●

# చైనాకి భారత్ ప్రత్యామ్నాయం అవుతుందా?


**బి. లలితానంద ప్రసాద్**

ఇటీవల జపాన్ ప్రధాని అమెరికా పర్యటన అనంతరం అమెరికా వారికి ప్రధాన వాణిజ్య భాగస్వామిగా జపాన్ని ఉభయ దేశాలు పరిగణిస్తున్నాయి. కానీ కొందరు విశ్లేషకులు అమెరికాకి జపాన్ కన్నా ఇండియాతోనే పటిష్టమైన సంబంధాల ద్వారా ఇండోపసిఫిక్ ప్రాంతంలో భవిష్యత్తు అంతా భారత్ చేతుల్లో ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక చరిత్ర అంతా భారత్, చైనాలకు సంబంధించినదిగా ఉండేది. ప్రపంచ బ్యాంకు మారే డాలర్ విలువతో 1980లలో ఇండియా జిడిపి చైనా జిడిపిలో 60శాతం. 2001లో చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలోచేరింది. అప్పటికి ఇండియా జిడిపి చైనాతో పోల్చితే 28 శాతం. అనేక సంవత్సరాల అనంతరం 21 శతాబ్దంలో వేగవంతంగా వృద్ధి చెందినా 2021 నాటికి మరింత దిగజారి చైనాతో పోల్చినప్పుడు అది 17శాతం మాత్రమే. జనాభాలో చైనాతో పోటీపడినా, అధిగమించనున్నా, ప్రపంచస్థాయి సైబర్ పరిశ్రమ వృద్ధి చెందినా తయారీ రంగంలో మాత్రం చైనా అగ్రగామిగా ఉండి ఆసియాలోనేగాక ప్రపంచంలోనే సుస్థిరమైంది. ఇండియా వెనుకబడింది. అసమతుల్యవృద్ధి, ఆధునిక రాజకీయ చోదకశక్తిగా ఆధునిక ప్రపంచ రాజకీయాలన్నింటినీ నడిపిస్తోంది. ఇది అనేకుల అవగాహన సామర్థ్యం మించిఉంది. తొలినాళ్లలో బ్రిటన్ తన పారిశ్రామిక విప్లవంతో ఏకకాలంలో తయారీలో ప్రపంచస్థాయి అధినేతగా 19వ శతాబ్దంలో గుర్తింపు పొందింది. మిగతా ఐరోపా, బ్రిటన్‌తో గల అనుసంధానంతో పాశ్చాత్య ఆధిపత్యం విశ్వవ్యాప్తమైంది. జపాన్ పారిశ్రామిక ఆరంభ విజయాలతో 19వ శతాబ్దం చివరికి ఆసియాలోని గొప్పశక్తిమంత సామ్రాజ్యంగా రూపొందింది. కొన్నిసార్లు దాన్ని ఆసియా బ్రిటన్‌గా పిలిచారు. ఈ ప్రాంతీయ ఆధికృత వారి తలకెక్కింది. తల బిరుసుతనం పెరిగింది. అది నిర్మూలన దిశగా సామ్రాజ్యవాదంగా పరిణమించింది. ఆధిపత్యానికై అంగలార్చింది. తహతహలాడింది. తగు రీతిలో పరిణామాలు చవిచూసింది. ప్రస్తుతం జపాన్ స్థానంలో అదే రీతిలోచైనా ఆవిర్భవించింది. అంతేగాక అదేవిధంగా వారి మార్గంలో ప్రాంతీయ ఆధిపత్యానికై ఎడతెగని ప్రయత్నాలు నిరంతరం చేస్తూనే ఉంది. గత 40 సంవత్సరాలలో ఇండియా కూడా చైనా లాగా వృద్ధిరేటు సమంగా సాధించగలిగి ఉంటే అది పది ట్రిలియన్ల డాలర్లకు చేరి ఉండేది. ప్రస్తుత 2.73 ట్రిలియన్లకు బదులుగా, ఈస్థాయి ఆర్థిక వ్యవస్థలో ఇక్కడి సైనిక వ్యయం పరిగణించినప్పుడు కొందరు దౌత్య, ఆర్థికవేత్తలు, ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రమాదం ఏమీ లేదు అంటున్నారు. ఈరెండు దేశాల మధ్యసమస్త అంతరాలు ముగియడం ప్రారంభిస్తే అది ప్రాంతీయ ఆధిపత్యాల్లో మార్పుకు దారితీస్తుంది. దానితో చైనా సైతం ప్రపంచ రాకీయాలలో తమ స్థానానికి సంబంధించిన పునర్ఆలోచన చేయకతప్పదు. ఆసియాలో చైనా సంపన్నత అగ్రరాజ్యం అమెరికాకు సమస్యకాదు. వారి సమస్యఅంతా ఇండియా పేదరికంలో ఉండటమే. సమీప కాలంలో మధ్యంతర కాలంలో ఆసియా పెద్ద దేశాల నడుమ అసమత్వం



కారణంగా తమ పొత్తుదార్లతో కలిసి చైనా ఆకాంక్షల్ని, శక్తి సామర్థ్యాన్ని నియంత్రణలో ఉంచడమే. వారి శక్తి కేంద్రీకరణ అంతా తాత్కాలిక ప్రమాదంపైగాక మరింతగా దీర్ఘకాల ప్రాతిపదికగా ఉండాలని కొందరు అక్కడ కోరుకుంటున్నారు. ఇండియా అమెరికాలకు అనేక అంశాలలో పరస్పర అంగీకారం లేదు. ఉండకపోవచ్చు. కానీ అమెరికా జాతీయ ప్రయోజనాలు మాత్రం స్థిరంగా ఇండియా వృద్ధితో ముడిపడి ఉన్నాయనేది కాదనలేని వాస్తవం. ఇండియా ఆర్థికసామర్థ్యం ఇంతవరకు ప్రపంచస్థాయి ఇన్ఫర్మేషన్ సాంకేతికతతో కూడుకొని ఉన్నది. బెంగళూరు, హైదరాబాద్ లాంటి పట్టణాలు వీటికి కేంద్రాలైనా అంతిమంగా ఇవన్నీ నూతనఉన్నత, మధ్యతరగతి ఆవిర్భావానికి ప్రేరకాలైనాయి. అయితే సైబర్ సాంకేతికత ఒక్కటే ఇండియాకు అవసరమైన పునరుద్ధానికి సరిపోదు. ఇక్కడ మన పేదరికం గణనీయంగా తగ్గాలన్నా, పూర్తి నిర్మూలన జరగాలన్నా, అంతర్జాతీయస్థాయి అభివృద్ధి దిశగా పయనించాలన్నా చైనా లాగా ఇండియా కూడా ఒక గొప్ప తయారీ శక్తిగా రూపొందించాలి. ఏ సేవారంగం దీనికి ప్రత్యామ్నాయం ఎన్నటికీ కాబోవు. ప్రపంచ బ్యాంకు 2021లో అంచనాల ప్రకారం మనదేశంలో 360 మిలియన్ల పిల్లలు 14 సంవత్సరంలోపు వారు ఉన్నారు. వీరు చైనా కన్నా 112మిలియన్లు ఎక్కువ. ఐటి రంగం వీరిలో బహుకొద్ది మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించగలదు. కోట్లాదిమంది భారతీయ శ్రామికులు ఇంగ్లీష్‌మాట్లాడలేరు. లెక్క ల్లో పరిజ్ఞానం సాపేక్షికంగా తక్కువ. వీరందరికీ తగు శిక్షణలతో పరిశ్రమల్లో పని, వివిధరూపాల ఉపాధి కల్పనలు మాత్రమే దారిద్ర్య నిర్మూలన పరిష్కార మార్గాలు. పెట్టుబడిదారుల గుప్పెట్లో ప్రభుత్వాలు వీటికి ఎంతవరకు సుముఖంగా ఉంటాయనేది ప్రశ్నార్థకం. ప్రపంచమార్కెట్‌కు అనుగుణంగా తయారీ రంగం సంసిద్ధత ప్రయత్నాలు మొదలు పెట్టడానికి ఇంతదాకా ఇండియా పూనుకోలేదు. అరకొర మౌలిక సదుపాయాలు, ఖరీదైన విద్యుత్ సప్లయ్, ప్రేరకరాహిత్య అలసత్వ యంత్రాంగం, సంక్లిష్ట చట్టాలు, సర్వత్ర రాజకీయ జోక్యం, అవినీతి, బంధుప్రీతి, వ్యవస్థల్ని మించి వ్యక్తుల ప్రాబల్యం పెరగడం, సమస్త విలువలరాహిత్యం, సర్వత్ర ద్వంద్వ ప్రమాణాలు, కీలకస్థానాల్లో వారికి దార్శినికతాలోపం, ఉన్నత స్థానాల్లో వారి నడుమ నిరంతరం పరస్పర సంఘర్షణ వైఖరి లాంటివి అనేకం ఆసియా పారిశ్రామికీకరణలో ఇండియాని ముఖ్య భాగ స్వామి కాకుండా నిరోధించాయి. జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, సింగపూర్, వియత్నం, చైనాలు అన్నీ ఇండియాని మించి పోయి పోటీలో ముందున్నాయి. ఇండియాకి ఇదంతా అనుకున్నా ప్రస్తుతం దేశీయంగా, అంతర్జాతీయంగా పలు సాలనుకూల అంశాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా అనేక దేశాలు చైనా ఆధారితాన్ని తగ్గించు కోవాలని చూస్తున్నాయి. లేక ఉపసంహారానికి సిద్ధమై ఉన్నాయి. సంవత్సరాల తరబడి జాతీయ రహదారులు, రైల్ రోడ్స్, ఓడ రేవులు లాంటి వాటిపై పెట్టుబడులలో ఆయా నియంత్రణలలో సవరణలు, సంస్కరణలు లాంటి వాటితో దీర్ఘకాల ఆటంకాలను తొలగించే దిశగా పయనిస్తున్నాయి. తద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలు మెరుగైనట్లు కనిపిస్తున్నాయి. ఒకపక్క మన దేశం దేశీయ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంది. మరోపక్క అమెరికా విధాన నిర్దేశికులు గుర్తుంచుకోవాలి. ఇండియా ఆర్థిక అభివృద్ధి అమెరికాకి, ఇండో పసిఫిక్ ప్రాంతంలో మరింత కీలకంగా పరిగణించాలి. తదనుగుణంగా వారి విదేశీ వాణిజ్య విధానాలను రూపొందించాలి. ఇది ప్రపంచ నూతన బహుముఖ ఆధిపత్యపోరులో వారికి ఎంతైనా అవసరం. ఇందుకు ఇండియా ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో అందుబాటులో ఉండేటట్లు ఉభయ దేశాలు చూడాలి. ●

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ


తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# తల్లే.. ప్రత్యక్ష దైవం..

## పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ ఆలీషా..



**పిఠాపురం,జనవరి 30,ప్రభాతవార్త**
మనిషికి గురువులు ఎంతమంది ఉన్నప్పటికీ ఈ సమాజంలో తల్లిదండ్రులను మించిన గురువులు లేరని తల్లే ప్రత్యక్ష దైవమని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అన్నారు. సోమవారం పీఠాధిపతులు ఉమర్ ఆలీషా మాతృ మూర్తి జేహరా బేగం 5 వర్ధంతి కార్యక్రమాన్ని హైదరాబాద్ లో డా. కూరపాటి ఈశ్వర ప్రసాద్ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు డా. ఉమర్ అలీషా మాట్లాడుతూ మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అనే భారతీయ సంస్కృతిని ప్రతి ఒక్కరూ పరి రక్షించాలని పిలుపు నిచ్చారు. జన్మనిచ్చిన మాతృ మూర్తే అందరికీ ప్రత్యక్ష దైవమని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ తల్లితండ్రులను, గురువును గౌరవించాలని వారి అడుగుజాడలను ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సోదరుడు మెహబూబ్ పాషా స్వీట్స్ , భోజనం, ఒక దుప్పటి చొప్పున హైదరాబాద్ ఎల్లమ్మ బండ లో ఉన్న కసీం ఉల్ క్లూమ్ మదార్సా లో 50 మంది పిల్లలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జె ఎన్ టి యు ప్రొఫెసర్ డా. కూరపాటి ఈశ్వర ప్రసాద్, స్వర్ణలత దంపతులు, వాకాడ లక్ష్మణ్, సూర్యలత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ 75 వ వర్ధంతి

## ఘనంగా నివాళులు అర్పించిన కలెక్టర్, ఎంపీ



**రాజమహేంద్రవరం బ్యూరో ,జనవరి 30,ప్రభాతవార్త**
సత్యము, అహింసలే ఆయుధంగా భారత దేశానికి స్వాతంత్య్రం సముపార్జించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లాలో కలెక్టర్ డా. కె. మాధవీలత, రాజమండ్రి ఎంపి మార్గాని భరత్ రామ్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లాలో కలెక్టర్ కార్యాలయ స్పందన హాల్లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన. చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, నేటి యువత , బాల బాలికలు సత్యం, అహింస, ధర్మం పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు. అందుకు మహాత్మా గాంధీ వంటి వారి జీవితాల గురించి తెలుసుకుని స్ఫూర్తి పొందాలని సూచించారు. ఎంపి మార్గని భరత్ రామ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్రము కోసం అహింసా మార్గంలో పయనించి దేశానికి స్వాతంత్య్రం సాధించి, ప్రపంచానికే ఆదర్శం గా నిలిచారన్నారు. చిన్నారుల్లో జాతీయ నాయకుల చరిత్రను తెలియ చేసి వారిలో జాతీయ భావాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలక్టర్ ఎన్.తేజ్ భరత్, డిఆర్ఓ జి. నరసిరావు , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వర్గాలకు ఆసరా జగనన్న చేదోడు : కలెక్టర్ శుక్లా



**అమలాపురం కలక్టరేట్, జనవరి 30 ప్రభాతవార్త.**
జగనన్న చేదోడు పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బీసీ వర్గాలకు ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక భరోసాన్ని అందించాలని సంకల్పంతో ఏటా పదివేలు రూపాయలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. జగనన్న చేదోడు మూడో విడత నిధులు విడుదల కార్యక్రమంలో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ స్థానిక కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లకు - ఏడాదికి రూ.10,000/- వంతున్న ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందన్నారు. జీవనోపాధి మెరుగుపరచడానికి 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి 5 సంవత్సరాల వ్యవధిలో సంవత్సరానికి రూ 10,000 చొప్పున అందించడం జరుగు తుందన్నారు.వరుసగా మూడో ఏడాది జగనన్న చేదోడు పథకం కింద రజక, నాయీబ్రాహ్మణ, దర్జీ అన్నద మ్ములు, అక్కచెల్లెమ్మల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం కానుక అందించారన్నారు. జిల్లా వ్యాప్తంగా 11,419 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రూ.11.42 కోట్ల ఆర్థిక సాయాన్ని పల్నాడు జిల్లా వినుకొండలో సోమవారం బటన్ నొక్కి జమ చేయడం జరిగిందన్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది 1310 మంది అదనంగా లబ్ధిని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం. శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ , రాష్ట్ర దృశ్యకతల అకాడమీ చైర్మన్ కుడుపూడి సత్య శైలజ, పురపాలక సంఘ అధ్యక్షులు రెడ్డి నాగేంద్ర మణి సత్యనారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టీ. వెంకటేశ్వర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగాది నాటికి నిర్దేశించిన 6196 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

## ఈ కేవైసి పూర్తి చేసిన ప్రతి రైతు ను ఆర్బికే కు అనుసంధానం చెయ్యాలి : కలెక్టర్ కె. మాధవీలత

**రాజమహేంద్రవరం బ్యూరో ,జనవరి 30,ప్రభాతవార్త**
జిల్లాలో ఉగాది నాటికి జగనన్న కాలనీల్లో నిర్దేశించిన గృహ నిర్మాణ లక్ష్యాలను , ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులతో కలసి హౌసింగ్, వ్యవసాయం, రీ సర్వే, స్పందన, ఎస్డిజి లక్ష్యాలు, ఈ- కెవైసి, వై ఎస్ ఆర్ చేయూత తదితర అంశాలపై సమీక్ష పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కె. మాధవీలత మాట్లాడుతూ జిల్లా లో ఉగాది నాటికీ జగనన్న కాలానీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షలు గృహాలు నిర్మించాలనే లక్ష్యాలను నిర్దేశించారని, జిల్లాలో ఆమేరకు 6,196 ఇళ్ళ లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. జిల్లాలో రైతు పంట నమోదు ఈ కే వై సీ ప్రక్రియ వేగవంతం చెయ్యాలన్నారు. ఏ ఒక్క రైతు మిగలకుండా చెయ్యాలన్నారు. ఈ కేవైసి లక్ష్యాలను పూర్తి చెయ్యడం జరిగినా, వాటిలో కేవలం 25 శాతం మాత్రమే ఆర్బికే తో అనుసంధానం చేసియున్నారు. ప్రభుత్వం వివిధ సంక్షేమ, సబ్సిడీ లతో కూడిన ప్రయోజనాలు కలుగ చేసే విధంగా మిగిలిన లక్ష్యా లను పూర్తి చేయాలన్నారు. ఆ మేరకు రైతుల జాబితాలను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించాలని అన్నారు. తద్వారా ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక ప్రయోజనాలు రైతులకు వివరించడం జరగాలన్నారు. జగనన్న చేయూత లబ్ధిదారుల



ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ డా మాధవీలత ఆదేశించారు. ఇప్పటి వరకు 50 శాతం మేర మాత్రమే పూర్తి చెయ్యడం జరిగిందని, బ్యాంకర్స్ లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఆ మేరకు నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. జిల్లాలో కౌమార బాలికలు, గర్భిణీ స్త్రీలు, వయసుకు తగ్గ బరువు లేని పిల్లలకు రక్తహీనత లేకుండా పౌష్టికారం నిర్ణీత పద్ధతిలో అందించాలన్నారు. ఈ మేరకు ప్రతి పి హెచ్ సి పరిధిలో వైద్య ఆరోగ్య, విద్యా, మహిళా స్త్రీ శిశు సంక్షేమ, డి ఆర్ డి ఏ అధికారులు సమావేశాలు నిర్వహించి అట్టి లోపాలు ఉన్న వారిని గుర్తించి నివేదికలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చెయ్యాలన్నారు. గ్రామ స్థాయిలో రక్తహీనత, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధానంలో ప్రభుత్వ పరంగా అందచేసున్న పథకాలు పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. ఇప్పటికే మండలాలకు పంపిణీ చేసిన వైయస్ఆర్ జగనన్న భూ హక్కు, భూ రక్షా ముద్రించిన ధృవపత్రాలను నిర్ణీత సమయం లో అంద చెయ్యలన్నారు. రీ సర్వే క్రింద చేపట్టిన అన్ని గ్రామాల్లోని భూ సరిహద్దుల గుర్తింపు, డేటా ఎంట్రీ ప్రక్రియ సక్రమంగా ఉండాలని, డేటా సమయంలో ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా చేయాలని తహశీల్దార్లని ఆదేశించారు. ఆయుష్మాన్ భవ పథకం జిల్లాలో అమలులో భాగంగా 7,55,275 మంది లక్ష్యానికి గాను ఇప్పుడు వరకు 45 శాతం మాత్రమే పూర్తి చేశారని మిగిలిన లక్ష్య సాధన వేగవంతం చేయాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య, ఎంపిడివో లను ఆదేశించారు. వాలంటీర్ ల ద్వారా వారి పరిధిలో ఉన్న వారి కుటుంబాల జాబితా ఆధారంగా నమోదు చేయలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ జి నరసింహులు, ఆర్డీఓ లు ఎ. చైత్ర వర్షిణి, ఎస్. మల్లి బాబు, సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి

**కాకినాడ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త.**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా..అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శు క్లా..అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ కె.మనోరమ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి డిఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం



251అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని..ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కార నివేదికకు అర్జీదారుని సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. కారుణ్య నియామకం కింద ఇద్దరకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్.. సోమవారం ఉదయం స్పందన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబీకులు ఇద్దరికి జూనియర్ సహాయకులుగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసురావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నరసింహుని కల్యాణం చూద్దాం.. రారండి...



## నేటి రాత్రి 12:35 ని.సుముహూర్తం
## నరసింహ నామస్మరణతో మారుమోగుతున్న దివ్య క్షేత్రం

**సఖినేటిపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**
దేశంలోనే ప్రముఖ నరసింహ క్షేత్రాల్లో ఒకటి అయిన అంతర్వేదిలో కీలక అపురూప ఘట్టం ఆవిష్కృతం కానుంది.నేటి రాత్రి 12:35 ని. మృగశిరనక్షత్ర యుక్త వృచ్చికలగ్నమందు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. లక్షలాది భక్త జనవాహిని మధ్య ఈ వేడుక అంగరంగ వైభవంగా జరుగనుంది. ఈ నేపథ్యంలో దారులన్ని అంతర్వేది వైపుకు పరుగులుతీస్తున్నాయి. అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణం ఒక మహాద్భుతం, చారిత్రాత్మకం,పురాణ సాంస్కృతికరూపంగా ఎంతో ప్రాముఖ్యతను పొందింది. శుక్రవారం దశమి సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు పంచముఖ ఆంజనేయ స్వామి వాహనం పై గ్రామోత్సవము,రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై గ్రామోత్సవము అనంతరం 12:35 నిమిషములకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది.

### ఎదురు సన్నాహం తో కళ్యాణం ప్రారంభం

సాయంత్రం పంచముఖ ఆంజనేయ స్వామి వాహనంపై గ్రామోత్సవం, అనంతరం రాత్రి కంచుగరుడ వాహనంపై గ్రామోత్సవం నిర్వహించిన తరువాత ఎదురు సన్నాహం తో కల్యాణ క్రతువు ప్రారంభమవుతుంది పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు గ్రామానికి చెందిన ఆలయ చైర్మన్ కలిదిండి రామ గోపాల రాజాబహద్దూర్ వరుడు తరపున, అర్చకస్వాముల బృందం వధువు తరుపున ఉండి ఎదుర్కోలు కార్యక్రమం ముగిస్తారు. అర్చక బృందం వధూవరులను పెండ్లి మండపం పైకి తీసుకువస్తారు. అనంతరం జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని స్వామి అమ్మవారి శిరస్సు పై ఉంచుతారు, పాణిగ్రహణం, కన్యాదానం,మంగళసూత్రధారణ, తలంబ్రాలు, తదితర కార్యక్రమాలు జరుగుతాయి.

### కృష్ణా జిల్లా వాసులు ప్రత్యేక పూజలు

ప్రతీ సంవత్సరం నవమి రోజున కృష్ణా జిల్లా వాసులు వచ్చి స్వామికి అభిషేకం కార్యక్రమం లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. తమ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారి కల్యాణం, రథోత్సవం చూసుకుని తిరిగి వారు స్వగ్రామాలకు చేరుకుంటారు.

### కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నేటి రాత్రి జరగబోయే అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణమహోత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉత్సవాలకు స్వాగతం తెలుపుతూ ద్వారాలు ఏర్పాటుచేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.వివిధ రకాల దేవుళ్ళ బొమ్మలనువిద్యుతీకరనతో ముస్తాబు చేశారు.లక్ష్మీనరసింహుడి విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాహుబలి విద్యుత్ అలంకరణ ఆకట్టుకుంటు%శీ%ది. భక్తులు సముద్ర స్నానాలు ఆచరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు వసతి గదిలు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లు, లోతైన కెరటాల లోనికి వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు సాగర సంగమం వద్ద భక్తులను ఎవరిని అనుమతించకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సముద్రతీరానికి విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేశారు. సుమారు60సీసీ కెమెరాలతో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు

### అంతర్వేదికి రాక ఇలా

రాజమండ్రి పరిసర ప్రాంతాల నుంచి అంతర్వేదికి చేరుకోవాలనుకునే భక్తులు రావులపాలెం, రాజోలు మీదుగా రావాలి. పశ్చిమగోదావరి జిల్లాల నుంచి వచ్చే భక్తులు దిండి%--%చించినాడ వంతెన మీదుగా శివకోడు, మలికిపురం మీదుగా చేరుకోవాలి. కల్యాణ మహోత్సవాలు సందర్భంగా అమలాపురం, రాజోలు, భీమవరం, పాలకొల్లు డిపోల నుంచి సుమారు 120 బస్సులు నడపనున్నారు.

### హాజరుకానున్న ప్రముఖులు

స్వామి వారి కళ్యాణం చూసేందుకు ప్రముఖులు అంతర్వేది రానున్నారు. ఒకరిద్దరు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,జిల్లా కలెక్టర్, ఎస్పీ, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ దేవాలయాల పాలకమండలి అధ్యక్షులు వేడుక చూసేందుకు రానున్నారు.







## గాంధీజీకి నివాళి



**ఏలేశ్వరం జనవరి 30 (ప్రభాతవార్త):** ఏలేశ్వరం గాంధీజీ నగర్ లో నగర పాలక మండలి ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అలమండ చలమయ్య, ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక గాంధీ నగర్లో మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భముగా ఆ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నగర పాలకవర్గ సభ్యులు దలే కిశోరె బాబు , సుంకర రాంబాబు , బొదిరెడ్డి గోపాలకృష్ణ , మసీరపు నాగేశ్వర రావు , ఎండగుండి నాగబాబు , కోణాల వెంకటరమణ , కో ఆప్షన్ సభ్యులు వాగు బలరాం , తొండారపు రాంబాబు , పైల శ్రీధర్, కడిమిశెట్టి వాసు , బూర్ల అప్పలరాజు, బత్తిన శ్రీను , ఉడతల రమణారావు , ముచ్చెర్ల రమేష్ , మరియు స్థానిక కాలనీ వాసులు మరియు వై ఎస్ ఆర్ కుటుంబీకులు

## ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ గణేష్ కుమార్



**గండేపల్లి జనవరి 30 (ప్రభాతవార్త):** ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్ తెలిపారు.సోమవారం గండేపల్లి గ్రామంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై పోలీసుల సిబ్బందితో కలసి హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై గణేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి వాహన దారుడు రోడ్డు భద్రత నిబంధనలు,హెల్మెట్, సిట్ బెల్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించామని ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేని యెడల చట్టరీత్య చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీసుల సిబ్బంది,వాహనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**సీతానగరం జనవరి 30 ప్రభాతవార్త.** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిల శేషగిరి గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా గాంధీ విగ్రహాల వద్ద నివాళులు అర్పించే కార్యక్రమం చేపట్టామని, కాంగ్రెస్ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సూచనలతో రాష్ట్ర వ్యాప్తంగా చేయి చేయి కలుపుదాం కార్యక్రమం, కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టామని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర దేశ సమైక్యతను కాపాడేందుకు చేపట్టగా యాత్ర విజయవంతంగా ముగిసిందని శేషగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట రాము పిర్ల గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు దూలం కిషోర్, శీలం రామకృష్ణ, పిర్ల సురేష్ పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగంపై అవగాహన

**సీతానగరం జనవరి 30 ప్రభాత వార్త .** మండలంలో డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించారు సీతానగరం జయ రోహన్ ఇండెన్ గ్యాస్ ప్రొప్రైటర్ సూర్ రెడ్డి శివకుమార్ అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్యూబులు తరచుగా పరిశీలించడం ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యలు పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ కే హరే రామ కృష్ణ అధ్యాపకులు ఎస్ కె మదీనా ,వివి సుబ్బారావు, డి రాజు, ఎస్ ఆర్ ఎస్ శర్మ, హెచ్ వి శివాజీ, జయ రోహన్ ఇండెన్ గ్యాస్ మండల మేనేజర్ కే రఘు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పర్స (లెప్రసి ) గుర్తించడంపై గిరిజన విద్యార్థినులకు అవగాహన



**రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాత వార్త.** కుష్టి వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించ డంపై గిరిజన విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం జరిగింది. సోమవారం రాజ వొమ్మంగి మండలం జడ్డంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలి కోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్డంగి పి.హెచ్.సి, డా.యామిని ప్రియదర్శిని విద్యార్థినులుతో మాట్లాడుతూ శరీరం పై రాగిరంగులో స్పర్శ లేకుండా మచ్చలు, కాళ్లు చేతుల ముడతలు వంటి పలు అనుమానాలతో లక్షణాలు ఉంటే వెంటనే పి.హెచ్.సి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎక్కువ మచ్చలు ఉండి చమట పట్టకపోవడం, అరికాళ్ళు స్పర్శ లేక పోవడం, కనురెప్పలు మూతపడవన్నారు. కార్యక్రమంలో హెచ్.ఎం శైలజ, డా.యామిని ప్రియదర్శిని, యం.పి.హెచ్.ఇ.ఓ. లక్ష్మణ్, హెచ్.వి.బి.వి. రమణ, నూకాలమ్మ, మంగ, విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు.



**శంఖవరం, జనవరి 30, ప్రభాతవార్త** సాయం చేసే గుణం మనిషిని మహోన్నతుడిగా నిలబెడుతుంది. ఎదుటి మనిషి గుండెల్లో చెరగని ముద్ర వేస్తుంది. పేదలకు సేవ చేయడం ఒక అదృష్టం లా భావించి శంఖవరం హైస్కూల్లో 1989-90 సంవత్సరంలో పదవ తరగతి చదివిన గాది కొండబాబు, బుద్ధరాజు సుబ్బరాజు(చిరంజీవి), పడాల వెంకట గంగాధర్, వట్టికోళ్ల శ్రీనివాసు, సోమవారం శంఖవరం గ్రామంలో గల వృద్ధులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంఖవరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య ప్రముఖుడు బొండా జగదీష్ హాజరయ్యి ఆయన చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బొండా జగదీష్ మాట్లాడుతూ సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ పేదల, వృద్ధుల పట్ల మానవత్వ విలువలతో ఉండాలని కోరారు. చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులను జగదీష్, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుసుమంచి లక్ష్మణరావు, వెంకటరాయులు, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏవీ నగరం కళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### విస్తృత ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ ముఖ్య అతిథులుగా యనమల దంపతులు

**అన్నవరం జనవరి30 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏవి నగరం లో నేటి నుండి శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆరవ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం.ఈ ఉత్సవాలు మాఘమాసం శుద్ధ దశమి మంగళవారం ప్రారంభమై మూడు రోజులు పాటు కొనసాగుతాయి అన్నారు. అలయ వ్యవస్థాపకులు మాజీ మంత్రి, యనమల రామకృష్ణుడు ,విజయలక్ష్మి దంపతులు ఈ ఉత్సవాలు ప్రారంభిస్తారని ఆలయ చైర్మన్ యనమల నాగేశ్వరరావు తెలిపారు. స్వామివారి ఆలయంలో గణపతి పూజా, పుణ్యాహవాచనం, అంకురార్పణ,



ధ్వజారోహణ, విశ్వక్సేన పూజ,మాండపారాధన,108 కలశలతో కలశ ఆరాధన, నీరాజన,మంత్రపుష్పాలు, మొదలైన కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.ఉత్సవాలుకు వచ్చే భక్తులు కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిఏర్పాట్లు చేసాము ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు తెలిపారు.

## గాంధీ మార్గం అందరికీ అనుసరణీయం రిఫరల్ చైర్మన్ స్లేసర్ బాబు

**శంఖవరం జనవరి 30 ప్రభాతవార్త** జాతి పిత మహాత్మ గాంధి భారత దేశానికి చేసిన సేవలు మరువలేనివని స్వాతంత్రోద్యమం కోసం పోరాడటమే కాకుండా కుష్ఠ రోగులకు ఎనలేని సేవలందించేవారని రిఫరల్ చైర్మన్ ఎస్ స్లెస్సర్ బాబు అన్నారు. మండలంలోని కత్తిపూడి శివారు సీతంపేట గ్రామంలో గల ఆర్ ఐ యస్ డి టి ఆవరణలో గాంధీ వర్ధంతిని మరియు కుష్ఠువ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా గాంధిజీ చిత్రపటానికి




పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా రిపరల్ చైర్మన్ ఎస్ స్లెస్సర్ బాబు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో మాత్రమే కాకుండా దేశానికి సేవలు అందించడంలోనూ గాంధీజీ ముందుండే వారని ముఖ్యంగా కుష్ఠ వ్యాధిగ్రస్థుల పట్ల ఆయన చేసిన సేవలు కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ఆయన చేసిన కృషిని మరువలేమన్నారు.. కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరానికి అన్ని జాతులను ఐక్యం చేసి పోరాడంతో పాటు నాటి సమాజంలో ఉన్న దుర అలవాట్లను ,రుగ్మతలను, కుష్ఠ వ్యాధి ని రూపుమాపేందుకు గాంధి చేసిన కృషి ఎనలేనిదని 2035 నాటికి దేశాన్ని కుష్ఠ రహిత భారత దేశంగాతీర్చి దిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వైద్యులు రాజీవ్ కుమార్ మాట్లాడుతూ కుష్ఠ రోగులకు వైద్యం కన్నా హృదయ శాంతి అవసరం అని వారి హృదయానికి ఉపసమనం కల్గించి మందులు అవసరం లేక పోయిన త్వరగా నివారించ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ప్రవీణ్ దాస్ , డా స,సిబ్బంది ప్రసాద్ ,తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల్లో వ్యాధి నివారణకు పరిశుభ్రతే మార్గం : డిప్యూటి డైరెక్టర్ సత్యనారాయణ

**సీతానగరం జనవరి 30 ప్రభాతవార్త.** ఇటీవల ఆవుల్లో వస్తున్న లంపి చర్మవ్యాధి నివారణకు ఆవుల వద్ద పరిశుభ్రత ప్రధానమని పశుసంవర్ధక శాఖ రాజమండ్రి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కల్లూరి సత్యనారాయణ అన్నారు. సీతానగరం మండలంలో జంతు సంక్షేమ పక్షోత్సవ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 14 నుంచి 30వ తేదీ వరకు 15 రోజులపాటు జంతువులు వాటి చట్టాలు అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా జంతు హింసకు పాల్పడితే ఏ విధమైన చట్టాలు ఉంటాయి వాటి పరిణామాలు ప్రజలకు జంతువులు పట్ల



సానుభూతి కలిగి ఉండడం, రక్షణ చట్టాలు వివిధ అంశాలపై చర్చించడం అవగాహన కల్పించడం వారోత్సవాలు ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఇటీవల ఆవులలో వస్తున్న లంపి స్కిన్ వ్యాధి అన్నిచోట్ల ఉందని దీని నివారణకు పశుసంవర్ధక శాఖ అందించే టీకాలు తోపాటు ఆవుల చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టి గాలి వెలుతురు సోకే విధంగా చర్యలు తీసుకుని బలమైన ఆహారాన్ని ఆవులకు అందించడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని ఇప్పటికే పెద్ద ఎత్తున టీకాలను వేయడం జరిగిందని పాడి రైతులు ఏ విధమైన ఆందోళన చందనవసరం లేదన్నారు. రైతులు అధికారులు సూచించిన నివారణ చర్యలు పాటిస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. వాటి ద్వారా మనుషులకు గాని ఇతర జంతువులు గాని వ్యాధి సోకే అవకాశం లేదని అలాగే వాటి పాలు తీసుకోవడం ద్వారా ఏ విధంగా ఇబ్బందులు ఉండవని డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ఏడి ప్రభావతి, సీతానగరం డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ రాజశేఖర్, ఏ హెచ్ ఏ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో గాంధీజీ 75 వవర్ధంతి కార్యక్రమం

**కోరుకొండ జనవరి 30 (ప్రభాతవార్త)** మహాత్మాకరమ్ చంద్ మోహన్ గాంధీ 75వ వర్ధంతి కార్యక్రమాన్ని కోరుకొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుతగా మండల ప్రధాన కేంద్రంఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్నగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొండాడ చందు, వైస్ ప్రెసిడెంట్ ఓలేటి సూర్యనారాయణమూర్తి, సెక్రటరీ గ్రంధికాశీ, ట్రెజరర్ లువక్కలగడ్డ బుజ్జి, వాకచర్ల గోపి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తం చిందించకుండా శాంతియుతంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించిన మహాయోధుడు కరమ్ చంద్ మోహన్ గాంధీ అని, బ్రిటిష్ వారు పెట్టే బాధల్ని ప్రజల ఎఅనుభవిస్తున్న దృశ్యాలను చూసి తాను జైలుకు వెళ్లి శిక్షలు అనుభవించి ఎన్నో బాధల కోర్చిశాంతియుతంగానే న్యాయబద్ధంగాస్వాతంత్ర్యాన్ని సంపాదించిన త్యాగశీలి గాంధీ అని, అందుకే ఆయన జాతిపిత మహాత్మా గాంధీ అయ్యార అన్నారు. భౌతికంగా ఆయన లేకపోయినా అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కటకం బాబ్జి, సత్యవరపు రవిబాబు, బొండాడ శివ, స్వామి శ్రీను, కప్పల శ్రీను, బొండాడ రాజు, కారుమూరి బాబ్జి,అన్నాసాయిరామ్, నిడమనూరు చిన బాబు, జగదీష్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## యువత గాంధీ మార్గాన్ని అనుసరించాలి సర్పంచ్ సత్యనారాయణ

**శంఖవరం జనవరి 30 ప్రభాతవార్త** నేటి యువత గాంధీ మార్గాన్ని అనుసరించాలని కత్తిపూడి సర్పంచ్ కొల్లి వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడిలో గల పంచాయతీలో గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకున ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్మూలనకు గాంధీజీ అనేక కార్యక్రమాలు నిర్వహించారని మహాత్మా గాంధీ భారతదేశానికి చేసిన సేవలు మరలేనివని పేర్కొన్నారు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో మాత్రమే కాకుండా దేశానికి సేవలు అందించడంలోనూ గాంధీజీ ముందుండేవారిని ముఖ్యంగా కుష్టి వ్యాధిగ్రస్తుల పట్ల ఆయన చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పంచాయతీ కార్యదర్శి వీరబాబు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్డతీగలలో ఘనంగా మహాత్మా గాంధీజీ వర్ధంతి

**అడ్డతీగల,జనవరి30, ప్రభాత వార్త:** అడ్డతీగల మండల కేంద్రంలో గల గాంధీ సెంటర్ లో రాష్ట్ర ఏపి సిసి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.ముందుగా గాంధీ సెంటర్లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా దంగేటి సత్తిబాబు మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని అయినా చేదించవచ్చని నిరూపించి చూపించిన



స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. వలస వాదుల బ్రిటిష్ వారి చెర నుండి అఖండ భారతావని కి విముక్తి కలిగించి దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఎందరో అమరవీరులను స్మరిస్తూ వారికి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొని నివాళు లర్పించారు.రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ముగింపు సందర్భంగా అల్లూరి జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు ఆదేశాల మేరకు గాంధీ సెంటర్ లో జాతీయ జెండా ఎగర వేసినట్లు పీసీసీ డెలిగేట్ సభ్యుడు దంగేటి సత్తిబాబు అన్నారు.

# కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**జగ్గంపేట జనవరి 30 ప్రభాతవార్త** కుష్టు వ్యాధి పట్ల ప్రతి ఒక్క వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి శ్రీరామ్ అన్నారు. సోమవారం సచివాలయం ఒకటిలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాది ని ప్రాధమిక దశలో గుర్తించి , చికిత్స అందించడం వలన వ్యాధి పూర్తి గా నయం చెయడ మే కాకుండా అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు అన్నారు. శరీరం పై సాధారణ చర్మపు రంగు కంటే కొంచం తక్కువ రంగు లేదా రాగి రంగు ఉన్న స్పర్శ లేని మచ్చలు లేదా నూనె పూసినట్లు గా నిగ నిగ లాడే స్పర్శ లేని చర్మము కుష్టువ్యాది కి సంబందించిన ప్రాధమిక లక్షణాలన్నారు . ఈ లక్షణములు మచ్చలు ఉన్న వారు ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి . బహుళ ఔషధ చికిత్స(యం .డి టి )ద్వారా కుష్టు వ్యాది ని పూర్తి గా నయం చేయవచ్చని తెలియ జేసారు . కుష్టు వ్యాది పట్ల ప్రజలలో అవగాహన పెంచడానికి ,అపోహలు తొలగించడానికి అన్ని గ్రామ సచివాలయాల లో ను ఆరోగ్య సిబ్బంది ఈనెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టు వ్యాది నివారణా పక్షోత్సవ కార్యక్రమములు నిర్వహిస్తామని తెలియ జేసారు. ఈ కార్యక్రమానికి ముందుగా గాంధీజీ



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండార్ రాజా వైయస్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు గ్రామ వాలంటీర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా బల్లల పండుగ



**ఏలేశ్వరం జనవరి 30 (ప్రభాతవార్త):** రజకులు నిర్వహించే బల్లల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం రజక సంఘం అధ్యక్షుడు పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ సంక్రాంతి అనంతరం తమ వృత్తికి విరామం ఇచ్చి పార్వతీ పరమేశ్వరులకు పూజలు నిర్వహించి అనంతరం బల్లల పండుగను జరుపుకుని అప్పటినుండి తిరిగి తమ వృత్తిని కొనసాగిస్తామన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన జరుగు అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ అధికారి ప్రతినిధి పైల సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పండుగలు భారతీయ సంస్కృతికి ప్రతీకలన్నారు. అనంతరం శివపార్వతులను పల్లకీలో మేళ తాళాల మధ్య పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మద్ది కనకరాజు, కల్లపల్లి శ్రీను, పొట్ల రమేష్, అమలాపు శ్రీను, తాకాడ సాంబ, దమరసింగు రాఘవ, కల్లపల్లి గణేష్ తదితరులు ఉన్నారు.

## గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి జ్యోతుల



**జగ్గంపేట జనవరి 30 ప్రభాతవార్త** గాంధీ ఆసియాలను ఆదర్శన తీసుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 75 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సత్యం అహింస ఆయుధాలుగా 200 సంవత్సరాలు బ్రిటీష్ వారి కబంధ హస్తాల మధ్య భారతదేశం నలిగిపోతుంటే స్వతంత్రం సాధించి భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహాత్ముడు గాంధీజీ అని అన్నారు ఆయన 1948 జనవరి 30వ తేదీన కొంతమంది స్వార్థపరుల తుపాకి తూటాలకు బలి అయ్యారని ఆయన ఆశయాలను నెరవేర్చినప్పుడే భారతదేశంలో మరింత ఉన్నత స్థితికి చేరుతుందని ఆ మహాత్ముని సేవలు ప్రతి ఒక్కరు కూడా మననం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట గండేపల్లి మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, పోట్రు కృష్ణ కుంచే రామకృష్ణ, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, సుబ్బయ్యంపేట మాజీ సర్పంచ్ బొండా శీను బాబు, నలమాటి ఆనంద్, బందారు నాని, మంతెన రవిరాజు, బందారు సతీష్, బోండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో చైను జారవిడుచుకున్న భక్తులు



**అన్నవరం జనవరి30(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధి లో ఆదివారం ఉదయం వ్రతం ఆచరించిన భక్తులు చైను జారవిడిచికున్నారు. ఇది దేవస్థానం సక్యూరిటీ కు దొరకడం తో సెక్యూరిటీ ఆఫీసర్ కొండలరావు కు అందజేసారు. ఈ చైను గల భక్తుడు సంబంధిత ఆధారాలు చూపించి తీసుకువెలసిందిగా దేవస్థానం అధికారులు తెలిపారు. రెండు రోజులు చూసి ఎవ్వరూ రాకుంటే అధికారులు, మీడియా సమక్షంలో గతంలో దొరికిన మండ చైన్ లా స్వామి వారి హుండీ లో సమర్పించిబడుతాది అని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

### -జనసేన పీఏసీ సభ్యులు పంతం



**కాకినాడ రూరల్ జనవరి 30 (ప్రభాతవార్త):** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, ఖర్చులు పై ప్రభుత్వం తక్షణ శ్వేత పత్రం విడుదల చేయాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ డిమాండ్ చేశారు. ఆదివారం రూరల్ మండలం కొవ్వూరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ గిరిజన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో వారి కి కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని , గతంలో తెలుగుదేశం పార్టీ పసుపు కుంకుమ పథకాలకు మళ్ళిస్తే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ నిధులను అమ్మఒడి వంటి సంక్షేమ పథకాలకు మళ్ళించడం పట్ల తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పై రాష్ట్ర స్థాయి సదస్సు లో అనేకమంది %ాజ,ాు% పెద్దలు, మేధావులతో సమావేశం నిర్వహించి వారికీ జరుగుతున్న అన్యాయం పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల గోవింద్ గారి అధ్యక్షతన %ాజ,ాు% సోదరులు, మహిళలు యువత తో సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం సుమారు 21500 కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసింది అని పంతం నానాజీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, పుల్ల శ్రీరాములు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## యానం బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

### భార్య, భర్తలకు తీవ్రగాయాలు. భర్త పరిస్థితి విషమం



**యానాం జనవరి 30, ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం బైపాస్ రహదారిలో సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీ కొన్న ఘటనలో భార్య, భర్తలకు తీవ్రగాయాలయ్యాయి. యానాం ట్రాఫిక్ ఎస్సై పువ్వుల వీరభద్రస్వామి తెలిపిన వివరాల ప్రకారం. యానాం పట్టణ పరిధిలోని ఎర్ర గార్డెన్ లో నివాసం ఉంటున్న దూడల సత్యసాయి గిరిధర్, ఆయన భార్య వీరవెంట విజయలక్ష్మి ఇరువురు కలిసి మోటార్ సైకిల్ పై తాళ్లరేవు మండలంలోని పిల్లంక బంధువుల ఇంటికి వెళుతుండగా విశాఖపట్టణం నుంచి అమలాపురం,వెళుతున్న ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ భీమ్ నగర్ జంక్షన్ నాలుగురోడ్ల కూడలివద్ద మోటార్ సైకిల్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో సత్యసాయిగిరిధర్, విజయలక్ష్మి మోటార్ సైకిల్ తో సహా బస్సు ముందుభాగంలోని చక్రం క్రిందకు వెళ్లిపోయారు. బస్సు డ్రైవర్ సడన్ బ్రేకు వేయడంతో బస్సు నిలిచి ప్రమాదతీవ్రత తగ్గింది. స్థానికులు హుటాహుటిన రక్తపుమడుగులో ఉన్న భార్య, భర్తలను అంబులెన్స్ లో యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సను అందించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రులను కాకినాడ ఆపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే భార్య విజయలక్ష్మి కోలుకుంటున్నారని అయితే భర్త గిరిధర్ తలకు బలమైన గాయాలు అవడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉందన్నారు. గిరిధర్ యానాం లోని సీతారామనగర్లో ఒక ప్రైవేట్ కంపెనీలో మేనేజర్ గా పనిచేస్తున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఘటన గూర్చి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫోన్ ద్వారా కుటుంబసభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని ఆసుపత్రిలో క్షతగాత్రులకు సహాయం అందజేసేలా తక్షణం చిన్నాన్న గొల్లపల్లి వీర్రాజును పంపారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అష్ట ద్రవ్య అభిషేకాలు



**అమలాపురం రూరల్ , జనవరి 30, (ప్రభాత వార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో కొలువుతీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సోమవారం అష్ట ద్రవ్య అభిషేకాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సుందరంగా అలంకరించి విశేష పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి కుటుంబ సభ్యులు సైతం స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ పురోహితులు సద్గురు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో పిచ్చిక వెంకన్న, ఇనుమర్తి లింగమూర్తి, చింతా ఉమా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని త్యాగనిరతి ఆదర్శప్రాయం



**అల్లవరం, జనవరి 30, ప్రభాతవార్త** స్వాతంత్ర్య ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మహాత్మాగాంధీ త్యాగనిరతిని ఆదర్శప్రాయంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యెంట్రుకోన సర్పంచ్ తిక్కిరెడ్డి నాగవెంకట శ్రీనివాస్ అన్నారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని యెంట్రుకోన గ్రామ పంచాయతీ కారయాలయం లో మహాత్ముని చిత్ర పఠానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీఆర్వో రాయుడు వెంకటరెడ్డి, ఆరోగ్యశాఖ ఏఎన్ఎం శాంతి, ఆశవర్కర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దిగువశివాడ లో గడపగడపకు మన ప్రభుత్వం

**రౌతులపూడి, జనవరి 30( ప్రభాతవార్త):**
మండలంలోని దిగువశివాడ, ఆర్. వెంకటాపురంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్ర ప్రసాద్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ఎం. గోవిందు, సర్పంచి దేవుడు, ఎంపిటీసీ నాని, జడ్పిటిసి దివాణం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళి..



**ముమ్మిడివరం జనవరి 30 ప్రభాతవార్త**
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ముమ్మిడివరంలో గాంధీ చిత్రపటానికి మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ కమిషనర్ జి.లోవరాజులు మాట్లాడుతూ గాంధీజీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పేయ్యల చిట్టిబాబు వేటుకూరి బోసరాజు బొంతు సత్య శ్రీనివాస్ ఎస్ రామకృష్ణంరాజు మేనేజర్ పివీ నూకరాజు దొమ్మేటి అప్పారావు జేఎస్ఎన్ రాజులు పాల్గొన్నారు అలాగే గాంధీ బొమ్మ సెంటర్లో చైర్మన్ చెమిడి ప్రవీణ్ కుమార్ పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు అలాగే మహిళా కళాశాలలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశుల బ్రహ్మానందం గంధం శ్రీరామ్ మూర్తి జగతా సురేష్ బి సతీష్ పలువురు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 1 రద్దు చేయాలి



**ముమ్మిడివరం జనవరి30 ప్రభాతవార్త**
జీవో నెంబర్ 1 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ముమ్మిడివరం గాంధీ బొమ్మ ఎదుట నిరసన తెలిపారు స్థానిక సిఐటియు కార్యాలయం నుండి గాంధీ పురం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు గాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పి పుచ్చుకునేందుకు ఈ జీవోను తీసుకొచ్చారన్నారు పోలీసులకు సర్వాధికారాలు ఇచ్చి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం తెచ్చిపెడుతున్నారన్నారు పోరాడి సాధించుకున్న పౌర హక్కులను ఆపివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు దీనిని సిఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తుంది అన్నారు రోడ్ షోలు సభలు నిషేధించడం అన్నారు కార్మికులు రైతులు ప్రజలు తమ కోరికలు హక్కులు కోసం పోరాటం చేసే వారిని అణచివేసేందుకు పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ఈ కార్యక్రమంలో జి దుర్గాప్రసాద్ నిమ్మకాయల వెంకటేష్ నక్క అరుణ్ కుమార్ పెట్టా శివప్రసాద్ ఎం శ్రీనివాసరావు దొమ్మేటి వీరరాఘవులు కే గోవిందరాజులు శివ వి ప్రసాద్ లొవరాజు సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు

## కౌన్సిలర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ముమ్మిడివరం జనవరి 30 ప్రభాతవార్త**
ప్రమాదంలో మృతి చెందిన ముమ్మిడివరం నగర పంచాయతీ 12 వ వార్డు కౌన్సిలర్ భీమవరపు విజయ్ కుటుంబానికి విడుదలైన ఐదు లక్షల చెక్కును ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు గత సంవత్సరం భీమవరం విజయ్ వాలంటీర్ను రక్షించబోయి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మృతి చెందారు మృతుని కుటుంబానికి సీఎం సహాయ నిధి నుండి ఐదు లక్షల విడుదల కాగా ఆ చెక్కు ను ఎమ్మెల్యే సతీష్ కుమార్ బాధ్యత కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయ్ నగర పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో పెనుమత్స చిట్టి రాజు వేగిరౌతు రాజబాబు వేటుకూరు బోసురాజు చెల్లుబోయిన శ్రీనివాసరావు గొంతు సత్య శ్రీనివాస్ సరిపెల్ల రామకృష్ణంరాజుతోపాటు పాల్గొన్నారు

## ఘనంగా వీరన్నబాబు సంబరం...



**అమలాపురం రూరల్, జనవరి 30, (ప్రభాత వార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామం అర్లపల్లి నాగేశ్వరరావు ఇంట్లో వేంచేసియున్న శ్రీ వీరన్నబాబు సంబరం సోమవారం అత్యంత ఘనంగా జరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం వీరన్నబాబును పురవీధుల్లో ఊరేగించారు. మేళ తాళాలు, సాంస్కృతి కార్యక్రమాలు, భారీ బాణా సంచ నడుమ వీరన్న బాబు సంబరం సాగింది. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం ఉద్దేశ్యమిదే.. : ఎమ్మెల్యే చిట్టిబాబు

**అయినవిల్లి, జనవరి 30 ( ప్రభాత వార్త ) :**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ నేతృత్వంలో ఏపీలో సుపరిపాలన సాగుతోందని పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఇప్పటికే గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు, హామీలన్నిటింని సీఎం దాదాపు నెరవేర్చారన్నారు. అయినప్పటికి ఇంకా ఏమయినా మిగిలివుంటే... ఎవరికైనా అభివృద్ధి, సంక్షేమ పలాలు అందకుంటే గుర్తించి అండగా నిలిచేందుకే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని చిట్టిబాబు పేర్కొన్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని క్రాప , శంకరాయగూడెం గ్రామాలలో ఎమ్మెల్యే చిట్టిబాబు గడపగడపకు కార్యక్రమంలో భాగంగా సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కులమతాలు, రాగద్వేషాలు, పక్షపాతం లేకుండా చూసేందుకు గడపగడపకు కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి గ్రామంలో అన్ని వర్గాలు, కులాల వారికి అర్హత ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు అందించే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే కొండేటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క కామేశ్వరరావు , గుత్తుల శ్రీరామమూర్తి , కుడుపూడి రామకృష్ణ , చెల్లుబోయిన



శ్రీనివాస్ , గుత్తుల మహాలక్ష్మి, చిలువూరి సాయిరాజు , కుడుపూడి విద్యాసాగర్ , వార జయ సావిత్రి లక్ష్మీనరసింహారామ్, గుత్తుల నాగబాబు, బొంతు రాజేంద్రప్రసాద్, పులిదిండి ప్రభాకర్, కుసుమ లిల్లీ మంగేష్కర్ సునీల్ కుమార్ , కాశి వీర వెంకట సత్యనారాయణ వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు , సొసైటీ చైర్మన్లు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోడో యాత్ర ముగింపు కాంగ్రెస్ సంబరాలు

**అమలాపురం,జనవరి 30,ప్రభాతవార్త**
కాంగె)స్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత జోడో పాదయాత్ర విజయవంత ముగింపు సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కన్యా కుమారి నుండి చేపట్టిన పాదయాత్ర శీ)నగర్ లో ముగింపు సందర్భంగా పార్టీ పిలుపు మేరకు పట్టణ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో కాంగె)స్ శే)ణులు జండా ఆవిష్కరణ చేసారు. తదనంతరం జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పార్టీ శే )ణులు గాంధీజీకి పూల మాలలు వేసి ఘనంగా నివాలలు అర్పించారు.ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ రాహుల్ గాంధీ యాత్ర అనుకున్న గడువు కన్నా యాత్ర ముందే విజయవంతంగా ముగిసిందని దేశ ప)జలు రాహు గాంధీ ప)ధాని కావాలని కోరుకుంటున్నారని అన్నారు.4084 కిలోమీటర్లు యాత్రలో ప)జలు స్వచ్చందంగా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప)తినిది, డెలిగేట్ ముషిణి రామకృష్ణ, స్టేట్ ఎసి డిపార్టుమెంటు కన్వీనర్ డా,, దేవరపల్లి రాజేంద్ర బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్గు ప)సాద్,జిల్లా యువజన కాంగె)స్



అధ్యక్షులు గంటి ప)వీణ్ కుమార్, సినియర్ నాయకులు యార్లగడ్డ రవీంద్ర,పట్టణ కార్యదర్శి మెల్లేటి వెంకటేశ్వర రావు,న్యాయవాది బాబి,పేరి శర్మ, రెడ్డి బాబు,సుభ)మణ్యం,కట్టోజు శీ)ను, పఠాన్, కాన్ ,మేడిశెట్టి సురేష్, టింకు,సురేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ వర్ధంతికి ఘన నివాళులు



**అమలాపురం టౌన్, జనవరి 30 ప్రభాతవార్త.**
అమలా పురం పట్నం గడియార స్తంభం సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సోమవారం గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి సత్యనారాయణ.. వైసిపి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ సంసాని బు ల్లినాని, వక్ఫ బోర్డ్ జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ ,వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు. మున్సిపల్ కౌన్సిలర్లు దొమ్మేటి రాము ,కట్టోజు సన్నయ్య దాసు, దొంగ చిన్న. గోపిరాజీ రమేష్. యన్నాబత్తుల సాయి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు

## పేరూరులో కుష్టు వ్యాధిపై అవగాహన



**అమలాపురం రూరల్ , జనవరి 30, (ప్రభాతవార్త):** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామ సచివాలయంలో సోమవారం కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చెవులు, ముఖం మీద కంతులు, కాళ్లు, చేతులపై స్పర్శ తగ్గిన, కనుబొమ్మలు రాలిన కుష్టు వ్యాధి లక్షణాలని, వీటిని గుర్తించి వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె సూచించారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ఎస్ఎస్ సూరపరాజు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మామిడికుదురులో సి.సి.రోడ్లకు భూమిపూజ.



**మామిడికుదురు. జనవరి30 ప్రభాతవార్త.**
మండల కేంద్రమైన మామిడికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15వ.ఆర్థిక సంఘం నిధులు రూ.4లక్షలతో నిర్మిచనున్న సి.సి.రోడ్డు పనులకు సర్పంచ్ గౌస్ మొహిద్దీన్(బాబు)సోమవారం భూమి పూజ చేశారు. అదేవిధంగా ఎంపీటీసీ నిధులు రూ.2లక్షలతో స్థానిక గన్నేరుపుంతలో వేయనున్న సి.సి.రోడ్డుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్.అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్,ఎంపీటీసీ వర్ధినేని తులసీ రామ్, కంచి శ్రీరామ్, నైనాల రామకృష్ణ,కుసుమ శ్రీధర్,ఎ. రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.నిరంజని పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**అమలాపురం, జనవరి 30 ప్రభాతవార్త**
కువైట్ ఎన్నారై గ్రూపు వ్యవస్థాపకులు మోకా సువర్ణ రాజు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు కోనసీమ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు వంటెద్దు వెంకన్న నాయుడు కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నగబేరి కృష్ణమూర్తి ఆర్థిక సహాయంతో సోమవారం పలువురికి నిత్యావసర వస్తువులు బియ్యం అందజేశారు. అమలాపురం మండలం పేరూరు లంకతోటకు చెందిన పల్లి రాము , అయినవిల్లి మండలం ఎన్. పెదపాలెంకు చెందిన జంగా సూర్య, ఉప్పలగుప్తం మండలం పేరాయి చెరువుకు చెందిన అయితాబత్తుల శ్రీను, అల్లవరం మండలం కొమరగిరిపట్నంకు చెందిన కె. ముత్యంజయ కు నిత్యవసర వస్తువులు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు నాగవరపు పరశురాముడు, బొంతు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, సాధనాల విఘ్నేశ్వర రావు, అయితాబత్తుల సురేష్ కుమార్, అడపా తేజ, మోరం నాని, రవి, ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు సన్మానం



**ముమ్మిడివరం జనవరి 30 ప్రభాతవార్త**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముమ్మిడివరం తాసిల్దార్ కార్యాలయంలో అవార్డులు అందుకున్న పలువురిని సోమవారం ఘనంగా సత్కరించారు ముమ్మిడివరం తాసిల్దార్ ఎడ్ల రాంబాబు సీనియర్ అసిస్టెంట్ కే మన్యం కొమ్మనపల్లి విఆర్ఓ బి సత్య కిరణ్ ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డులు అందుకున్నారు వీరిని కార్యాలయ సిబ్బంది దుస్సాలువా పూలమాలలుతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కే వెంకటేశ్వరరావు ఆర్ సుబ్రహ్మణ్యం పి సూర్యనారాయణ కమల సహిదా శాంతి శ్రీ భవ్య శ్రీ ఓం నమశ్శివాయ రవి నాగ శ్రీను ప్రియదర్శిని సోనిప్రియ డీలర్లు ఎండిఓ ఆపరేటర్లు సచివాలయ కామ కామ సర్వేలు వీఆర్ఏలు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే నివారించవచ్చు

**రావులపాలెం, జనవరి 30 (ప్రభాతవార్త) :**
కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే నివారించవచ్చని రావులపాలెం మండలం ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె.హసీనా అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రావులపాలెం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో సోమవారం కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇందులో భాగంగా రావులపాలెం సచివాలయం వద్ద జరిగిన జరిగిన సమావేశంలో డాక్టర్ హసీనా మాట్లాడుతూ మసూచి, పోలియో మన దేశంలో ఎలా అరికట్టగలిగామో అదేవిధంగా కుష్టు వ్యాధిని సమూలంగా అరికట్టాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగనవాడి కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి స్పర్శ లేని మచ్చలు ఉంటే అనుమానిత కేసుగా భావించి పీ.హెచ్.సికి పంపించాలని సూచించారు. ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు స్పర్శ లెప్రసీ అవగాహన సమావేశాల్లో కుష్టు వ్యాధిపట్ల అవగాహన కలిగించాలని, దీనిని ప్రాథమిక దశలో గుర్తించి బహుళ ఔషధ చికిత్స మందులు ద్వారా అంగవైకల్యం కలగకుండా పూర్తిగా నివారించవచ్చని అన్నారు. తొలుత గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఊబలంక సర్పంచ్ కొక్కిరిగడ్డ లక్ష్మి,



కార్యదర్శి వరప్రసాద్, రావులపాలెం ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మన్యం భాను, కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, సి.హెచ్.ఓ కాంతమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారులు ఎమ్మెస్ సాయిరాం, పిడిడి బిషప్, పి.హెచ్.ఎన్ అనురాధ, సూపర్వైజర్ శామ్యూల్ రాజ్, వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ శుక్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బిజేపి నాయకులు




**అమలాపురం కలెక్టరేట్, జనవరి 30, ప్రభాతవార్త.**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లా జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనత పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ చైర్మన్ యళ్ళ దొరబాబు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన జిల్లా నాయకులతో కలసి కలెక్టర్ శుక్లా కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు, బిజెపి జిల్లా ఉధ్యక్షుడు అరిగేల వెంకట రామారావు, అరిగిల తేజ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి



**రావులపాలెం, జనవరి 30 (ప్రభాతవార్త) :** రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం 75వ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహానికి జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీలు గూటం తిమోతి ప్రకాశ రావు, కోట విజయ కుమారి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్.) ఎం.ఆనంద్ రాజు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామికి వైభవంగా కుంభాభిషేకం.



**మామిడికుదురు.జనవరి30 ప్రభాతవార్త.**
బి.దొడ్డవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత బాల సుబ్రమణ్య స్వామి వారి ఆలయం నిర్మించి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం వైభవంగా కుంభాభిషేకం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ అభిషేక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకుడు చెల్లుబోయిన నాగేశ్వరరావు,భారతి దంపతులు పూజా కార్యక్రమాల్లో ప్రధాన కర్తలుగా పాల్గొన్నారు.పెదపట్నం గ్రామానికి చెందిన వేద పండితులు బ్రహ్మశ్రీ గంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు.తొలుత భక్తులు ఊరేగింపుగా వైనతేయ గోదావరి నదికి వెళ్ళి అక్కడ నుండి గోదావరి జలాలను తీసుకుని వచ్చిస్వామివారికి అభిషేకం జరిపించారు. అనంతరం భక్తులు ఆలయ శిఖరం పైనుండి బూరెలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.దీనిలో భాగంగా వినాయక పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం,స్వామి వారికి శాంతి హోమం, శాంతి కళ్యాణం తదితర పూజలు జరిపించారు.అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**మామిడికుదురు.జనవరి30 ప్రభాతవార్త.**
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు లో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివ్వాలర్పించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు గెద్దం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు మహాత్మా గాంధీ అని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ చేపట్టిన జొడో యాత్ర కాశ్మీర్ లో ముగింపు జరిగిందని , సుమారు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర విజయవంతం గా చేశారని అన్నారు.కేంద్ర ప్రభుత్వము పై ప్రజలు అసంతృప్తి తో ఉన్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో అప్పన శ్రీ రామ కృష్ణ, వేగి రామకృష్ణ,హేమాద్రి, తదితరులు. పాల్గోన్నారు.బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, మెండా ఆదినారాయణ తదితరులు గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

## మహాగజమాల కార్యక్రమాన్ని విజవంతం చేయాలి..

### సంఘ అధ్యక్షుడు సాయిబాబు



**అల్లవరం, జనవరి 30, ప్రభాతవార్త:**
పురాణ ప్రసిద్ధి నేపథ్యం కలిగిన అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారికి, ఆలయ నిర్మాత కృష్ణమవర్మ కు సమర్పించే మహాగజమాల ఊరేగింపు కార్యక్రమాన్ని అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం తరపున విజయవంతం చేయాలని ఆసంఘ అధ్యక్షుడు పెమ్మాడి సాయిబాబు పిలుపునిచ్చారు. అల్లవరం మండలంలోని కొమరగిరిపట్నంలో ఆయన ఓప్రకటనలో ఈమేరకు కోరారు. తాలూకా సంఘ పరిధిలోని అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం ఆలయ నిర్మాత కృష్ణమవర్మ జన్మస్థలం కాగా ఇక్కడినుంచే మహాగజమాల యాత్ర ప్రారంభం కానుందని, ఈ యాత్ర అల్లవరం మండలం దాటుకుని వై.జంక్షన్ మీదుగా వైనతేయ వంతెన నుంచి అంతర్వేది వెళ్తుందని, ఈ మహాగజమాల యాత్ర కోసం అధిక సంఖ్యలో అగ్నికులక్షత్రియ సంఘ నాయకులు, యువకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్ర మానికి అన్నివిధాల సహకరించిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్కు ఈ సందర్భంగా పెమ్మాడి సాయిబాబు, రాష్ట్ర అగ్నికులక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ కర్రి వెంకటరామరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రోన్ ద్వారా భూ సర్వే



**ఉప్పలగుప్తం, జనవరి 30 ప్రభాతవార్త.**
ఉప్పలగుప్తం మండలం విలస విల్లి గ్రామంలో సోమవారం ఉదయం 12 గంటలకు గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి ఆధ్వర్యంలో విలసవిల్లి గ్రామంలో సమగ్ర భూ సర్వే డ్రోన్ సర్వే ద్వారా భూమి పరిశీలనలో పాల్గొన్న ఉప్పలగుప్తం జడ్పిటిసి గెద్దం సంపత రావు. సలాది సతీష్ ఎమ్మార్వో జవ్వాది వెంకటేశ్వరి ఎంపీడీవో కేఎస్ గౌరీ కుమారి డిప్యూటీ తాసిల్దార్ .వీఆర్వో పంచాయితి కార్యదర్శి మండల సర్వేయర్ శివ.వర్షన్ తదితరులు పాల్గొన్నారు.


పురపాలక సంఘ కార్యాలయం - పిఠాపురం

ఆర్.ఓ.సి.నెం.42/2023-ఇ1 తేది: 30-01-2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు

పిఠాపురం పురపాలక సంఘం MPLADS నుండి 1 పనికి గాను అంచనా రూ.8.50 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఈ క్రింది తెలిపిన సైట్‌లలో టెండర్లు కోరబడుచున్నవి. మిగిలిన వివరములు https://tender.apeprocurement.gov.in నందు మరియు ఇతర వివరముల కొరకు సెల్ నెం.9849906523 ద్వారా తెలుసుకోవచ్చును.

బిడ్డు డాక్యుమెంటు డౌన్‌లోడ్ ప్రారంభ తేది : ది.31-01-2023, సాయంత్రం గం.5.00ల నుండి.

బిడ్డు డాక్యుమెంటు డౌన్‌లోడ్ ఆఖరు తేది : ది.06-02-2023, సాయంత్రం గం.4.00ల వరకు

కమీషనర్
పిఠాపురం పురపాలక సంఘం

## జీవో నెంబర్ 1ను రద్దు కోరుతూ నల్ల రిబ్బన్లతో నిరసన



**అమలాపురం,జనవరి30,ప్రభాతవార్త**

రోడ్‌షోలు,ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన1నెంబర్ జివో ను తక్షణమే ఉప సంహరించు కోవాలని అమలాపురంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. వామపక్షాలు, ప్రజాసంఘాలు ఆద్వర్యంలో జరిగిన ఈ నిరశనలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఖండించారు. గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని తమ వ్యతిరేకతను వెల్లడించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఈ జి.వోని తీసుకొచ్చిందని ఆరోపించారు.పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని పోరాడి సాధించుకున్న పౌరహక్కుల్ని ఏ పేరుతో అణచివేసినా వ్యతిరేకిస్తామని తెలిపారు. ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు తమ కోర్కెలు, హక్కులకోసం ఆందోళనలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం ద్వారా అణచి వేస్తుందని ఆరోపించారు. ప్రధాన పట్టణాలలో సభలు జరుపు కోడానికి అవసరమైన మైదానాలను కేటాయించాలని, ప్రదర్శనలకు అనుమతినివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ జిల్లా కన్వీనర్ పశ్చిమాల వసంతకుమార్, హరీష్ ఐద్వా జిల్లా కార్యదర్శి టి నాగ వరలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కర్ల రామకృష్ణ,అబ్బిరెడ్డి చంటి, వలవల శివరావు, నిమ్మకాయల సురేష్,అయితాబత్తుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## కిమ్స్‌లో కుష్టువ్యాధి నివారణపై అవగాహనా కార్యక్రమం



**అమలాపురం,జనవరి 30,ప్రభాతవార్త**

ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అమలాపురం కిమ్స్ హాస్పిటల్ లో చర్మ వ్యాధి విభాగ వైద్య నిపుణులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ నేడు కుష్టు వ్యాధి గురించి భయపడ వలసిన అవసరం లేదని, తగిన చికిత్స ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చునన్నారు.కుష్టు వ్యాధి అంటు వ్యాధి అనేది కేవలం ఒక అపోహ మాత్రమే అని తెలిపారు.. మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.సుబ్బారావు మాట్లాడుతూ ఈ సందర్భంగా అందరూ కుష్టు వ్యాధి నివారణకు, నిర్మూలనకు కృషి చేయాలని,కుష్టు వ్యాధి గ్రస్తులను వ్యాధిని దాచుకోకుండా,వైద్యుని సంప్రదించి తగిన వైద్యం తీసుకొనే విధంగా అవగాహన కలుగ జేయాలని సూచించారు.చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డా. రమీజ్ రాజా కుష్టు వ్యాధి గ్రస్తులు తీసుకోవలసిన చికిత్సపై అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి గ్రస్తులను చీదరించుకొని వారిని మానసిక ఆందోళనకు గురిచేయకుండా, తగిన చేయూతనిచ్చి ప్రోత్సహించాలని తెలిపారు.

## గాయపడిన బాలుడికి మెరుగైన వైద్యంచేయించిన బత్తుల



**కోరుకొండ జనవరి 30 (ప్రభాతవార్త)**

జనసేన పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న దోసకాయలపల్లి గ్రామదళితయువనాయకులు కొల్లు రమేష్ తనయుని సోమవారం ఉదయం కుక్క కరిచి గాయ పడటంతో వెనువెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళగాఅక్కడ వ్యాక్సిన్ లేదని చెప్పడంతో రమేష్ నిరుత్సానికి గురయ్యాడని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అయితే రమేష్ నిరుత్సాహానికి గురైగ్రూపుల్లో ట్రీట్మెంట్ అందని విధానం గురించి ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం జరిగిందని, దానిని వీక్షించిన రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి హుటాహుటిన దోసకాయపల్లి గ్రామంవెళ్లి కొల్లి రమేష్ ఇంటికి చేరుకునివారిఅబ్బాయిని నేరుగా హాస్పిటల్ కి తీసుకెళ్ళి, సంబంధిత డాక్టర్లతో మాట్లాడి, వ్యాక్సిన్ వేయించి రాబోవు రోజుల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా వైద్యం చేయాలని డాక్టర్లకు సూచించారు.అనంతరం పిల్లవాడికిమంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తూ, ఇతర ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా జాయింట్ సెక్రెటరీ మేడిశెట్టి శివరాం, బదిరెడ్డి దొర, అడ్డాల శ్రీను, స్టాలిన్, కొల్లు రమేష్, గల్లా శ్రీను తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## పోలవరం గట్టుపై జగనన్న ఇళ్లస్థలాలు పరిశీలించిన ఆర్డిఓ



**గండేపల్లి జనవరి 30 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ స్థలాలను పెద్దాపురం ఆర్డీవో సీతారామరావు పరిశీలించారు. పోలవరం గట్టుపై కేటాయించిన స్థలాలు మాకొద్దు అని తిరస్కరించిన లబ్ధిదారులకు తిరిగి ఆ స్థలాన్ని తీసుకోవాలంటూ చెప్పడంతో స్థానిక నాయకులు అక్కడ మట్టిని బయటికి తరలించేందుకు ప్రయత్నించగా సంబంధిత ఇరిగేషన్ అధికారులు మట్టి తవ్వకాలు నిలిపివేశారు. ఈ విషయంపై సోమవారం పెద్దాపురం ఆర్డీవో సీతారామరాజు ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారి ఆదేశం మేరకు ఇక్కడకు రావడం జరిగిందని దీనికి సంబంధించిన అధికారులతో మాట్లాడి ఈ నివేదికను ఉన్నత అధికారులకు, కలెక్టర్ కు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇక్కడ ప్రదేశంలో ఉన్న మట్టి వేరేచోటకు తరలించడంపై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పూర్తిస్థాయిలో దీనిపై విచారణ చేపట్టి లబ్ధిదారులకు తొందరలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరిగిందని సీతారామారావు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చిన్నారావు మరియు పోలవరం ప్రాజెక్టు సంబంధించిన అధికారులు హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన కలెక్టర్ శుక్లా



**అమలాపురం కలెక్టరేట్, జనవరి 30, ప్రభాతవార్త.**

జాతిపిత మహాత్మా గాంధీ 75 వర్ధంతి పురస్కరించుకుని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆవిష్కరించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రెండు నిమిషాలపాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు పక్షం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఆజాది కా అమృత్ మహోత్సవ వేడుకలను దేశమంతా ఒక పండుగలా నిర్వహించుకుంటున్న ఈ తరుణ%శీ%లో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకై ముద్రించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ వైద్యాధికారులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం కుష్టు వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్లను జిల్లా కలెక్టర్ శుక్లా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, డిఈఓ ఎన్వి రవి సాగర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గా రావు దొర ,జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారిని పద్మశ్రీ రాణి అదనపు డిఎంహెచ్వో సిహెచ్ వి భరతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించండి

### కొనసీమ జిల్లా రైల్వే సాధన సమితి కలెక్టర్ కు వినతి

**అమలాపురం కలెక్టరేట్, జనవరి 30, ప్రభాతవార్త.**

కొనసీమ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటాను వెంటనే విడుదల చేసి సహకరించాలని కోరుతూ స్థానిక కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సోమవారం స్పందన లో కలెక్టర్ కు వినతి పత్రం అందించిన సాధన సమితి సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని ఆరోపించారు మూడు నదిపాయలపై బ్రిడ్జి నిర్మాణాలు కొనసాగుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులను విడుదల చేయలేదని కుంటి సాకుతో కేంద్రం నిర్మాణ పనులు ఆపివేయడం అన్యాయమన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన 25 శాతం నిధులను విడుదల చేసి కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనులు కేంద్రం పూర్తి చేసేలా చూసి కొనసీమ ప్రజల చిరకాల కోరికను పూర్తి చేయాలని కలెక్టర్ శుక్లా కు విజ్ఞప్తి చేశారు.



## 12 ఏళ్లుగా సమర్పించే మహా గజమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అల్లవరం, జనవరి 30, ప్రభాతవార్త:**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఆలయ నిర్మాత భక్త శిఖామణి శ్రీ కొపనాతి కృష్ణమ్మకు గత 12 ఏళ్లుగా సమర్పించే మహా గజమాల కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని రాజోలు తాలూకా అగ్నికులక్షత్రియ యువజన సేవా సంఘం అధ్యక్షుడు, మహాగజమాల వ్యవస్థాపకులు చింతా మహానాగరాజు పిలుపునిచ్చారు. అల్లవరంలో సోమవారం రాష్ట్ర అగ్నికులక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ కర్రి వెంకటరామరాజు(వెంకన్న), అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘ అధ్యక్షుడు పెమ్మాడి సాయిబాబు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మహాగజమాల కార్యక్రమం గురించి పలు విషయాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకు ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ జన్మస్థలం అయిన అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం నుంచి ప్రారంభమై వై.జంక్షన్ మీదుగా జరగబోవు మహా గజమాల యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలనుంచి వస్తున్నటువంటి అన్ని అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు, పెద్దలు, భారీ సంఖ్యలో పాల్గొంటుండగా యువకులు, ప్రతీ అగ్నికులక్షత్రియులకు, భక్తులకు ఆహ్వానం తెలుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ అగ్నికులక్షత్రియ సమైఖ్య సంఘాల అధ్యక్షుడు యిల్లింగి వెంకటరమణ, గన్నవరం నియోజకవర్గ అగ్నికులక్షత్రియ సమైఖ్య సంఘాల అధ్యక్షుడు శేరు శ్రీను, రాజోలు తాలూకా అగ్నికుల క్షత్రియ సేవా సంఘ సభ్యులు, గజమాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నరసన్న ఉత్సవాలకు సర్వం సిద్ధం : ఆర్డివో

**సఖినేటిపల్లి, జనవరి 30,ప్రభాత వార్త:**

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. ఎస్.వి.బి.వసంత రాయుడు పేర్కొన్నారు.సోమవారం ఆర్డీవో వసంత రాయుడు,డీఎస్పీ రమణ, దేవాదాయ శాఖ డి సి విజయ రాజు,సహాయ కమిషనర్ వి సత్యనారాయణ, చైర్మెన్ మరియు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కలిదిండి రాజా బహదూర్,సంబంధిత డివిజన్ స్థాయి అధికారులు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కల్యాణానికి ఎక్కువగా మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన భద్రత ఏర్పాట్లు, బారికేడ్లు కట్టుదిట్టం చేయాలని ఆర్డీవో సంబంధిత అధికారులకు సూచించారు. క్యూ లైన్లను పరిశీలించి ఉచిత దర్శనం లైను, టికెట్ ద్వారా దర్శించుకునే లైన్లను భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. అదేవిధంగా ఫిబ్రవరి 1వ తేదీన రథోత్సవం సందర్భంగా రథం ప్రయాణ మార్గంలో తగు రక్షణ చర్యలు చేపట్టినట్లు డిఎస్పీ తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు వచ్చే పోలీసు, ఇతర శాఖల సిబ్బంది కోసం అంతర్వేదిలో ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు గుర్తించి వసతి కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా పది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల కోసం త్రాగునీరు, టాయిలెట్స్, అవసరమైన విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు ఆయా శాఖలు ఏర్పాటు చేసామని తెలిపారు. 5 వ తేదీన జరిగే సముద్రస్నానం సందర్భంగా



అంతర్వేది బీచ్ వద్ద మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గజ ఈతగాళ్ళు, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించే ఏర్పాట్లు చేసినట్లుఆర్డీవో వసంత రాయుడు తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ రమణ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ను ఉపయోగించాలని ఆర్టీసీ బస్సులు నేరుగా ఆలయం వద్దకు చేరుకునే విధముగా అనుమతిస్తున్నామని తెలిపారు. ప్రయివేటు వాహనాలకు అనుమతి లేదని ప్రయివేటు వాహనాలను 1.5 కిమీ దూరంలో గుర్తించిన స్థలంలో నిలిపి వేయనున్నామని తెలిపారు. ప్రతీ సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా విజయవంతంగా జరిగేలా ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 7 గురు డీఎస్పీలు,30 మంది సి ఐ లు,100 మంది ఎస్ ఐ లు,1300 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**యు.కొత్తపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త) :**

ఏప్రిల్ 5న నిర్వహించతలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జి విజ్ఞప్తి చేశారు. కాకినాడ నుండి బయలుదేరిన జాతా సోమవారం కొండవరం చేరుకుంది. అంగన్ వాడి, ఆశ వర్కర్లు, రవాణా రంగ కార్మికులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల పైబడిన వాహనాలను సేవలనుండి నిషేధించడం దారుణం అన్నారు. వాహనాన్ని నిషేధిస్తే యజమానితో పాటు ఆధారపడిన ఇతర కార్మికులు కూడా రోడ్డున పడతారన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరల కారణంగా రవాణా రంగం కుదేలైంది అన్నారు. పెంచిన రోడ్డు పన్నుల హేయమైన చర్యగా తప్పుపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి కే వి వి సత్యనారాయణ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి అప్పారెడ్డి, సిఐటియు మండల అధ్యక్షుడు కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యానం బైపాస్ జంక్షన్ ను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన పరిపాలన అధికారి మునిస్వామి



**యానం జనవరి 30, ప్రభత వార్త:**యానాం నియోజకవర్గం యానాం బైపాస్ జంక్షన్ ను పరిశీలించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి. బైపాస్ జంక్షన్లో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో పోలీస్ శాఖ, ప్రజా పనుల శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ శాఖల అధికారులతో కలిసి బైపాస్ జంక్షన్ ప్రాంతాన్ని పరిశీలించి ప్రమాదాలు నివారించడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఏఈ కె నాగరాజు, మున్సిపల్ కమిషనర్ కే రామకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ గూటం శివ గణేష్, ఎస్సై కనకారావు, విద్యుత్ శాఖ జేఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ 75వ వర్ధంతి



**యు.కొత్తపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త) :**

జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి సిహెచ్ కుసుమ మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర్య పోరాటానికి చేసిన ఘనతను వివరించారు. అలాగే స్వచ్ఛభారత్ కు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7వ డివిజన్‌లో గడపగడపకు మనప్రభుత్వం

### -పాల్గొన్న కౌడ ఛైర్‌పర్సన్, మాజీ మేయర్



**కాకినాడ సిటీ, జనవరి 30,(ప్రభాతవార్త)**

నగరంలో 7వ డివిజన్‌లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని బర్మాకాలనీ, రాజీవ్ గృహకల్ప వద్ద నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, పలువురు అధికారులు, మాజీ కార్పొరేటర్లు వీరి వెంట ఉన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మూడున్నరేళ్ళపాలనలో ప్రభుత్వం అమలుచేసిన పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కౌడ ఛైర్‌పర్సన్ చంద్రకళాదీప్తికుమార్ మాట్లాడుతూ సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పరిపాలనను ప్రజల ముంగిటకు తెచ్చిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజలకుఎలాంటి కష్టం ఉన్నా నేనున్నానంటూ భరోసాగా నిలిచే నాయకుడు ఉన్నందున ప్రజల్లో పూర్తి సంతృప్తి వ్యక్త మవుతుందన్నారు. వైఎస్సార్‌సిపి నగరాధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ పాలనలో ప్రజల ప్రతీ కష్టానికి ఒకొక్క పథకం అమలులో ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పేదల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వద్ద పనిచేసే అవకాశం దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిఈ మాధవి, ఎంహెచ్‌వో డాక్టర్ ఫృధ్వీచరణ్, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి తొంపల తాతారావు, మాజీ కార్పొరేటర్ సిగల మధు, స్థానిక నాయకులు బత్తినరాజు, నందకుమార్, దౌర్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన నెహ్రూ



**గండేపల్లి జనవరి 30 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం లో పలు కుటుంబాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల న ె ్ర ు ్ హూ వ రా మ ర్శిం చా ర ు. నీలాద్రిరావుపేట కు చెందిన కానుకోలను శ్రీను కుమారుడు ఇటీవలే గడ్డి మందు తాగి హాస్పిటల్ లో చనిపోయాడు వారి కుటుంబాన్ని తాళ్లూరు గ్రామానికి చెందిన పులప సూరయ్య భార్య గన్నమ్మ ఇటీవలే మరణించడం తో వారి కుటుంబాన్ని తాళ్లూరు గ్రామంలో కిలారి అప్పారావు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన పాస్టర్ సిద్ధా బత్తుల అబ్బులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం తో వారి కుటుంబాన్ని సూరంపాలెం గ్రామానికి చెందిన పగడాల సత్తిబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గండేపల్లి, జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పాలచర్ల సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, కురుకూరి చౌదరి, తాళ్లూరు సర్పంచ్ శీలామంతుల వీరబాబు, కొండ్రపు అప్పలరాజు, కుంచే రామకృష్ణ, , గురజాల వీరబాబు, పైణి శ్రీను, ప్రగడ రెడ్డి వీరబాబు, గోవిందు, నారాయణరావు, పగడాల చిట్టబ్బాయి, బట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్శన్న గ్రామోత్సవం



**సఖినేటిపల్లి, జనవరి 30,ప్రభాత వార్త:**

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణోత్సవాలలో భాగంగా మూడవ రోజు సోమవారం ఉదయం నుండి స్వామివారికి సుప్రభాత సేవ, ఆర్జిత అభిషేకములు, సుదర్శన హోమం జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం నాలుగు గంటలకు హంస వాహనంపై స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం6.30 గంటలకు స్వామి వారికి దూప సేవ, ధ్వజారోహణ కార్యక్రమం జరిగాయి. రాత్రి 7 గంటలకు శేష వాహనంపై స్వామి వారు ఉభయ దేవేరులతో పుర వీధుల్లో ఊరేగుతూ జగత్పాలకుడిగా భక్తులకు కనువిందు చేశారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు వీరా మల్లి బాబు,వైస్ ఎంపిపి చిన రాజా,ఆలయ ఏసీ వి సత్యనారాయణ, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కలిదిండి గోపాల రాజా బహదూర్,ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్,శ్రీనివాస,ఉత్సవ కమిటీ సభ్యులు వలవల రాంబాబు,దత్తుడు,గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**అంతర్వేదిలో నేడు...**

ఉదయం సుప్రభాత సేవ.
ఆర్జిత అభిషేకములు.
తిరువారాధన.
బాల భోగం.
సుదర్శన హోమం.
సాయంత్రం పంచముఖ ఆంజనేయ వాహనంపై గ్రామోత్సవం.
కంచుగరుడ వాహనంపై గ్రామోత్సవం.
రాత్రి 12:46 ని.లకు స్వామివారి కల్యాణం.
రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు.

## అంతర్వేది విధుల్లో 400 మంది ఉద్యోగులు..

### డిఎల్ పిఓ మల్లిఖార్జునరావు....



**అమలాపురం రూరల్ , జనవరి 30, (ప్రభాత వార్త):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ రథోత్సవ ఉత్సవాల్లో విధులు నిర్వర్తించేందుకు 406 మంది ఉద్యోగులను నియమించామని డివిజనల్ పంచాయితీ అధికారి జి మల్లిఖార్జునరావు తెలిపారు. అమలాపురం డిఎల్ పిఓ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రభాతవార్త తో మాట్లాడారు. భక్తులకు ఏ విధమైన ఆ సౌకర్యం కలగకుండా పోలీస్ శాఖను సమన్వయపరచుకుని పంచాయతీరాజ్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్వామి వారి ఆలయ సన్నిధి సమీపంలోను, తీర్థం, బీచ్ వద్ద ప్రత్యేక శానిటేషన్ తో పాటు అక్కడ ఏర్పాటు చేసే షాపుల నిర్వహణ పర్యవేక్షణ, లైసెన్సుల మంజూరు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు నిర్వహించేందుకు మొత్తం 406 మంది ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. అందులో పారిశుధ్య పనులు చేసేందుకు అమలాపురం, రామచంద్రపురం, కాకినాడ, రాజమహేంద్రవరం ప్రాంతాల నుండి 230 మంది స్వీపర్లను నియమించడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే 16 మంది ఈవోపీఆర్డీలతో పాటు పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు, బిల్లు కలెక్టర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులతో కలిపి మొత్తం 176 మంది ఉద్యోగులు కూడా ఈ ఉత్సవాల్లో విధులు నిర్వర్తిస్తారన్నారు. ఆలయ సమీపం, తీర్థం, బీచ్ రోడ్లను మూడు జోన్లుగా విభజించి, మరల జోన్లను విభాగాలుగా ఏర్పాటు చేసి అధికారులను నియమించడం జరిగిందన్నారు. అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు ప్రతీ రోజు చేయిస్తున్నామని డివిజనల్ పంచాయతీ అధికారి మల్లిఖార్జున వివరించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# స్కిన్ బ్రషింగ్‌తో ప్రయోజనం



స్కిన్ బ్రషింగ్.. చర్మం మీద పేరుకుపోయిన మృతకణాలను తొలగిస్తూ నిగారింపు తీసుకొచ్చే వాటిలో ఇది కూడా ఒక పద్ధతి. మెత్తని బ్రిసిల్స్ ఉన్న బ్రష్ లేదా స్పాంజిని ఉపయోగించి చర్మాన్ని శుభ్రపరిచే ఈ ప్రక్రియ వల్ల కేవలం సౌందర్యపరంగానే కాదు. ఆరోగ్యపరంగా కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. సరైన రక్తప్రసరణకు, మానసిక ప్రశాంతతకు.. ఇలా ఈ ప్రక్రియ వల్ల ఆరోగ ఆయనికి మేలు జరుగుతుంది. ఇంతకీ ఏంటి ఈ స్కిన్ బ్రషింగ్? దానివల్ల కలిగి ఉపయోగాలు తెలుసుకుందాం...

మెత్తని, పొడవాటి బ్రిసిల్స్ ఉన్న బ్రష్ ఉపయోగించి చర్మంపై మృదువుగా రుద్దుతూ పైపొరల్లో పేరుకుపోయిన దుమ్ము, ధూళి, మృతకణాలు.. వంటి వాటిని తొలగించే ప్రక్రియనే 'స్కిన్ బ్రషింగ్' అంటారు. అలాగ ఇదేమీ అంత కష్టమైనదీ కాదు.. ఇందుకు వేరొకరి సహాయం కూడా అవసరం లేదు. ఎవరికి వారు సులభంగా బ్రషింగ్ చేసుకోవచ్చు.



**ప్రయోజనాలివి...** స్కిన్ బ్రషింగ్ వల్ల చర్మంపై ఉండే మృతకణాలు, దుమ్ము, ధూళి.. వంటివి తొలగిపోవడమే కాదు.. రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది. వృద్ధాప్య ఛాయలు కూడా అంత తొందరగా దరి చేరవు. ఈ ప్రక్రియ వల్ల కేవలం సౌందర్యపరంగానే కాదు.. ఆరోగ్యపరంగా కూడా పలు ప్రయోజనాలున్నాయి.



- స్కిన్ బ్రషింగ్ వల్ల చర్మం మెరిసి పోవడంతోపాటు, మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రస్తుత జీవన శైలిలో ప్రతిఒక్కరికీ సమస్యగా మారుతోన్న ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి ఇది బాగా దోహదపడుతుంది.
- అలాగే ఈ ప్రక్రియ చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. కాబట్టి శరీరానికి ఇదో మంచి డీటాక్సిఫయర్ అని చెప్పుకోవచ్చు.
- లింఫాటిక్ వ్యవస్థ మీద ప్రభావం చూపి శరీరంలోని మలినాలు బయటకు పోయేలా చేస్తుంది. ఫలితంగా వ్యాధి నిరోధక శక్తి కూడా మెరుగవుతుంది.
- జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది.
- శరీరంలో ఒకేచోట కొవ్వులు పేరుకుపోకుండా కాపాడుతుంది. అలాగే బ్రషింగ్ వల్ల సెల్యులైట్ బారిన పడకుండా కూడా జాగ్రత్తపడచ్చు.

**ఎలా చేసుకోవాలి...?**....... సాధారణంగా చాలామంది పొడి చర్మం మీదే బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించి బ్రషింగ్ చేసుకుంటూ ఉంటారు. అయితే దానికి బదులు స్నానం చేసే సమయంలోనే శరీరంపై ఒకసారి నీళ్లు పోసుకున్న తర్వాత కాస్త ఆరనిచ్చి ఆ తర్వాత స్కిన్ బ్రషింగ్ చేసుకోవడం వల్ల చర్మంపై పేరుకున్న మలినాలు, మృతకణాలు.. చాలా సులభంగా తొలగిపోతాయి. అంతేకాదు.. చర్మం కూడా మృదువుగా తయారై, నిగారింపు సతరించుకుంటుంది. అయితే బ్రష్‌ని ఎప్పుడూ కూడా గుండె వైపుకి వచ్చే దివశలోనే ఉపయోగించాల్సి ఉంటుంది

**ఉదా:** కాళ్లపై చర్మాన్ని శుభ్రం చేసుకునేటప్పుడు బ్రష్ లేదా స్పాంజిని కింద నుంచి పై దిశగా అంటే గుండె వైపుగా వచ్చేలా ఉపయోగిం చాలి. అలాగే మెడ వద్ద శుభ్రం చేసుకునేటప్పుడు పై నుంచి కిందకు అంటే మెడ నుంచి ఎద భాగం వైపుగానే ఉపయోగించడం మంచిది. శరీరానికి పొడవాటి బ్రిసిల్స్ ఉన్న బ్రష్‌ని లేదంటే స్పాంజిని ఉపయోగిస్తే ముఖానికి మాత్రం చిన్న చిన్న, మెత్తని బ్రిసిల్స్ ఉన్న బ్రష్‌ని ఉపయోగించాలి. శరీరానికి ఉపయోగించిన బ్రష్ లేదా స్పాంజిని ముఖానికి వాడకూడదు. ❑

# వ్యాపారంలో రాణిస్తూనే ఎంతో మందికి ఉపాధి..



కష్టాలన్నీ ఒకేసారి దాడిచేయడం అంటే ఏంటో ఈమె జీవితాన్ని చూస్తే అర్థమవుతుంది. డిగ్రీ అయినా పూర్తికాలేదు.. నాన్న మరణించారు. వ్యాపార నష్టంతో చేతిలో చిల్లిగవ్వ మిగల్లేదు. కొత్తవ్యాపారంలోకి అడుగుపెడితే అక్కడా సవాళ్లు.. ఆపై అనారోగ్యం! మరణం అంచులదాకా వెళ్లింది. వీటన్నింటినీ చిరునవ్వుతోనే దాటింది నిధి. విజయ చిహ్నాలు, జ్ఞాపికలు, బహుమతుల వ్యాపారంలో రాణిస్తూనే ఎంతోమందికి ఉపాధినీ కల్పిస్తోన్న ఆమె గూర్చి తెలుసుకుందాం..

డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నప్పుడు నాన్న అకస్మాతుగా చనిపోయారు. ఆయన నీడలో భద్రంగా ఉన్న మాకు అప్పటి నుంచి కష్టాలు పరిచయమయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. మాది మహారాష్ట్రలోని గుడ్‌గావ్. నాన్నది కంప్యూటర్స్ వ్యాపారం. నాన్న పోయాక మాకు రావాల్సిన మొత్తం రాలేదు. ఎంతోమంది ముఖం చాటేశారు. ఇల్లు తప్ప ఏమి మిగల్లేదు. అమ్మకు ఇల్లే లోకం. తమ్ముడు చిన్నవాడు. దీంతో ఇంటి బాధ్యత తీసుకున్నా. ఏం చేయాలన్నా కనీసం డిగ్రీ ఉండాలనిపించింది. నాన్న వ్యాపారాన్ని చూసుకుంటూనే చదువు కొనసాగించా. ఈసారి నష్టంతో చిల్లిగవ్వ కూడా మిగల్లేదు. ఇక కొనసా గించలేనని అర్థమైంది.

**తాజ్‌మహల్ కావాలన్నారు.** ... నాకు ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అంటే ఆసక్తి. ఇంట్లో పనికిరాని వస్తువులతో బొమ్మలు తయారు చేసేదాన్ని. కాస్త శిక్షణ ఉంటే బాగుంటుందనుకుంటున్న తరుణంలో స్నేహితురాలు అమెరికాలో ట్రోఫీల డిజైనింగ్‌పై జరుగుతోన్న పెద్ద ప్రదర్శన గురించి చెప్పింది. అక్కడికెళితే ట్రోఫీల డిజైన్లు, వాటిని రూపొందించే సంస్థల విధానాల తెలుసుకోవచ్చు. పైగా మన దగ్గర అలాంటి పెద్ద సంస్థలేవీ లేవు. కానీ డబ్బులేవి? స్నేహితులకు పరిస్థితి చెబితే రూ. 10 లక్షలు పోగు చేసిచ్చారు. అలా 2000లో అమెరికా వెళ్లా. ట్రోఫీల తయారీ పరికరాల దగ్గర్నుంచి ఎన్నో అంశాలు తెలుసుకున్నా. శిక్షణా తీసుకున్నా. నాపై నాకు నమ్మకం వచ్చాక 2001లో ఢిల్లీలో 'పినాకిల్ రివార్డ్స్ అండ్ రికగ్నిజేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించా. మా ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సంస్థలను సంప్రదిస్తున్నప్పుడు 'పిజ్జా హట్' 'గ్లాస్ లోపల తాజ్‌మహల్ వేయగలరా' అనడిగారు. మొదటి ఆర్డరు.. వెంటనే ఒకే చెప్పేశా. ఎన్నో ప్రయోగాలు చేశాక కానీ.. వాళ్లు కోరినట్లుగా రాలేదు. దాంతో సంపాదించింది రూ. వెయ్యే అయినా ఆత్మ విశ్వాసం పెరిగిన రోజది. అందుకే ఆ మొత్తం నాకు చాలా ప్రత్యేకం ఆ రోజు నుంచి ఈ 22 ఏళ్లలో ఆ సంస్థ నుంచి ఎన్నో ఆర్డర్లు. వాళ్ల ట్రోఫీలు, జ్ఞాపికలు, సిబ్బందికి కానుకలు వంటివన్నీ నేనే డిజైన్ చేసిస్తున్నా. రెండో ఆర్డరు ఓ పెద్ద కంప్యూటర్ సంస్థది. గ్లాస్, క్రిస్టల్‌తో మొమెంటోలు చేసిచ్చా. అప్పుడూ పేరొచ్చింది. క్రమేపీ ఆర్డర్లిచ్చే సంస్థల సంఖ్య పెరిగింది. ఇప్పుడు వేలాది సంస్థలకు పర్మినెంట్ డిజైనర్‌నయ్యా.

**సవాళ్లెన్నో....** ప్రశంసలే కాదు.. సవాళ్లూ ఎన్నో ! కారణం చెప్పకుండా కొన్ని ఆర్డర్లు రద్దయ్యేవి. అతుకుల వద్ద వస్తోన్న బబుల్స్, మృదుత్వం లేకపోవడం వంటివి కారణాలని తెలిసింది. రెండేళ్ల సిబ్బందికి సరిగా జీతాలూ ఇవ్వలేకపోయా. ఎన్నో పరిశోధనలతో ఒక్కోదాన్నీ ఓపిగ్గా అధిగమించా! అయిదేళ్లకు ఆర్డర్లు పెరిగాయి. రోహిత్‌సేథ్‌తో వివాహ బంధమూ బాగుంది అంతా సవ్యంగా సాగుతోందనుకుంటే తీవ్ర కడుపునొప్పి.. గిలగిల్లాడేదాన్ని. ఆసుపత్రులెన్ని తిరిగినా ఫలితం లేదు. చివరకు బెంగళూరులో అనారోగ్య కారణాన్ని గుర్తించి, ఒక కిడ్నీ సగం తొలగించారు. అప్పుడు కానీ పదేళ్ల ప్రత్యక్ష నరకం దూరం కాలేదు. అంత అనారోగ్యం లోనూ సంస్థ మీద శ్రద్ధ తగ్గించలేదు. కాబట్టే. నెలకు 10వేలకుపైగా ఆర్డర్లు. 100 మందికి పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. వార్షికాదాయం రూ.కోటి వరకూ వస్తోంది. ఎల్‌అండ్‌టి, బాష్, వోల్వోతోపాటు 3000కు పైగా దేశ, విదేశీ సంస్థలతో పనిచేశా. ఢిల్లీ బెంగళూరుల్లోనే ఉన్న శాఖలను దేశావ్యాప్తం చేయడం నా లక్ష్యం. ❑

# వస్తువులు దొరకడం లేదా ?



ఉదయాన్నే పని హడావుడిలో ఉంటాం. సాధారణంగానే ఏదెక్కడ పెట్టామో త్వరగా గుర్తుకురాదు. దీనికితోడు ఆయనా, పిల్లలూ.. తాళాలు, పుస్తకాలు ఎక్కడో పెట్టుకొని కనిపించడం లేదంటూ గోల! ఈ తిప్పలు తప్పాలా.. ఈ చిట్కాలు పాటించేయండి.

❖ ఎక్కువగా ఎక్కడో పెట్టి వెతికేది ఏది? దీన్ని ఆలోచించండి. వాటిని ఎక్కడ పెడుతున్నా ఒకచోట నోట్ చేయడం తప్పని సరి చేసుకోండి. కొద్దిరోజులకు ఒకేచోట పెట్టడం అలవాటుగా మారుతుంది. ఇక మరచిపోలేరు. తాళాలు, చెవిదిద్దులు, కళ్లజోడు దేనికైనా ఇదే సూత్రం.

❖ ఆఫీసు నుంచి రాగానే పర్సు అలా పడేస్తారు. పిల్లలూ బ్యాగులు విసిరే యడం ,హోం వర్క్ చేశాక పుస్తకాలు వగైరా సరిగా సర్దుకోకపోవడమే ప్రధాన సమస్య. తీరా ఉదయాన్నే మనల్ని హడావుడి పెట్టేస్తారు. వస్తువులకు ఫలానా చోటని కేటాయించండి. వాటిని అక్కడే ఉంచాలని చెప్పేయండి. పుస్తకాలూ సర్దుకున్నాకే లేవాలన్న నిబంధన పెడితే సరి. కొన్నాళ్లు పర్యవేక్షిస్తే క్రమంగా వాళ్లే అనుసరిస్తారు.

❖ ఇల్లు గజిబిజిగా ఉన్నా ఇదే సమస్య! ఇల్లంతా చిందరవందరగా ఉందనుకోండి. మనసూ చిరాగ్గా ఉంటుంది. దీంతో కళ్లముందే ఉన్నా కొన్ని సార్లు కనపడవు. పని పేరుకు పోనివ్వకండి. ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉంటే పనీ సులువవుతుంది. మనసుకీ ప్రశాంతంగా ఉంటుంది. తీసిన వస్తువుని అవసరం తీరాక అదే స్థానంలో ఉంచుతుంటే పోగుపడే సమస్యా ఉండదు.

❖ గుర్తుకు రాకపోవడానికి మతిమరపే కారణమనిపిస్తే.. వస్తువును ఒకచోట పెట్టాక కళ్లు మూసుకొని అక్కడ పెడుతున్నట్లుగా ఊహించుకోండి. రోజులో రెండు మూడుసార్లు అలాచేస్తే గుర్తుండిపోతుందట. దీన్ని విజువలైజేషన్ థెరపీ అంటారట. ముఖ్యమైనవి, తరచూ అవసరమైన వాటి విషయంలో ఇలా ప్రయత్నిస్తే సరి. ❑

# తినాలి... సన్నగా మారాలి

ఇష్టమైన ఆహారం కనిపిస్తే.. తినేవరకూ మనసు అదుపులో ఉండదు కొన్నిసార్లు. కానీ ప్రతిసారీ అదుపు తప్పి తింటుంటే మాత్రం కెలోరీలు ఒంట్లో కొండలా పేరుకుపోతాయి. ఇలా కాకుండా.. తీసుకునే ఆహారాన్ని అని పోషకాలూ అందేలా పద్ధతుల్లో తీసుకోగలిగితే.. బరువు అదుపులో ఉంటుందంటారు పోషకాహార నిపుణులు.

- తినే తిండి ఏదో ఒకటిలే అనుకోవద్దు. దానికీ సరైన ప్రణాళిక అవసరం. ఉదయాన్నే.. మాంసకృత్తులు ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోండి. దీంతో చాలా సేపు కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఎక్కువ శక్తినీ ఇస్తుంది. శరీరంలో అదనపు ఇన్సులిన్ సమస్య కూడా తలెత్తదు. గుడ్డులోని తెల్లసొన, మొలకలతో చేసిన టిఫిన్‌లూ, చీజ్, పాలు, ఓట్స్ వంటివన్నీ ఈ తరహావే. ఇవి జీవక్రియల్ని చురుగ్గా ఉంచే పిండిపదార్థాలను శరీరంలో విడుదల చేస్తాయి. ఫలితంగా బరువు అదుపుతప్పే సమస్య ఉండదు.



- గుప్పెడు బాదం గింజల్ని నానబెట్టి తినడం కష్టంగా ఉంటే.. వాటిని మెత్తగా చేసి ఏ ఇడ్లీ చట్నీలోనో కలిపేయండి. పొద్దున్నే నూనె ఆహారానికి బదులు.. ఆవిరి మీద ఉడికించినవి తినండి. మల్టీగ్రెయిన్స్‌తో చేసిన ఇడ్లీలూ, వడలూ వంటివి ప్రయత్నించండి. ఇవి నిదానంగా జీర్ణమై ఏదో ఒకటి తినాలనే తపనకు అడ్డుకట్ట వేస్తాయి. వారంలో సోయా, సెనగలూ ఉండేలా చూసుకోండి. ఇవి ఫోలిక్ యాసిడ్‌తో పాటు.. శరీరానికి కావలసినంత ప్రొటీన్, క్యాల్షియంలను అందిస్తాయి. మొక్కజొన్న, మొలకల చాట్ వంటివి.. స్నాక్స్‌గా మేలు.
- రాత్రి భోజనం ఎంత తేలిగ్గా ఉంటే అంత మంచిది. మసాలాలు లేని ఆహారం తినాలి. రాత్రుళ్లు మాంసాహారానికి దూరంగా ఉండండి. మరీ తినాలని అనుకుంటే గ్రిల్డ్ చికెన్ లేదా సూప్‌లని ప్రయత్నించండి.
- ఘనాహారం బదులు ద్రవరూపంలో ఉండే ఆహారం ఎంచుకుంటే బరువు సమస్య ఉండదు. సూపులూ, చక్కెరలు లేని పండ్ల రసాలూ వంటివి పిండి పదార్థాలను అదుపులో ఉంచి..బరువు పెరగకుండా చేస్తాయి. ఇందుకు సంబంధించిన ఆహార విధానాలని కచ్చితంగా పోషకాహార నిపుణుల సలహా మేరకు తీసుకుంటే మంచిది.

❑

# పర్యావరణంపై పిల్లలకు..

చిన్నారులకు పర్యావరణ కాలుష్యానికి గల కారణాలను అవగాహన కలగించాలి. మనం రోజూ వినియోగించే వాటిని రీ సైకిల్ ద్వారా ఎలా పునర్వినియోగించుకోవచ్చో నేర్పాలి. ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ వారినీ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేయాలి.

బొమ్మలు కావాలని అడిగినప్పుడు పాతవాటినేం చేశారో చూడాలి. అవి పనిచేయడం లేదంటే తిరిగి వాటిని బాగుచేయడం నేర్పాలి. వాటితో బోర్ కొట్టిందంటే మరొకరికిద్దామని ఒప్పించాలి. వాటన్నింటినీ చక్కగా ప్యాక్ చేసి పేద పిల్లలకు కానుకగా ఇవ్వడం అలవాటు చేయాలి. అందులో ఉండే సంతోషమెలా ఉంటుందో చిన్నారులకు బోధపడుతుంది. అలాగే కొత్తబొమ్మల ఎంపికలో చెక్కని ఎంచుకునేలా ప్రోత్సహించాలి. ప్లాస్టిక్, మెటల్ వంటివి త్వరగా భూమిలో కలవవు అనేది వారికి అగాహన కలిగించాలి.



**క్రాఫ్టతో...** క్రాఫ్ట్ వర్క్ నేర్పిస్తే వారిలోని సృజనాత్మకత బయటకొస్తుంది. పాత అట్టపెట్టెలతో బొమ్మలు తయారు చేయడం, పనికి రాని వస్తువులతో గృహోపకరణాలు చేసి వరి గది గోడకు తగిలించడం వంటివి చేయించాలి. ఇవన్నీ పిల్లల్లో రీసైకిల్ పద్ధతిని అలవడేలా చేస్తాయి. పాత అట్టలపై రంగులేసి అందమైన పెయింటింగ్స్‌గా మలిస్తే ఎలా ఉంటుందో చేసి చూపిస్తే చిన్నారులూ దాన్ని అనుసరిస్తారు.

**నీటిని...** శరీరానికి తగినంత మంచి నీటిని ఎలా తీసుకోవాలో చెప్పడంతోపాటు నీటిని వృథా చేయకూడదనేది నేర్పాలి. స్నానాలగది, వాష్‌బేసిన్ వద్ద అనవసరంగా నీటిని వృథా చేయకుండా మెలకువలు నేర్పాలి. పెద్దవాళ్లు ఇదే విధానాలను పాటిస్తే, పిల్లలూ వాటిని అనుసరించడానికి అవకాశం ఉంటుంది. వాతావరణ కాలుష్యం పర్యావరణంపై ఎటువంటి ప్రభావం చూపుతుందో తెలియజేయాలి. అలా జరగకుండా ఉండాలంటే మనవంతు కృషి చేయాలని చెప్పాలి. వాతావరణంలో మార్పులు మన మనుగడకు ఎంత ప్రమాదమో చెబుతూ.. వాటి గురించి అవగాహన కలిగించే పుస్తకాలను చదివి వినిపించాలి.

**రీ సైకిల్‌తో...** బొమ్మలేకాదు, దుస్తులనూ రీసైకిల్ చేయడమెలాగో చెప్పాలి. పాత దుస్తులను కొత్తవాటిగా మార్చుకోవడంతోపాటు బిగుతైనవి పేద పిల్లలకు అందించేలా చేయాలి. వంటింటి వ్యర్థాలను పడేయకుండా మొక్కలకు ఎరువుగా ఎలా మారుతుందో చెప్పి, తయారీలో వారినీ భాగస్వాములను చేయాలి. కొన్ని మొక్కలను వారికి దత్తత ఇచ్చి పెంచే బాధ్యత నివ్వాలి. పర్యావరణానికి పచ్చదనం ఎలా దోహదపడుతుందో చెబితే చాలు, వారిలో మొక్కల పెంపకంపై అవగాహన దానందటదే వస్తుంది. ❑

# మునగాకు రసం



**కావాల్సినవి :** మునగాకు - 50 గ్రా, నీళ్లు-100, ఎమ్.ఎల్, చింతపండు- నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు - రెండు, చారుపొడి - చెంచా, టమాటా- ఒకటి, పంచదార-కొద్దిగా, ఉప్పు-రుచికి తగినంత, తాలింపు కోసం, ఆవాలు, మెంతులు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు.

**తయారీ :** మునగాకుని శుభ్రంచేసి కచ్చాపచ్చాగా దంచి మరుగుతున్న నీటిలో వేసుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత వడకట్టుకోవాలి. ఒక పాత్రలో 100 ఎమ్.ఎల్ నీటిని మరిగించుకుని అందులో చింతపండు, వెల్లుల్లి, పంచదార, ఉప్పు, చారుపొడి, సన్నగా తరిగిన టమాటా ముక్కలు వేసి మరిగించుకోవాలి. ఆవాలు జీలకర్రతో తాలింపు వేసుకుని అందులో చింతపండు రసం, మునగాళ్లరసం వేసి రెండు నిమిషాల తర్వాత దింపుకోవాలి. ❑

## చెలి చిట్కా

వెన్న కరిగించే టప్పుడు అందులో కళ్లుప్పు రెండు పలుకులు వేయండి.. నెయ్యి పూసల్లా మృదువుగా వస్తుంది.



# స్వామి విరజానంద



ఆధ్యాత్మికం

ప్రపంచంలోని మహామహులు ఎవరికీ తెలియకుండానే గతించారు. ఉత్తమోత్తములు ఎప్పుడూ తమ జ్ఞానం చేత పేరు ప్రతిష్ఠలను పొందాలని ఆశించరు, అని అంటారు స్వామి వివేకానంద. 'ఫుట 71-లేవండి, మేల్కొనండి-02) నిజమే ఒక్కొక్కసారి శిష్యులు ప్రపంచ ప్రఖ్యాతి చెందుతారు కానీ వారిని అంతటి వారిగా తీర్చిదిద్దిన వారి గురువులు వెలుగులోకి రారు. విరజానందస్వామి అలాంటి ఒక గురువే. ఆర్య సమాజాన్ని స్థాపించి పేరుపొందిన స్వామి దయానంద సరస్వతికి జ్ఞాన భిక్ష పెట్టిన గురువు ఆయన విరజానంద స్వామి క్రీ.శ.1778 సంవత్సరములో పంజాబులోని గంగాపూర్‌లో బ్రాహ్మణ వంశంలో జన్మించారు. వారి అసలు పేరు ఎవరికీ తెలీదుగాని ఆయన్ను విరజానందుడని దండీజీ అని పిలిచే వారు. 'ఐదేండ్ల చిరుప్రాయంలో మశూచి వ్యాధి సోకి విరజానందుడు అంధుడయ్యాడు. భౌతికదృష్టిని కోల్పోయిన ఆయన అత్యంత కృషి చేసి జ్ఞాన నేత్రాన్ని పొందాడు. వేదాధ్యయనము, వ్యాకరణములో ప్రావీణ్యత సంపాదించి పండితులతో చర్చించేవాడు భారతదేశ పతనానికి కారణము ఆర్ష గ్రంథాలకు దూరం కావటం, మానవ రచిత గ్రంథాలను అంటి పెట్టుకోవటమని ఆయన విశ్వాసము. దోష పూర్ణ గ్రంథాలను నిశితంగా పరిశీలించి ఖండించాడు. ఆయన గొప్పతనాన్ని గూర్చివిని ఎవరైనా వారిని ఊరకే దర్శించటానికి వస్తే వారు తలుపువేసు కొనేవారు. జిజ్ఞాసతో వచ్చేవారికే ఆయన ఆశ్రమంలో ప్రవేశముండేది. దయానందుని మేధాశక్తిని గ్రహించి, ఆయన్ను శిష్యునిగా చేసికొని జ్ఞాన బోధ చేశారు. గురుదక్షిణ ఏమీ సమర్పించాలన్న దయానందునితో, దయానందా! జీవించినంతకాలం భారతదేశమున ఆర్షగ్రంథ ప్రచారము చేయుచు, వైదిక ధర్మ విస్తరణ కొరకు ప్రాణములనైనా ఇస్తానని ప్రతిజ్ఞ చెయ్యి. అదే గురుదక్షిణ, అన్నాడు విరజానందస్వామి దయానందుడు అలాగే చేశాడు. విరజానందుడు తన తొంభైవ ఏట క్రీ.శ.1868లో తన తనువు చాలించారు.

- రాచమడుగు శ్రీనివాసులు

# మహిళలకు పెట్టుబడుల సామర్థ్యం..

సంపాదిం చడం సరే.. మరి సరైన పద్ధతిలో పెట్టుబడులు పెట్టే సామర్థ్యం మహిళలకు ఉంటోందా? దీనికి సమాధానం కోసం 'డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ విన్‌వెస్టర్, యూగవ్ (పరిశోధన సంస్థ)' సంయుక్తంగా ఒక అధ్యయనం చేశాయి. అందులో తేలిన వాస్తవాలివి..

- సంపాదించే మహిళల్లో 44 శాతం మంది మాత్రమే పెట్టుబడుల విషయంలో సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారట. అదే మగవాళ్లైతే.. 65 శాతం మంది ఎవరి జోక్యం లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు.
- ఆర్థిక నిర్ణయాల్లో 67 శాతం మంది కచ్చితంగా భర్త అనుమతి తీసుకుంటున్నారు. మరి మగవాళ్లు కూడా ఇంట్లో ఆడవాళ్ల అభిప్రాయం తీసుకుంటారా అంటే.. 40 శాతం మందే ఇంట్లో చెబుతారట.
- ఇక తండ్రి నిర్ణయాన్ని అనుసరించే విషయానికొస్తే.. మగవాళ్లే ఎక్కువగా తండ్రి నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఆడవాళ్లు భర్త తర్వాతే తండ్రి అనుకుంటున్నారట.
- ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ఆడపిల్లలని పెంచేటప్పుడే, స్వతంత్రంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలని అంటున్నారు. ఆర్థిక నిపుణురాలు అధితికొఠారీ దేశాయ్. ఈ సర్వేలో మరో ఆసక్తికర కోణమూ ఉంది. సొంతంగా పట్టుబడులు పెడుతున్న మహిళల్లో అధికశాతం ఆర్థిక నిపుణుల సలహాలతోనే ముందడుగు వేస్తున్నారు.

5. పిల్లల చదువులు పదవీ విరమణ తర్వాత సౌకర్యవంతమైన జీవితం కోసం ఆడవాళ్లు ఎక్కువ దృష్టి పెడుతున్నారు. కొవిడ్ తర్వాత ఆర్థిక నిర్ణయాల్లో స్వతంత్రంగా ఉండాలని కోరుకొనే మహిళల సంఖ్య పెరిగిందట. ❑



# ప్రభుత్వ బడుల్లో సంస్కరణలు

## మాతృభాషతోపాటు ఆంగ్లంలో ప్రావీణ్యం: 1092 పాఠశాలలకు సీబీఎస్ఈ సిలబస్: సీఎం జగన్

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చారిత్రాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిన ఘనత ఏపీ ప్రభుత్వానిదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. ఉన్నత సామాజికవర్గాలకు సంపన్న వర్గాలు చదివే పాఠశాలల్లో సైతం లేని అత్యాధునిక వసతులు ఈ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. 8వ తరగతి నుంచి టా ్యబ్‌లు అందిస్తున్నామన్నారు. అతి చిన్న వయస్సు నుంచి పిల్లలు మాతృభాషతో పాటుగా ఆంగ్లంలో ప్రావీణ్యం సాధించే విధంగా పాఠ్యంశాలు రూపొందించామన్నారు. పూర్వ ప్రాథమిక విద్యాస్థాయిలోనే ఆంగ్లబోధన ఉంటుందని, తెలుగులో మంచి ప్రావీణ్యతను కలిగించే దిశలో పాఠ్య ప్రణాళిక ఉంటుందన్నారు. ప్రతి పేదకుటుంబంలోని పిల్లలు అత్యాధునీక విద్యను చదవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పూర్వ ప్రాథమిక విద్యనుంచి దిగువ స్ధాయి ఆదాయవర్గాల వారి పిల్లలు ఇంగ్ల్లీషు మాధ్యమంలో చదివే అవకాశం కల్పించామన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటుగా, పేద విద్యార్థులు సృజనాత్మక, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాణించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యాలయం నుంచే చిన్నారులు నేటి సామాజిక పరిస్ధితులకు అనుగుణంగా విజ్ఞానాన్ని కలిగించే దిశలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు. ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ద తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు. ఇంగ్లీషు ఉచ్చారణ, భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామన్ని, వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థులతో మూడు ఇంగ్లీషు పదాలపై అర్ధవంతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ పదాల ఉచ్ఛరణతో పాటుగా విద్యార్థులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో, ఉపయోగించకూడదో తెలపాలన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, మంచి మధ్యాహ్న భోజనం, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి అంశంపై ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల, విద్యాకమిటీల పర్యవేక్షణ ఉండాలన్నారు. మనింట్లో మరుగుదొడ్డు ఎలా మంచిగా ఉండాలనుకుంటామో పాఠశాలల్లో టాయిలెట్స్ సరిగ్గా ఉండాలన్నారు. ఆ దిశలో పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు



అవగాహన కల్పించాలన్నారు, స్వచ్ఛ, పరిశుభ్రతపై విద్యార్థికి అవగాహన అవసరమన్నారు. గోరుముద్ద( మద్యాహ్న భోజనం) కార్యక్రమంపై ఉపాధ్యాయులు, కమిటీలు పూర్తి శ్రద్ద పెట్టాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం లభిస్తోంది లేనిది గమనించాలన్నారు. ఈ విషయంలో మంచి ఫీడ్ బ్యాక్ ఉండాలన్నారు. విద్యార్థులు, వారి తల్లులు భోజనం నాణ్యతపై ఇచ్చే సూచనలను, ఫిర్యాదులను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇప్పుడు గోరుముద్దతో పాటు వారానికి మూడు సార్లు రాగి మాల్ట్ అందిస్తామన్నారు. లెర్న్ టు లెర్న్ కాన్సెప్ట్‌ను పాఠ్యప్రణాళికలో చేరాలనా న్నరు. ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా విద్యార్థులు నేర్చుకోవాలనా న్నరు, వారు మరల ఇతరులకు నేర్పించాలన్నాంపేదరిక ం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆర్థిక కారణాల వలనే ఉన్నత విద్యను అందుకోలేక పోయాననే మాట ఏ విద్యార్థి నోట రాకూడదన్నారు. 2,05,071 మంది విద్యార్థులు నూతన విద్యావిధానాన్ని అనుసరించి సమీపం ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విదా ్యర్థుల్లో విలీనం అయ్యారన్నారు. రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు, శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళు ళ్ళు, ఫౌండేషన్ స్కూళ్ళు, పౌ ండేషనల్ ప్లస్ స్కూళ్ళు, హైస్కూళ్ళు, హైస్కూళ్ళు ప్లస్ తదితర పాఠశాలలపై సీఎం జగన్‌విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో మూడు దశలుగా అమలు చేస్తామన్నారు. ఇందుకు 2021-22, 2022-23, 2023-24 విద్యాసంవత్స రాలను ప్రామాణికంగా తీసుకుని పూర్తి స్ధాయిలో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తామన్నారు. మొత్తంగా నూతన విద్యావిధానంలో విద్యాసంస్థల విలీనం ప్రక్రియలో 9.5ల మంది విద్యార్థులకు నూతన విద్యావిధాన ప్రయోజనం నడుస్తున్న విద్యాసంవత్స రంలోనే అందుబాటులోకి వచ్చిందన్నారు. రానున్న విద్యా స ంవత్స రంలో నూతన విద్యావిధానం అమలు చేయడానికి అవసరమైన చోట్ల అదనపు గదుల నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టాలనా న్నరు. దీనికి సంబంధించిన కార్యచరణ పూర్తి చేసి వెంటనే పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం ప్రక్రియ పూర్తయ్యే నాటికి అవసరమైన టీచర్ల సంఖ్యను కుడా గుర్తించాలన్నారు. 1092 పాఠశాలలకు గత విద్యాసంవత్స రంలో సీబీఎస్ఈ అఫిలియేషన్ లభించినట్లు అధికారిక సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు. అంతరా ్జతీయంగా 24వేల స్కూళ్ళకు మాత్రమే సీబీఎస్ఈ అఫిలియేషన్ ఉందన్నారు. అయితే మన రాష్ట్రంలో పూర్తి స్ధాయిలో సీబీఎస్ఈ అఫిలియేషన్‌కు చర్యలు తీసుకుంటామన్నారు. ఒక దేశంలో ఒక ఏడాది, అది కుడా మన రాష్ట్రంలో 1092 పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ ఇవ్వడం ఒక చరిత్రాత్మకంశంగా సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. టీచర్లుకు శిక్షణ ఇస్తున్న డైట్ సంస్ధల సమర్ధత పెంచాలన్నారు. బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు. ఈ సంస్ధలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు విద్యాసంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అవసరమన్నారు. వారు ఇచ్చే ప్రతి సలహా. సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు, వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్ళాలన్నారు. స్కూళ్లో సదుపాయాలపై ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు. ప్రతి స్కూళ్లో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.

# శరవేగంగా టవర్‌క్లాక్ ఆర్ఓబి నిర్మాణం

### మార్చికి రాకపోకలు ప్రారంభించేలా చర్యలు

### ఫిబ్రవరిలో స్టీల్, సిమెంట్ గడ్డర్ల లాంచింగ్

### వెహికల్ అండర్‌పాస్ పనులు వేగవంతం

### బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో రైల్వే ఓవర్‌బ్రిడ్జి ( ఆర్‌ఓబి) పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మార్చి నాటికి రెండు వైపులా బ్రిడ్జి పనులు పూర్తి చేసి వాహన రాకపోకలకు అనుమతి ఇచ్చేలా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆర్‌ఓబితోపాటు వెహికల్ అండర్ పాస్ పనులను అధికారులు, ఎస్‌ఆర్‌సి ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ముందుగా బ్రిడ్జి కింది భాగంలో జరుగుతున్న పనులను చూశారు. వెహికల్ అండర్ పాస్ నిర్మాణం త్వరలో రాకపోకలు ఎలా ఉంటాయో పరిశీలించారు. ఇప్పటికే బ్రిడ్జికి ఒకవైపు సర్వీస్ రోడ్డు పనులు జరిగాయని, మరోవైపు (శాంతి థియేటర్ వైపు కూడా పనులు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎస్‌ఆర్‌సి ప్రతినిధి అవినాష్‌కు సూచించారు. భూసేకరణ, పరిహారంకు సంబంధించి ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, దుకాణాల యజమానులతో మాట్లాడారు. వీరంతా ఎంత త్వరగా సహకరిస్తారో అంతే త్వరగా పనులు పూర్తఅవుతాయని సూచించారు. ప్రతి ఒక్కరికీ పరిహారం అందుతుందని భరోసా ఇచ్చారు. ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే దుకాణాదారులకు కూడా మేలు



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, తదితరులు

జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా దుకాణాల ముందు పార్కింగ్‌కు స్థలం వదులు కోవాలని సూచించారు. ఆ తర్వాత బ్రిడ్జిపైకి వెళ్లి పనులు పరిశీలించారు. టేప్‌తో బ్రిడ్జి కొలతలు తీయించారు. గడ్డర్ల లాంచింగ్‌కు అనుమతులు, పనులు ఎప్పుడు ప్రారంభిస్తారన్న వివరాలపై ఆరాతీశారు. రెండు బ్రిడ్జిలకు మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేసి ప్రాంతాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరగా బ్రిడ్జితోపాటు రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ఏడాది మార్చి ఆఖరికి బ్రిడ్జిని ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. వారం అటో, ఇటో బ్రిడ్జి పనులు అయిపోతాయని అధికారులు, కాంట్రాక్టర్ చెబుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి 13 నుంచి 15వ తేదిలోపు స్టీల్, సిమెట్ గడ్డర్ల లాంచింగ్ జరుగుతుందన్నారు. గతంలో ఎక్కడా ఇంత పెద్ద బ్రిడ్జిని ఇంత వేగంగా పూర్తి చేస్తున్న పరిస్థితి లేదని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు, కాంట్రాక్టర్లు రాత్రి పగలు కష్టపడి పనులు పూర్తి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఉన్న బ్రిడ్జి మొత్తం వెడల్పు 7.5 మీటర్లు ఉంటే ప్రస్తుతం ఒకవైపు బ్రిడ్జి వెడల్పు మాత్రమే 9.5 మీటర్లు ఉందని చెప్పారు. వెహికల్ అండర్ పాస్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయన్నారు. సాధ్యమైనంత త్వరగా రహదారిని అందుబాటులోకి తేవాలన్న ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం ల్యాండ్ అక్విజేషన్‌కు పరిహారం అందిస్తామన్నారు. అందరూ సహకరిస్తే ఇంకా త్వరగా పనులు పూర్తవుతాయని తెలిపారు. నిత్యం పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు, కాంట్రాక్ట్ ప్రతినిధులను అభినందించారు. ఎమ్మెల్యే అనంత వెంట 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు.

# ప్రజల బాధలు చూస్తే కన్నీళ్లొచ్చాయి..

### భారత్ జోడోయాత్ర

### ముగింపు సభలో రాహుల్

**శ్రీనగర్, జనవరి 30:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగిసింది. గడ్డకట్టే చలి వాతావరణంలో భారత్ జోడో యాత్ర ముగింపు సభను శ్రీనగర్‌లో నిర్వహించారు. ఓవైపు మంచు కురుస్తున్నా లెక్క చేయకుండా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ముగింపు సభ సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ..పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సహకారంచూసి తనకు కళ్లవెంట నీళ్లు వచ్చాయన్నారు. ఒకదశలో యాత్ర పూర్తి చేయగలనా అని అనుమానించానన్నారు. చలిని లెక్కచేయకుండా ప్రజలు సభకు హాజరవడం చూస్తే తనకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. ప్రజల సహకారం లేకుండా ఏ పనీ సాకారం కాదు, పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు, మహిళలు తమ బాధలు నాతో పంచుకున్నారు. ఈ పాదయాత్ర నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. ప్రజల దీనస్థితి చూసి టీషర్టుతోనే యాత్ర చేయాలని నిర్ణయించుకున్నాను. యాత్రలో భాగంగా ఓ రోజు నలుగురు చిన్నారులు నా వద్దకు వచ్చారు. వారు యాచకులు. వారి ఒంటిపై దుస్తులు కూడా లేవు. వారు చలిలో వణికిపోతున్నారు. నాకు తెలిసి వారికి తగిన ఆహారం కూడా ఉండి ఉండదు. వారు జాకెట్స్, స్వెట్టర్లు వేసుకోలేదు. అప్పుడే అనుకున్నా నేను కూడా వేసుకోకూడద్ను అని రాహుల్ వెల్లడించారు.

భారత్ జోడో యాత్రకు తాను ఊహించినదానికన్నా అనూహ్య స్పందన లభించిందని రాహుల్ అన్నారు. ఈ యాత్ర తనకెన్నో పాఠాలు నేర్పిందన్నారు. కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఈ సందర్భంగా రాహుల్ హామీ ఇచ్చారు. కాశ్మీర్ ప్రజలకు దేశమంతా అండగా ఉంటుందన్నారు. ఈ ముగింపు సభలో ప్రియాంకా గాంధీ, మల్లికార్జునఖర్గేతోపాటు కాశ్మీరీ అగ్రనేతలు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర దేశవ్యాప్తంగా 145 రోజులపాటు సాగింది. తమిళనాడు నుంచి కాశ్మీర్ వరకు ఈ యాత్రను కొనసాగించారు. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో రాహుల్ ఈ యాత్రను



ప్రారంభించారు. దాదాపు ఐదు నెలలపాటు నాలుగు వేల కిలోమీటర్లమేర ఈ యాత్ర సాగింది. ఈ యాత్ర ద్వారా 12 రాష్ట్రాల ప్రజల్ని రాహుల్ ప్రత్యక్షంగా కలుసుకున్నారు. చివరగా జనవరి 30న శ్రీనగర్‌లో ముగింపు సభను నిర్వహించారు.

### భారీగా మంచు కురుస్తుండగా...

కాశ్మీర్‌లో సోమవారం రికార్డుస్థాయిలో మంచు కురిసింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే రికార్డని అధికారులు చెబుతున్నారు. హిమపాతం ఎక్కువ ఉండడంతో పలు విమానాలు రద్దయ్యాయి. మంచు పేరుకుపోవడంలో శ్రీనగర్-జమ్మూ జాతీయ రహదారిని అధికారులు మూసేశారు. మంచు ఎక్కువగా కురుస్తుండడంతో ముగింపు సభ ఎలా నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు ఓ దశలో ఆందోళన చెందారు.

### సోదరి ప్రియాంకతో సరదాగా...

ముగింపు సభ సందర్భంగా రాహుల్ తన సోదరి ప్రియాంకతో కాసేపు సరదాగా గడిపారు. ఆమెతో మంచుతో ఆటలాడుతూ సందడి చేశారు. స్నో బాల్స్ తీసుకొని ఆమె తలపై వేశారు. ప్రియాంక కూడా తన సోదరుడి చేతులు వెనక్కి లాగి పట్టుకొని తలపై మంచు ముద్దలు వేసి ఆటపట్టించారు. ఆ తర్వాత ఇద్దరూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. రాహుల్ తన పక్కనున్న మరికొందరిపైనా స్నోబాల్స్ వేసి సరదా చేశారు. అందమైన ఉదయం అంటూ ఇందుకు సంబంధించిన దృశ్యాలను రాహుల్ ట్వీట్ చేశారు. దాంతో, అవి వైరల్ అయ్యాయి.



# గవర్నర్ వ్యవస్థపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి

### ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేశవరావు, నామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** గవర్నర్ వ్యవస్థపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, కేరళతో సహా.... ప్రతిపక్ష పార్టీలు ఉన్న అనేక రాష్ట్రాల్లో... గవర్నర్ వ్యవస్థ గురించి ఇబ్బందులు ఉన్నాయని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు పేర్కొన్నారు. లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నేత నామానాగేశ్వరరావుతో కలిసి సోమవారంనాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. సమాఖ్య వ్యవస్థ, ఫెడరలిజం గురించి చర్చ జరగాలని కేశవరావు చెప్పారు. అసెంబ్లీని నిరవధిక వాయిదా వేయనుందన, గవర్నర్ ప్రసంగం అవసరం లేదని కేశరావు వెల్లడించారు. అసెంబ్లీలో ప్రసంగం గురించి గవర్నర్‌కు అభ్యంతరాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో కూర్చుని మాట్లాడాలని సూచించారు. రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణపై నిర్ణయం తీసుకున్నాక వెల్లడిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేశవరావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కోసం కోర్టు సహాయం కోరాల్సి వస్తుందని, ఇలాంటి పరిస్థితి ఎప్పుడు ఎదురు కాలేదని పేర్కొన్నారు. బడ్జెట్‌కు ఆమోదం తెలపకుండా గవర్నర్ వ్యవహరిస్తున్నాని వ్యాఖ్యానించారు.

**దేశ సమస్యలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి**

కేంద్రం రైతుల పంటల మద్దతు ధర రెట్టిపు చేయలేదని లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు ఆరోపించారు. నిరుద్యోగ అంశంపైనా చర్చ జరగాలని అఃల పక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. దేశ సమస్యలపై చర్చ జరపాలని డిమాండ్ చేశామని వివరించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర సమస్యలు లేవనెత్తుతామని నాగేశ్వరరావు వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అన్ని ప్రధాన అంశాలను పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, తెలంగాణపై కుట్రలను పెద్ద ఎత్తున ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. బిల్లుల ఆమోదం మీద మాత్రమే కాదని దేశ సమస్యలపై దృష్టి పెట్టాలని కేంద్రానికి చెప్పామని తెలిపారు.

# సిమెంట్ పరిశ్రమలో ప్రమాదం

### ఇద్దరు మృతి.. మరొకరికి గాయాలు

**మట్టంపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:** సూర్యపేట జిల్లా మట్టంపల్లి మండలకేంద్రంలోని స్థానిక గ్రేగోల్డ్ సిమెంట్ పరి శ్రమలో సోమవారం జరిగిన ప్రమా దంలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి గాయాలయ్యాయి. పరిశ్రమలోని కిలన్ వద్ద బ్యాక్‌ఫైర్ కావడంతో ప్రమాదం జరిగింది. మట్టంపల్లికి చెందిన మునగపాటి సైదులు (46), పట్టేటి సాయి(23) మృతి చెందగా మల్లెబోయినసైదు లుకు గాయాలు కావడంతో వైద్యం అందిస్తున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు పరిశ్రమలో మృతి చెందటంతో స్థా నికులు, బంధువులు పరిశ్రమ గేట్ వద్ద ధర్నా చేపట్టారు. యాజమాన్యం బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇవ వ్వడంతో ధర్నావిరమించారు. కాగా గత మూడు నెలలక్రితం ఒక కార్మికుడు పరిశ్రమలో మృతి చెందటం, సోమవారం ఇద్దరు కార్మికులు మృతి చెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మట్టంపల్లి ఎస్ఐ ఇరుగు రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పెన్షనర్లకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్‌కు అనుమతివ్వాలి

### తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్లకు ఈహెచ్ఎస్ స్కీమ్‌లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ జరిగేలా అనుమతించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని సంఘం సెక్రటరీ జనరల్ దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినట్టు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు బీఆర్‌మోహన్, శ్రీపాద సోమయ్య, గోపాల్‌రెడ్డి, సురేష్, తిరువరంగం ప్రభాకర్, నాగయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అదానీ అప్పుల మాఫీ జనాన్ని దివాలా తీయించడమే

### మోసాన్ని విజిలెన్స్‌తో విచారణ జరిపించాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఆదాని అప్పులు మాఫీ చేయడం ప్రజలను దివాలా



మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

తీయడమేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఆదాని ఆస్తు పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం దివాలా పేరుతో లక్షల రూపాయలు దివాలా తీసినట్లు కథనాలు సృష్టిస్తూ అతి తెలివిగా లక్షల కోట్లు ఆదాని అప్పులను మాఫీ చేసి, బ్యాంకులు, దేశ ప్రజలను నష్టాలకు గురిచేయాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం దివాలా పేరుతో కార్పోరేట్ సంస్థలకు లాభాలను, ప్రజలకు నష్టాలను పంచుతూ మోసం చేస్తుందన్నారు. దివాలా అనేది బోగస్ మోసమని, దీనిపై విజిలెన్స్ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం దివాలా పేరుతో కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ ప్రజలను నష్టపరిస్తే సహించబోమని హెచ్చరించారు. ఒక్క ఆదాని అప్పుటు మాఫీ చేస్తే అదే అదునుగా తీసుకుని మిగతా వారు సైతం దివాలా తీస్తారన్నారు. దివాలాకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర నాయకులు ఎడల వనేష్, బోయిని అశోక్, జేరిపోతుల జనార్దన్, బెక్కంటి సం పత్, కనుకుంట్ల శంకర్, అయిలేని సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి వరకు తెలంగాణ ఉపాధ్యాయుల బదలీల దరఖాస్తు గడువు

### నేటి నుంచి వెరిఫికేషన్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీ లకు దరఖాస్తుల ప్రక్రియ మరో రెండు రోజులపాటు కొనసాగిస్తూ విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. విద్యా శాఖ ప్రకటించిన బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో భాగంగా బదలీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ సోమవారంతో ముగుస్తుంది. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుం టున్న నేపథ్యంలో సర్వర్‌లో సమస్యలు తలెత్తడంతో దరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజుల సమయం ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంతో రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి బదలీలకు సంబంధించి దరఖాస్తులను ఫిబ్రవరి 1 వరకు స్వీకరించాలని విద్యా శాఖ నిర్ణయించింది. అయితే నేటి నుంచి కొనసాగాల్సిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ యధావిధిగా కొనసాగుతుందని విద్యా శాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 2తో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ముగియ నుంది. సోమవారం సాయంత్రం వరకు 50,123 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. అయితే మరో రెండురోజులపాటు దరఖాస్తులకు అవకాశం కల్పించిన నేపథ్యంలో మరో 20వేల వరకు దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా సుమారు 70వేల వరకు దరఖాస్తులు వస్తాయని.. వాటిలో 40వేల నుంచి 50 వేల వరకు బదలీలు జరిగే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు చెబుతున్నారు.

# సింగరేణి నూతన డైరెక్టర్ల ఎంపిక పూర్తి, డైరెక్టర్ ఒపిగా ఎన్‌వికె, పిపిగా జివిఆర్

**రామగిరి, జనవరి 30, ప్రభాతవార్త:** సింగరేణిలో నూతన డైరెక్టర్ల ఎంపిక పూర్తయింది. రామగిరి మండలంలోని లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి, ఆపరేషన్‌గా, అదేవిధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోపవరం వెంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఇంటర్వ్యూలో ఎన్నికవుతారని గత సంచికల్లో 'వార్త దినపత్రిక' చెప్పిన విధంగా సోమవారం సింగరేణి నుంచి అధికారికంగా వెలువడ్డాయి. వివరాల్లోకి వెళితే.. నల్లబంగారు సంస్థ సింగరేణి సంస్థలో నేటితో ఖాళీ అవుతున్న రెండు డైరెక్టర్ల పోస్టులకు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలంలో గల మొట్టమొదటి లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఏన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి, ఆపరేషన్‌గా, అదే విధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోపవరం వెంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఎన్నికవుతారని చెప్పినట్లుగా ఫలితాలు వచ్చాయి.



## చావనైనా చస్తా.. బిజెపితో చేతులు కలపను

### బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్

**పాట్నా, జనవరి 30:** చావనైనా చస్తానుగానీ..ఐక్యముండు బిజెపితో మాత్రం చేతులు కలపనని బీహార్ ముఖ్యమంత్రి,జెడియు అధినేత నితీశ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.బిజెపిది బోగస్‌పార్టీ అని నితీశ్ విమర్శించారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌పై ఆధారం లేకుండా కేసులు పెడుతున్నారని కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపి నేతలనుద్దేశించి నితీశ్ మండిపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్‌పై కేసులు పెట్టి ఆపార్టీ ఏంసాధించిందని నితీశ్ విమర్శించారు. తాము అటల్‌బిహారీ వాజ్‌పేయిని అనుసరించేవారమని నితీశ్ అన్నారు.ఆయనతో తమకుబాగుండేదన్నారు. 2017లో బిజెపితో జట్టుకట్టాం. ఆతర్వాత విడిపోయామని నితీశ్ తనపార్టీకున్న గత అనుబంధాన్ని గుర్తు చేశారు.బిజెపితో కలిసిపోతే చేయగా, ఆఎన్నికల్లో తమకు తక్కువ సీట్లు వచ్చినా..తనను సిఎం పదవి చేపట్టమని బిజెపివారే కోరారని నితీశ్ పేర్కొన్నారు. అయితే,ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులనే బిజెపి ఓడించిందని నితీశ్ ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని 40 సీట్లలో 36 గెలుస్తామని చెబుతున్న బిజెపికి ఒక్క సీటు కూడారాదని నితీశ్ జోస్యం చెప్పారు.కాగా,తాము మరోసారి జెడియుతో పొత్తు పెట్టుకోమని, మరోసారి మోసగించే అవకాశం నితీశ్‌కు ఇవ్వమని బిజెపి బీహార్ శాఖ అధికారం ప్రకటించింది. మరుసటిరోజే అందుకు నితీశ్ కౌంటరివ్వడం గమనార్హం.

### కత్తితో వీరంగం సృష్టించిన ముర్తజా అబ్బాసీకి

## మరణశిక్ష విధించిన కోర్టు



**లక్నో, జనవరి 30:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ గోరఖ్‌నాథ్ ఆలయంలోకి చొరబడి కత్తితో భీభత్సం సృష్టించిన ఘటనలో జాతీయ దర్యాప్తు సంస్థ కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముర్తజా అబ్బాసీని దోషిగా తేల్చిన ప్రత్యేక ఎన్ఐఎ కోర్టు అతడికి మరణశిక్ష విధించింది. దాదాపు తొమ్మిది నెలల క్రితం గతేడాది ఏప్రిల్‌లో గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో భద్రతా ఉల్లంఘన ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గోరఖ్‌పూర్‌కు చెందిన ముర్తజా అబ్బాసీ కత్తితో వీరంగం సృష్టించాడు. ఆలయంలోకి బలవంతంగా ప్రవేశించేందుకు యత్నించిన అతడు అడ్డొచ్చిన యుపి పిఎసి జవాన్లపై దాడి చేశాడు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ భక్తులతో నిండిపోయిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లుగాయపడ్డారు. అనంతరం పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న అబ్బాసీని పోలీసులు పట్టుకుని అరెస్టుచేశారు. ఉగ్రకుట్రలో భాగంగానే నిందితుడు ఈ దాడికి పాల్పడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అనంతరం ఈ ఘటనపై ఉగ్రవాద నిరోధక బృందం దర్యాప్తు చేపట్టింది. విచారణలో అబ్బాసీ నుంచి కీలక విషయాలురాబట్టింది. తనకు ఐసిస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నట్లు అతడు దర్యాప్తులో అంగీకరించాడు. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో అబ్బాసీని ఎన్ఐఎ కోర్టు దోషిగా తేల్చింది. అతడికి మరణశిక్ష విధిస్తూ నేడు తీర్పు వెలువరించింది. అబ్బాసీ ఐఐటి ముంబయి నుంచి 2015లో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తిచేశాడు.అనంతరం రెండు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం కూడా చేశాడు.అయితే 2017 నుంచి అతడు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు అబ్బాసీ కుటుంబసభ్యులు ఆ మధ్య తెలిపారు.

## అత్యాచారం కేసులో దోషిగా ఆశారాం బాపూ



**గాంధీనగర్, జనవరి30:** పదహారేళ్ల బాలికపై అత్యాచారం కేసులో అరెస్టయి ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తోన్న ఆధ్యాత్మికవేత్త ఆశారాం బాపూ మరో రేప్ కేసులో దోషిగా తేలారు. దాదాపు దశాబ్దం క్రితం నాటి అత్యాచారం కేసు లో గుజరాత్ కోర్టు ఆయన్ను దోషిగా నిర్ధారించింది. 2013లో గుజరాత్ మొతెరాలోని ఆశారాం బాపూ ఆశ్రమంలో పని చేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు కాగా దీనిపై విచారణ జరిపిన గాంధీనగర్‌లోని సెషన్స్‌కోర్టు ఈ కేసులో ఆశారాం ను దోషిగా తేల్చింది. సూరత్‌కు చెందిన ఒక మహిళ ఆశారాం బాపూతో పాటు మరో ఏడుగురిపై అత్యాచారం, అక్రమ నిర్బంధం కేసు పెట్టారు. వీరిలో ఒకరు విచారణ పెండింగ్‌లో ఉండగానే 2013 అక్టోబర్‌లో మృతి చెందగా, 2014 జులైలో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సరైన ఆధారాలు చూపనందున ఆశారాం భార్యతో పాటు మరో ఆరుగురిని గాంధీనగర్‌లోని న్యాయస్థానం దోషులుగా పేర్కొంది. ఈ కేసులో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి దోషులకు శిక్షలను ఖరారు చేయనున్నారు. 2018లో జోధ్ పూర్ ట్రయల్ కోర్టు ఆశారాం బాపును అత్యాచారం కేసులో దోషిగా తేల్చడంతో ప్రస్తుతం ఆయన జోధ్‌పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. గతంలో జోధ్ పూర్‌లోని ఆశ్రమంలో 16 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోప ణలపై నమోదైన కేసులో దోషిగా తేలడంతో అతడిని ఇండోర్‌లో అరెస్టు చేసిన పోలీసులు అనంతరం జోధ్‌పూర్‌కు తరలించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 80

### దేశంలో మొత్తం బాధితులు 4,46,82,719

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 80 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,82,719కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,50,131మంది కోలుకోగా 1848 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,129కి చేరగా,79,88,631 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 68,29,660కి చేరింది. అందులో 67,56,893మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,871 చేరింది.అందులో 40,32,388మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,651కి చేరింది. అందులో 35,56,553 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌ను అవమానించకండి

### బిజెపికి మమతా బెనర్జీ హెచ్చరిక

**కోల్‌కతా, జనవరి 30:** నోబెల్ గ్రహీత అయిన అమర్త్యసేన్‌ను అవమానించవద్దని బిజెపికి పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ హెచ్చరించారు. ఆయన సమస్యలను తీర్చకుండా కొత్త సమస్యలు సృష్టించి ఆయన ఇబ్బందులు పడేలా చేయొద్దని సూచించారు. ఇదే సమయంలో విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని కాషాయీకరణ చేయడం మానుకోవాలని హితవు పలికారు. భూ వివాదంలో అమర్త్యసేన్‌కు అండగా మమత బెనర్జీ నిలిచారు. సోమవారం ఆమె శాంతినికేతన్‌లోని అమర్త్యసేన్ ఇల్లును సందర్శించారు. అక్కడ ఆయనతో చాలాసేపు మాట్లాడారు. అనంతరం అమర్త్యసేన్ నివాసానికి సంబంధించిన భూపత్రాలను ఆయనకు అందచేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ అమర్త్యసేన్‌ను అవమానించేలా బిజెపి ప్రయత్నిస్తున్నది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ద్వారా ప్రతిదీ జరగదని, ప్రజాకోర్టులు కూడా ఉన్నది గుర్తుంచు కోవా లన్నారు. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ పరిశీలిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. బిజెపి చర్యలను నిరసిస్తూ అమర్త్యసేన్ మాట్లాడిన తర్వాత ఆయనపై బిజెపి కారాలు మిరియాలునూరుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. నోబెల్ గ్రహీతను సన్మానించడానికి బదులుగా ఆయనను బిజెపి నిరంతరం వేధింపులకు గురి చేస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. కేవలం 13 డెసిబుల్ భూమికోసం పోరాటం జరుగుతున్నదని చెప్పారు. విశ్వభారతి విశ్వవిద్యాలయం తప్పుడు వాదనలు చేస్తున్నదని మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే అమర్త్యసేన్‌ను అవమానిస్తున్నారని, దాంతో ఆయనకు అండగా నిలిచి సమస్యను పరిష్కరించేందుకు ఆయన ఇంటికి వచ్చినట్లు తెలిపారు. అమర్త్యసేన్ 13 డెసిబెల్ విశ్వవిద్యాలయం భూమిని ఆక్రమించారని విశ్వభారతి విద్యాలయం ఆరోపించింది. ఆ భూమిని తిరిగి ఇవ్వాలని అమర్త్యసేన్‌కు ఈ నెల 27న పంపిన లేఖలో కోరారు. ఈ నేపథ్యంలో అసలు భూమి రికార్డులను మమతా బెనర్జీ తవ్వితీశారు. ఈ పత్రాలను స్వయంగా అందచేసేందుకు అమర్త్యసేన్ ఇంటికి ఆమె వచ్చారు. మరోవైపు క్యాంపస్‌లో తనకున్న భూమిలో ఎక్కువ భాగం తన తండ్రి మార్కెట్ నుంచి కొనుగోలు చేశారని, మరికొన్ని ప్లాట్లను లీజుకు తీసుకున్నారని అమర్త్యసేన్ పేర్కొంటున్నారు.



# నేటి నుంచి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు, రోడ్ షోలు

### ఢిల్లీకి వెళ్లిన ఎపి పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలను పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ఉపకరించే రోడ్ షోలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోడ్‌షో మంగళవారం ఢిల్లీలో జరగనుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర పరిశ్రమలశాఖ మం త్రి గుడివాడ అమర్నాథ్ ఢిల్లీ సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రాష్ట్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు, రాష్ట్రాల నుంచి పెట్టుబడిదారులను పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించేందుకు పలు ప్రాంతాల్లో రోడ్ షోలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని లీలా ప్యాలెస్‌లో మంగళవారం కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సుమారు 40 నుంచి 45 దేశాలకు చెందిన ప్రతినిధులను విశాఖ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామని తెలిపారు. పారిశ్రామికంగా వివిధ రంగాలలో ప్రాముఖ్యత చెందిన అమెరికా, సౌత్ కొరియా, జపాన్, యునైటెడ్ అరబ్, ఎమిరేట్స్, సింగపూర్ తదితర దేశాలలోని పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రంలోని వనరులను మానవ వనరులను గురించి వివరించనున్నామని మన రాష్ట్రంలో అమలుచేస్తున్న అత్యంత సరళమైన పారిశ్రామిక విధానాన్ని వారికి వివరిస్తామని తెలిపారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఇటువంటి సదస్సులు నిర్వహించలేకపోయామని మార్చిలో జరిగే సదస్సు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మారుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు 13 రంగాలకు సంబంధించిన పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని వీటిలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్, ఎగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ రెన్యువబుల్ ఎనర్జీ, పెట్రోలియం, పెట్రో కెమికల్స్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎక్విప్మెంట్స్ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ ఇంఫ్రాస్ట్రక్చర్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ఎమ్మెస్, ఎం ఇ స్టార్టప్స్ అండ్ ఇన్నోవేషన్, టెక్స్టైల్స్ అండ్ అపరల్స్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఫార్మాస్యూటికల్ అండ్ లేఫ్ సైన్సెస్ రంగాలు ఉన్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అమర్నాథ్ చెప్పారు. కకోవిడ్ పరిస్థితులను తట్టుకుని కూడా ఎంఎస్ఎంఈలకు ఇన్సెంటివ్ ఇస్తున్న విషయాన్ని అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# కన్నడ నటుడు మన్‌దీప్‌రాయ్ కన్నుమూత



**బెంగళూర్, జనవరి 30:** ప్రముఖ కన్నడ నటుడు మన్‌దీప్‌రాయ్(73) కన్నుమూశారు. గత డిసెంబర్‌లో ఆయన గుండె సంబంధ సమస్యలతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. రాయ్ మొదట ముంబయిలో థియేటర్ ఆర్టిస్ట్‌గా నటనారంగంలోకి అడుగుపెట్టారు.

శంకర్‌నాగ్ దర్శకత్వంలో 1980లో విడుదలైన మించిన ఓట్ట అనే కన్నడ చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. శంకర్‌నాగ్ దర్శకత్వంలో వచ్చిన పలు సినిమాల్లో మన్‌దీప్ నటించారు. పుష్పక్, ఆకస్మిక, కుషి, అమృతధారే, గీత, అపూర్వ సంగమ, యేలు సుత్తిన కోటే, అసెగొబ్బ మెసెగొబ్బసహా మొత్తం 500 చిత్రాల్లో మన్‌దీప్ నటించారు. బెంగాలీ అయిన రాయ్ కన్నడ చిత్ర రంగంతో అనుబంధం వల్ల కర్నాటకలో స్థిరపడ్డారు.

# మంచు దుప్పటిలో కేదార్‌నాథ్ ఆలయం



**డెహ్రాడూన్, జనవరి 30:** ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. గతరాత్రి నుంచి అక్కడ మంచు కురుస్తోందని అధికారులు తెలిపారు. కేదార్‌నాథ్ ఆలయం, దాని పరసిర ప్రాంతాల్లో సుమారు 5 అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అక్కడి కొండలన్నీ మంచు దుప్పటిని పరుచుకుని శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. కొన్ని చోట్ల హిమపాతం వర్షంలా కురుస్తోంది. ఈ నేపథ్యంలో పర్యాటకులకు అధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. పలు మార్గాల్లో రహదారులు మూసుకుపోయాయని, సూచనలు గమనిస్తూ ప్రయాణాలు సాగించాలని ప్రకటన జారీ చేశారు. వర్షం, మంచు కారణంగా గంగోత్రి జాతీయ రహదారిపై ధారసు బంద్, బందర్‌కోట్ సమీపంలో రహదారిపై శిథిలాలు మేట వేశాయి. యమునోత్రి జాతీయ రహదారిపై జాంకిచట్టి, రాడి టాప్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్ అయింది. దయచేసి జాగ్రత్తగా ప్రయాణించండి అని ఉత్తరకాశీ పోలీసులు సూచించారు. చార్‌ధామ్‌గా పేరున్న కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి ప్రాంతాలను యేటా వేలాది మంది భక్తులు సందర్శిస్తారు. ఏటా శీతాకాలంలో ఈ ఆలయాల తలుపులు మూసుకుంటాయి. తిరిగి పరిస్థితులు మెరుగుపడ్డ తర్వాత పర్యాటకులను అనుమతిస్తారు. ఈసారి కేదార్‌నాథ్ థామ్ తలుపులు ఏప్రిల్ 26న, గంగోత్రి, యమునోత్రి తలుపులు ఏప్రిల్ 22న తెరుచుకుంటాయని ఆలయ కమిటీలు జనవరి 27న తెలిపాయి. బద్రీనాథ్ థామ్ తలుపులు ఏప్రిల్ 27 నుంచి తెరుచుకోనున్నాయి. కేదార్‌నాథ్, యమునోత్రి, గంగోత్రి తలుపులు తెరిచే తేదీలను ప్రకటించడంతో చార్ థామ్ యాత్రకు సన్నాహాలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నాలుగు పురాతన పుణ్యక్షేత్రాలను సందర్శించుకునేందుకు భక్తులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్నారు.

## బర్త్‌డే పార్టీలో కాల్పులు, 8మంది మృతి

**ఖెబెర్హా, జనవరి 30:** దక్షిణాఫ్రికా ఈస్టర్న్ కేప్ రాష్ట్రంలో ఇద్దరు దుండగులు జరిపిన కాల్పుల్లో 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఖెబెర్హా పట్టణంలోని క్వాజాకేలే ప్రాంతంలోని ఓ ఇంట్లో ఆదివారం సాయంత్రం బర్త్ డే పార్టీ జరుగుతుండగా దుండగులు కాల్పులకు తెగబడ్డారు. పార్టీకి హాజరైన వారిలో8మంది చనిపోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దుండగులను పట్టుకునేందుకు గాలింపు చేపట్టామని పోలీస్ అధికారులు తెలిపారు. కాల్పులకు కారణమేమిట న్నది ఇంకా నిర్ధారణ కాలేదు. గతేడాది జులైలో కూడా ఇలాంటి ఓ ఘటన ఆ దేశంలో జరిగింది. 19మంది ఆ కాల్పుల ఘటనలో మృతి చెందారు. సుమారు ఆరు కోట్ల జనాభా ఉన్న దక్షిణాఫ్రికాలో సగటున యేడాదికి 20,000మంది హత్యకు గురవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ప్రపంచంలోనే ఇది అత్యధిక హత్యల రేట్ అన్నది గమనార్హం.



## క్షిపణి దాడి చేస్తానని పుతిన్ బెదిరించారు

### బ్రిటన్ మాజీప్రధాని బోరిస్ జాన్సన్



**లండన్, జనవరి 30:** రష్యా అధ్యక్షుడు పుతిన్ తనను బెదిరించారని బ్రిటన్ మాజీప్రధాని బోరిస్‌జాన్సన్ సంచలన ఆరోపణలు చేశారు. తనను వ్యక్తిగ తంగా లక్ష్యంగా చేసుకొని క్షిపణి ప్రయోగం చేయిస్తానని బెదిరించినట్లు జాన్సన్ వెల్లడించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య చేపట్టడానికి ముందు తనకు ఫోన్‌లో ఈ హెచ్చరిక చేసినట్లు జాన్సన్ తెలిపారు.' పుతిన్ వర్సెస్ ది వెస్ట్' పేరుతో మూడు భాగాలుగా తీసిన బిబిసి డాక్యుమెంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి ముందు పుతిన్ తనపై బెదిరింపులకు దిగారని జాన్సన్ ఆరోపించారు.' బోరిస్ నిన్ను ఇబ్బంది పెట్టాలని నాకు లేదు. కానీ, క్షిపణితో దాడి చేయాలనుకుంటే ఒక్క నిమి షం చాలు' అని పుతిన్ హెచ్చరించినట్లు జాన్సన్ తెలిపారు. పుతిన్ వ్యాఖ్య లకు తాను బెదిరిపోలేదని, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మద్దతు ఇవ్వ డానికే మొగ్గు చూపానని జాన్సన్ పేర్కొన్నారు. కానీ, పుతిన్‌తో జరిగిన తన ఫోన్ సంభాషణలో సమీపం భవిష్యత్‌లో ఉక్రెయిన్ నాటోలో చేరబోదంటూ తాను చెప్పానని జాన్సన్ వెల్లడించారు. నాటోలో చేరొద్దని ఉక్రెయిన్‌ను రష్యా హెచ్చరించిన విషయం గమనార్హం. తమ హెచ్చరికను ఉక్రెయిన్ పట్టించుకోనందునే రష్యా దాడులకు దిగింది. యూరప్ ప్రాంతంలో రష్యా ఆధిపత్యానికి అడ్డుకట్ట వేసేందుకే నాటో(నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) కూటమి ఏర్పడిందన్నది అంతర్జాతీయ రాజకీయాల పట్ల అవగాహన ఉన్నవారికి తెలిసిందే. నాటోలో అమెరికా, యుకెసహా పలు పాశ్చాత్య దేశాలు సభ్యత్వం కలిగిఉన్నాయి. నాటోలో చేరేందుకు జెలెన్‌స్కీ ఎంతో ఆసక్తి చూపారు. అది ఇష్టంలేని రష్యా గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై సైనిక చర్యను ప్రారంభించింది.



## మసీదులో బాంబు పేలుడు..

### 44 మంది మృతి, 150 మందికి గాయాలు

**ఇస్లామాబాద్, జనవరి 30:** పాకిస్థాన్ ముష్కరులు మరోసారి పేట్రేగిపోయారు. ఓమసీదు లక్ష్యంగా బాంబుదాడికి పాల్పడారు. పెషావర్‌లోని ఓ మసీదులో సోమవారం భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 44మంది మృతిచెందగా,సుమారు 150మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. పెషావర్‌లోని పోలీస్‌లైన్స్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం మసీదులో ప్రార్థనల సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు పోలీసులు వెల్లడించారు. అనేక మంది క్షతగాత్రులు తమ ఆస్పత్రిలో చేరినట్లు పెషావర్‌లోని లేడీ రీడింగ్ ఆస్పత్రి అధికార ప్రతినిధి మహమ్మద్ అసీం వెల్లడించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశాన్ని పూర్తిగా సీజ్ చేసిన పోలీసులు, కేవలం అంబులెన్సులను మాత్రమే అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఈ పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కుప్పకూలిపోగా, ఆ శిథిలాల కింద కొందరు చిక్కుకున్నట్లు పోలీసు అధికారి సికిందర్ ఖాన్ తెలిపారు. గతేడాది కూడా పెషావర్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. కచా రిసల్దార్ ప్రాంతంలోని షియా మసీదులో జరిగివన ఆత్మాహుతి దాడిలో 63 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ఘటన మసీదులో బాండు పెట్టడం వల్ల జరిగిందా, లేదంటే ఆత్మాహుతి దాడా అనే విషయంలో స్పష్టత రాలేదు. రోడ్లను మూసివేసిన అధికారులు రెడ్‌జోన్ ప్రకటించారు. ఈ ఘటనపై పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్పందించారు. ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## ఒకే ఒక్కడు..ఏకంగా 33 స్థానాల్లో ఇమ్రాన్ పోటీ




**లాహోర్, జనవరి 30:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరగబోయే జాతీయ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆయన ఒక్కరే 33 స్థానాల నుంచి పోటీ చేయనున్నారు. పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వైస్ చైర్మన్ షా మహ్మద్ ఖురేషీ వెల్లడించారు. ఉప ఎన్నికలు జరిగే మొత్తం 33 పార్లమెంటరీ స్థానాలన్నింటి నుంచి పిటిఐ తరపున ఇమ్రాన్ ఖాన్ ఒక్కరే పోటీ చేయనున్నట్లు ఖురేషీ తెలిపారు. ముందస్తు ఎన్నికల విషయంలో అధికార పార్టీపై మరింత ఒత్తిడి పెంచేందుకే పిటిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ స్థానాలకు మార్చి 16న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు పాకిస్థాన్ ఎన్నికల సంఘం గత శుక్రవారం వెల్లడించింది. ఇందులో పంజాబ్ ప్రావిన్స్‌లో 12, ఖైబర్ పఖ్తుంఖ్వాల్ 8, ఇస్లామాబాద్‌లో 3, సింధ్‌లో 9, బలోచిస్థాన్‌లో ఒక స్థానానికి ఈ ఎన్నికలు జరగనున్నాయి. గత యేడాది ఏప్రిల్‌లో జరిగిన అవిశ్వాస పరీక్షలో ఓటమి తర్వాత నేషనల్ అసెంబ్లీ సభ్యులు రాజీనామా చేయాలని పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ తమ పార్టీ ఎంపీలకు సూచించారు. అందుకు అనుగుణంగానే పిటిఐ నేతలు రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలను జాతీయ అసెంబ్లీ స్పీకర్ ఒకేసారి ఆమోదించలేదు.వ్యక్తిగతంగా పరిశీలించాల్సి ఉందన్న కారణంతో దశల వారీగా రాజీనామాలనుఆమోదిస్తున్నారు.తాజాగా 33మంది రాజీనామాలను అంగీకరించగా,ఆ స్థానాలకు ఎన్నికల సంఘం ఉపఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మిగతా పిటిఐ సభ్యుల రాజీనామాలను కూడా అంగీకరిస్తే, జాతీయ అసెంబ్లీ నుంచి ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పూర్తిగా వైదొలగినట్లవుతుంది. కాగా పాక్ ప్రస్తుత అసెంబ్లీ పదవీ కాలం ఈ యేడాది ఆగస్టుతో ముగియనుంది. అక్కడినుంచి 90 రోజుల్లోగా సార్వత్రికఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. అయితే అంతకు ముందుగానే ఎన్నికలను నిర్వహించాలని ఇమ్రాన్ ఖాన్ పార్టీ పట్టుబడుతోంది. ఇదిలాఉండగా, ఇమ్రాన్‌ఖాన్ ఇలా ఒకేసారి ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేయడం ఇదే తొలిసారి కాదు, గతేడాది అక్టోబరులో జరిగిన జాతీయ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 7 స్థానాల్లో పోటీ చేసి ఆరు చోట్ల విజయం సాధించారు.

## బిబిసి డాక్యుమెంటరీ నిషేధంపై సుప్రీంలో విచారణ



**న్యూఢిల్లీ, జనవరి 30:** 2002 నాటికి గుజరాత్ అల్లర్లతో అప్పటి సిఎం, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ పాత్రపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా కలకలంరేపుతోంది. ఇప్పటికే బిజెపివ్యతిరేక రాజకీయ పార్టీలు,విద్యార్థిసంఘాలు పలు యూనివర్సిటీల్లో దీన్ని పలుమార్లు ప్రదర్శించాయి. కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించినా పట్టించుకోకుండా దీన్ని ప్రదర్శన కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో నిషేధాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రధాని మోడీపై బిబిసి డాక్యుమెంటరీని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారంసుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వీటిని విచారణకు స్వీకరించమే కాకుండా వచ్చేవారం విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో వచ్చేవారం బిబిసి డాక్యుమెంటరీపై నిషేధం వివా దంలో సుప్రీంకోర్టు వాదోపవాదాలు ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే గుజరాత్ అల్లర్లలో ప్రధాని మోడీకి సుప్రీంకోర్టు గతంలో క్లీన్ చిట్ ఇచ్చేసింది. ఈ నేప థ్యంలో ఈ పిటిషన్ల విచారణ ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీని కేంద్రం తమ అత్యవసర అధికారాలు ఉపయోగించి నిషేధించడాన్ని పలువురు ఇప్పటికే తప్పుబడుతున్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై తమ ప్రత్యేక ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను అత్యవసరంగా లిస్ట్ చేయాలని కోరుతూ సీరియల్ లిటిగెంట్ అడ్వకేట్ ఎంఎల్ శర్మ, సీనియర్ న్యాయవాది సియు సింగ్ చేసిన విజ్ఞప్తుల్ని పరిగణనలోకి తీసుకుంది. శర్మతో పాటు, ప్రముఖ జర్నలిస్ట్ ఎన్ రామ్, సామాజిక కార్యకర్త, లాయర్ ప్రశాంత్ భూషణ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మోయిత్రా మరో పిటిషన్ దాఖలు చేశారు.

## చైనా విషయంలో కేంద్రానికి డిడిఎల్ఐ వ్యూహాం: కాంగ్రెస్ కౌంటర్



**న్యూఢిల్లీ, జనవరి 30:** తూర్పు లధఖ్‌లో చైనాతో ఘర్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాన్ని కాంగ్రెస్ మరోసారి దుయ్యపట్టింది. ప్రభుత్వ వ్యూహాన్ని డిడిఎల్‌జెతో పోలిస్తే చైనాతో సరిహద్దు వివాదంపై వాస్త వాలు వెల్లడించకుండా దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోందని, తమ చర్యలను సమర్థించుకుంటోందని విమర్శలు గుప్పించింది. డిడిఎల్ఐకు హస్తం పార్టీ చెప్పిన అర్థం-డినీ (తిరస్కరించడం), డిస్ట్రిక్ట్ (దృష్టి మరల్చడం), లై (అస త్యాలు, జస్టిస్ (సమర్థించుకోవడం). ఇటీవల విదేశాంగ మంత్రి జై శంకర్ చేసిన వ్యాఖ్యలు, చైనాతో వివాదంవిషయంలో మోడీ ప్రభుత్వ విఫల విధా నాలపై దృష్టి మరల్చడం వంటిదే. తాజాగా వెల్లడైన వివరాల ప్రకారం, 2020 నుంచి తూర్పు లధఖ్‌లో మొత్తం 65 గస్తీ పాయింట్లలో భారత్ 26 పాయింట్లను కోల్పోయింది. నిజానికి 1962కు ఇప్పటికీ పోలికేలేదు. అప్పుడు భారత్ తన భూభాగాన్ని కాపాడుకోవడానికి యుద్ధం చేసింది. 2020లో మాత్రం చైనా దురాక్రమణను వ్యతిరేకించకుండా బలగాలను ఉపసంహరించుకుంటోంది. దాంతో భారత్ వేలచదరపు కిలోమీటర్ల భూభా గాన్ని కోల్పోయింది అని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి మంత్రి చేసిన వ్యాఖ్య లను ఖండించారు. ఒబామా ప్రభుత్వంలో అంబాసిడర్‌గా పనిచేసిన వ్యక్తి జైశంకర్‌ను ఉద్దేశించి అక్కడి విపక్ష నేతలను కలిసే ఉంటారు. అలాంటి వ్యక్తి నుంచి ఈ మాటలు రావడం ఆశ్చర్యంగా ఉంది. విపక్ష నేతలు ఇతర దేశాలకు చెందిన దౌత్యవేత్తలను కలవకూడదా? అని ప్రశ్నించారు. సరిహద్దుల్లో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యల్ని ఇది వరకు విదేశాంగ మంత్రి తిప్పికొట్టిన సంగతి విదితమే. వాస్తవానికి వారు ఆరోపిస్తున్న భూభాగం 1962లోనే ఆక్రమణకు గురైందని తెలిపారు. 2017లో రాహుల్ గాంధీ చైనారాయబారిని కలవడంపైనా విమర్శలుచేశారు. చైనా దురాక్రమణపై ఏదైనా సమాచారం తెలుసుకోవాలంటే తాను చైనా రాయ బారుల దగ్గరకు వెళ్లనని పరోక్షంగా రాహుల్ చర్యను ఎద్దేవా చేశారు. మన దేశ సైనిక నాయకత్వం దగ్గర సందేహాలను నివృత్తి చేసుకుంటానని వ్యాఖ్యా నించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ స్పందన వచ్చింది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన టీమిండియా స్టార్ ఓపెనర్!




**చెన్నై, జనవరి 30:** టీమిండియా స్టార్ ఓపెనర్, తమిళనాడు క్రికెటర్ మురళి విజయ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 16 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నానని సోమవారం ట్వీటర్ వేదికగా వెల్లడించాడు. ఈ సందర్భంగా సుదీర్ఘ పోస్ట్‌ను షేర్ చేసిన మురళీ విజయ్ కెరీర్‌లో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపాడు. 16 ఏళ్ల పాటు టీమిండియాకు ప్రాతినిథ్యం వహించే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నానని మురళీ విజయ్ పేర్కొన్నాడు. నాకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్, చెన్నై సూపర్‌కింగ్స్, చెమ్‌ప్లాస్ట్ సన్మార్ ఫ్రాంచైజీ యాజమాన్యాలకు కృతజ్ఞతలు. నాతో కలిసి ఆడిన ఆటగాళ్లు, మార్గనిర్దేశకం చేసిన కోచ్‌లు, మెంటార్స్‌కు స్పెషల్ థాంక్స్. కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పుడు అండగా నిలిచిన అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటాను. నాపై అన్ కండిషనల్ లవ్ చూపిన నా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. నా సెకండ్ ఇన్నింగ్స్‌ను క్రికెట్‌కు సంబంధించిన వ్యాపారంలో కొనసాగించాను కుంటున్నాను అని మురళీవిజయ్ స్పష్టం చేశాడు. ఇక 38 ఏళ్ల మురళీ విజయ్ భారత్ తరపున చివరిసారిగా 2018 డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనలో ఆడాడు. భారత్ తరఫున 61 టెస్ట్‌లు, 17 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. టెస్ట్‌ల్లో 12 సెంచరీలు, 15 హాఫ్ సెంచరీల సాయంతో 3982 పరుగులు చేసిన విజయ్ వన్డేల్లో ఒక హాఫ్ సెంచరీ సాయంతో 339 పరుగులు, టీ20ల్లో 169 పరుగులు చేశాడు. ఐపిఎల్‌లో 106 మ్యాచ్‌లు ఆడిన విజయ్ 2 సెంచరీలు, 13 హాఫ్ సెంచరీల సాయంతో 2619 పరుగులు చేశాడు. గౌతమ్ గంభీర్ రిటైర్మెంట్ అనంతరం టెస్ట్‌ల్లో ప్రధాన ఓపెనర్‌గా కొనసాగిన మురళీ విజయ్ తర్వాత పేలవ ఫామ్‌తో జట్టులో చోటు కోల్పోయాడు. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకున్న తర్వాత అతనికి అవకాశమే లేకుండా పోయింది. ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్, కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ జట్లకు మురళీవిజయ్ ప్రాతినిథ్యం వహించాడు. అలాగేకౌంటీల్లో ఎసెక్స్, సోమర్‌సెట్ జట్ల తరఫున ఆడాడు. విజయ్‌కు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌తో పాటు లిస్ట్ ఎ క్రికెట్‌లోనూ మంచి ట్రాక్ రికార్డు ఉంది. రిటైర్మెంట్ వయసుకు సంబంధించి విజయ్ ఇటీవలే కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసాడు. ఇండియన్ క్రికెట్‌లో 30 ఏళ్లు దాటితే 80 ఏళ్ల వృద్ధుడిలా చూస్తారని షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే విజయ్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. తన క్లోజ్ ఫ్రెండ్ అయిన దినేశ్ కార్తీక్ మొదటి భార్యను పెళ్లి చేసుకున్న మురళీ విజయ్ అభిమానుల దృష్టిలో ఓ విలన్‌లా మారిపోయాడు. దినేశ్ కార్తీక్ సక్సెస్ సాధించిన ప్రతిసారి మురళీవిజయ్‌ని అతని ఫ్యాన్స్ ట్రోల్ చేస్తూ ఉంటారు. క్లోజ్‌ఫ్రెండ్ అయిన మురళీ విజయ్, దినేశ్ కార్తీక్‌కు తెలియకుండా అతని మొదటి భార్యతో ఎఫైర్ కొనసాగించాడు. తమిళనాడుకు ఆడే సమయంలో దినేశ్ కార్తీక్‌కు మినహా జట్టులో ఉన్న వారందరికీ ఈ విషయం తెలుసు. ఈ మోసంతో కుంగిపోయిన కార్తీక్ దీపికా పల్లికల్ ప్రేమతో తేరుకున్నాడు.

## గిల్‌ను పక్కన పెట్టి పృథ్వీషాను ఆడించాలి!

### -పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఈ ఏడాదిలో టీమిండియా ఆడిన అన్ని టి20 మ్యాచుల్లో శుభ్ మన్ గిల్ ఓపెనర్‌గా వచ్చాడు. ఇషాన్ కిషన్, గిల్ జోడీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆకట్టుకో లేదు. ముఖ్యంగా గిల్ ఆటతీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. గిల్ ఆట వన్డేలకు సరిగ్గా సరిపోతుందని, కానీ టి20ల్లో అతను రాణించడం కష్టమని అంతకుముందు నుంచే కొందరు అంటున్నారు. కానీ వన్డేల్లో అదరగొడుతున్న అతనిపై టీం మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. ముఖ్యంగా కివీస్‌తో సిరీస్‌లో పృథ్వీ షా వంటి విధ్వంసకర బ్యాటర్‌ను ఎంపిక చేసినా కూడా మేనేజ్‌మెంట్ మాత్రం గిల్‌కే అవకాశం ఇచ్చింది. అతనే తమ తొలి ఎంపిక అని హార్దిక్ పాండ్యా కూడా చాలా స్పష్టంగా చెప్పేశాడు. అయితే తనకు వచ్చిన అవకాశాలను గిల్ ఏ మాత్రం ఉపయోగించుకోవడం లేదు. శ్రీలంకతో జరిగిన మూడో టి20లో 46 పరుగులు చేసిన అతను ఆ తర్వాత ఒక్కసారి కూడా 15 పరుగులు కూడా చేయలేదు. కివీస్‌తో జరుగుతున్న టీ20ల్లో కూడా రాణించడం లేదు. ఈ క్రమంలో అతన్ని పక్కన పెట్టి పృథ్వీషాకు అవకాశం ఇవ్వాలని పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా అంటున్నాడు. పృథ్వీషా ఎగ్జయిటింగ్ బ్యాటర్ అని కనేరియా అభిప్రాయపడ్డాడు.



## ఈయన నా కోచ్.. చాహల్‌పై జోకులు పేల్చిన సూర్యకుమార్!

**లక్నో, జనవరి30:** కివీస్‌తో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్లర్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించింది. ఈ విజయంలో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ పాత్ర చాలా కీలకం. అప్పటికే నాలుగు కీలక వికెట్లు కోల్పోయిన స్థితిలో క్రీజులోకి వచ్చిన అతను తన అలవాటుకు భిన్నంగా చాలా నెమ్మదైన ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ చివర్లో మాత్రమే ఒక్క ఫోర్ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో అదే ఒక బౌండరీ. అసలు ఈ మ్యాచ్‌లో ఒక్కటంటే ఒక్క సిక్సర్ కూడా లేదంటే పిచ్ ఎంత కష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే మ్యాచ్‌లో పరిస్థితిపై సూర్యకుమార్ యాదవ్‌ను యుజ్వేంద్ర చాహల్ ఇంటర్వ్యూ చేశాడు. బిసిసిఐ తన సోషల్ మీడియాలో ఈ వీడియోను పంచుకుంది. రెండో టీ20లో మరో వికెట్ పడి ఉంటే టీమిండియా గెలవడం చాలా కష్టమయ్యేది. అలాంటి సమయంలో తన స్వభావానికి భిన్నంగా ఆడి జట్టును గెలిపించిన సూర్యకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. దీనిపై మాట్లాడిన చాహల్ నా బ్యాటింగ్ చూసి ఏమైనా నేర్చుకున్నావా? అని సూర్యను సరదాగా అడిగాడు. దీనికి సూర్య ఇచ్చిన సమాధానం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనికి చాలా సీరియస్‌గా బదులిచ్చిన సూర్య జోకులు పేల్చాడు. లాస్ట్ సిరీస్‌లో నువ్వు ఇచ్చిన సలహా మేరకు చాలా కష్టపడి నా ఆటతీరు మార్చుకున్నా. భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి సలహాలు ఇస్తావని ఆశిస్తున్నా. వ్యూయర్స్ దీన్ని సరదాగా తీసుకోవద్దు. ఈయన నా బ్యాటింగ్ కోచ్ అని చెప్పాడు. ఆ తర్వాత మ్యాచ్ గురించి మాట్లాడుతూ క్రీజులో తను, పాండ్యా ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూనే ఉన్నామన్నాడు. ఏదైనా షాట్ కొట్టబోయి ఎవరు మిస్ అయినా విజయానికి ఒక్క బౌండరీ దూరంలోనే ఉన్నామని చెప్పుకుంటూ వచ్చాం. దాంతో అంత ఒత్తిడి లేదు అని చెప్పాడు.

## వాషింగ్టన్ సుందర్ విషయంలో నాదే తప్పు

### వైరల్‌గా మారిన సూర్య వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఉత్కంఠభరితంగా సాగిన రెండో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1,1తో సమంగా నిలిచింది. ఈ క్రమంలో జట్టును గెలిపించిన సూర్యకుమార్ యాదవ్ చేసిన కీలక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పది ఓవర్లు, స్కోరు బోర్డుపై 49 పరుగులు, ఓపెనర్లు అప్పటికే ఔట్. ఇక చివరి 10 ఓవర్లలో భారత్ లక్ష్యం 51. చేతిలో ఇంకా ఏడు వికెట్లు ఉన్నాయనే ధీమా. డ్రింక్స్ బ్రేక్ ముగిసిన తర్వాతి ఓవర్‌లోనే కుదురుగా ఆడుతున్న రాహుల్ త్రిపాఠి పెవిలియన్‌కు చేరాడు. ఆ ఓవర్‌లో రెండే పరుగులు వచ్చాయి. దీంతో విజయసమీకరణం 9 ఓవర్లలో 49 పరుగులకు చేరింది. ఇలాంటి సమయంలో సూర్యకుమార్‌తో కలిసి వాషింగ్టన్ సుందర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించాడు. అయితే 36 బంతుల్లో 30 పరుగులుగా భారత విజయ సమీకరణం మారింది. కానీ గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్‌లో



సూర్యకుమార్ చేసిన తప్పిదంతో వాషింగ్టన్ సుందర్ తన వికెట్‌ను త్యాగం చేయాల్సి వచ్చింది. 15వ ఓవర్ మూడో బంతిని ఆడిన సూర్యకుమార్ బాల్ పక్కనే పెట్టుకుని మరీ పరుగు కోసం ముందుకొచ్చేశాడు. అప్పటికీ వాషింగ్టన్ సుందర్ వద్దని చెబుతున్నా సరే ఆగకుండా నాన్‌స్ట్రైకింగ్ వైపు దూసుకొచ్చాడు. దీంతో సూర్యకుమార్ వికెట్ విలువను గుర్తెరిగిన సుందర్ అడుగులు ముందుకేసి రనౌట్ రూపంలో తీవ్ర అసంతృప్తితో డగౌట్‌కు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో చివరి వరకూ క్రీజ్‌లో ఉండి భారత్‌ను విజయతీరాలకు చేర్చిన సూర్య కుమార్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకొన్నాడు. ఈ సందర్భంగా వాషింగ్టన్ సుందర్ రనౌట్ విషయంలో తనదే తప్పు అని అంగీకరించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ రనౌట్ విషయంలో పూర్తిగా నాదే తప్పు. బంతి ఎక్కడికి వెళ్లిందనేది నేను గమనించలేదు. అక్కడయితే ఖచ్చితంగా పరుగు రాదు అని వెల్లడించాడు. కఠినమైన పిచ్ మీద ప్రతి పరుగూ రాబట్టడం కష్టంగా మారింది. అయితే చివరి వరకు బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించడం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. సుందర్‌ను రనౌట్ చేయడంపై సూర్య చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నిజాయితీగా అంగీకరించిన సూర్యను అభిమానులు, నెటిజన్లు ప్రశంసించారు. అలాగే టీమిండియాను గెలిపించినందుకు అభినందనలు తెలిపారు.

## ప్రపంచకప్ విజయం వెనుక తండ్రి త్యాగం!



**హైదరాబాద్, జనవరి 30:** గొంగడి త్రిష ప్రస్తుత భారత క్రికెట్‌లో మారుమోగుతున్న పేరు. సౌతాఫ్రికా వేదికగా జరిగిన అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్లో టాప్ స్కోరర్‌గా నిలిచిన ఈ తెలంగాణ తేజం, భద్రాచలం ముద్దు బిడ్డ. భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించింది. తొలి అండర్ 19 టీ20 ప్రపంచకప్‌లో 17 ఏళ్ల త్రిష తన ప్రదర్శనతో మెప్పించింది. 7 మ్యాచ్‌ల్లో 116 పరుగులు చేసింది. అందులో స్కాట్లాండ్‌పై ఓ అర్థశతకమూ చేసింది. అవకాశం వచ్చిన ప్రతిసారి సత్తా చాటింది. కీలకమైన ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలోనూ గొప్పగా ఆడింది. పిచ్‌ను అర్థం చేసుకుని, పరిస్థితులకు తగినట్లుగా ఆడి జట్టును విజయం వైపు నడిపించింది. సౌమ్య తివారితో కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసి అండర్ 19 వరల్డ్‌కప్‌ను దేశానికి అందించింది. ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన ఇంగ్లండ్ కెప్టెన్‌ను స్టన్నింగ్ క్యాచ్ ద్వారా ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపుతిప్పింది. త్రిష పట్టిన క్యాచ్ ఈ టోర్నీకే హైలెట్‌గా నిలిచింది. దాంతో త్రిష సొంతూరైన భద్రాచలంలో క్రీడాభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. మ్యాచ్ ఆద్యంతం టీవిల్లో వీక్షించిన అభిమానులు గెలిచిన అనంతరం రోడ్లపైకి వచ్చి సంబరాలు జరిపారు. బాణాసంచా కాల్చుతూ జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. భద్రాచలంలో జిమ్ నిర్వహించే గొంగడి రామిరెడ్డి కుమార్తె అయిన త్రిషను చిన్నతనం నుంచే క్రికెట్‌లో తీర్చిదిద్దారు. ఎనిమిదేళ్ల వయసులోనే జిల్లాస్థాయి క్రికెట్ పోటీ ల్లో రాణించి ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచింది. స్థానిక కళా శాల క్రీడా మైదానంలో త్రిషకు ఓనమాలు నేర్పిన రామిరెడ్డి, తన కూతురును అంతర్జాతీయ క్రీడాకారిణిగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్‌కు కుటుంబాన్ని తరలించి, త్రిషను ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దారు. కూతురుకు మెరుగైన శిక్షణ ఇప్పించేందుకు ఉద్యోగం కూడా మానేసి ఆమె సక్సెస్ కోసం పరితపించాడు. చివరకు తాను అనుకున్న విధంగా త్రిష అంతర్జాతీయ స్థాయిలో అదరగొట్టడం, మహిళల క్రికెట్‌కు తొలి ఐసిసి టైటిల్ అందించడంతో అతని ఆనందానికి హద్దేలేకుండా పోయింది. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్ యాంకర్‌తో మాట్లాడుతూ భావోద్వేగానికి గురైంది. ప్రపంచకప్ గెలిచిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. గాల్లో తేలిపోతున్నట్లు ఉంది. టోర్నీలో నాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నించా. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో ఓపెనర్‌గా పంపించారు. ఆ పిచ్ కాస్త భిన్నంగా స్పందించింది. స్పిన్నర్స్‌కు అనుకూలించింది. అందుకే జాగ్రత్తగా ఆడా. ఈ కప్పు గెలవడమే ఇప్పటి వరకు నా జీవితంలో అత్యుత్తమ క్షణం అని త్రిష చెప్పుకొచ్చింది. తమ విజయానికి కృషి చేసిన కోచ్‌లకు కృతజ్ఞతలు తెలిపింది.

## 6వేల మందికి ఫిలిప్స్ ఉద్వాసన!

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫిలిప్స్ మరోసారి కోతలను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో మరో 6వేల మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ ఉత్పత్తుల్లో ఒకటైన స్లీప్ రెస్పిరేటర్స్‌లో లోపాల కారణంగా భారీ నష్టాలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకుంది. కాగా కంపెనీ నుంచి వేల సంఖ్యలో ఉద్యోగుల కోతల ప్రకటన వెలువడడం మూడు నెలల్లో ఇది రెండోసారి. తాజా కోతల గురించి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాయ్ జాకోబ్స్ ప్రకటన చేశారు. కఠినమైన నిర్ణయమే అయినప్పటికీ ఉద్యోగుల సంఖ్యను మరింత తగ్గించుకోక తప్పని పరిస్థితి నెలకొందని వెల్లడించారు. మా పనితీరును మెరుగు పర్చుకోవడం, ఉత్పాదకతను పెంచుకోవడానికి మా పని విధానాన్ని సులభతరం చేసుకోవడం ఇప్పుడు అత్యవసరం. అందుకే కష్టమైనా సరే, 2025 నాటికి దాదాపు 6వేలమంది ఉద్యోగులను తొలగించక తప్పట్లేదు అని జాకోబ్స్ ప్రకటించారు. తాజా లేఆఫ్‌ల్లో భాగంగా 2023లోనే దాదాపు 3వేల మందిని విధుల నుంచి తప్పించనున్నట్లు తెలుస్తోంది. కాగా గతేడాది అక్టోబరులో కంపెనీ 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటిస్తూ సిఇఓ జాకోబ్స్ ఆ నిర్ణయాన్ని ప్రకటించారు. అంటే రానున్న రెండేళ్లలో కంపెనీ మొత్తంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనుంది.




# అదానీకి హిండెన్‌బర్గ్ స్ట్రాంగ్ వార్నింగ్ !


**వాషింగ్టన్, జనవరి 30:** భారత వ్యాపార వేత్త అదానీని హిండెన్‌బర్గ్ ఇటీవల విడుదల చేసిన సంచలన రిపోర్టు కలలను చిదిమేసింది. దీనిపై ఆయన స్పందిస్తూ భారత్‌పై హిండెన్‌బర్గ్ క్యాలిక్యులేటెడ్ దాడి అని అదానీ అన్నారు. వేగవంతమైన భారత వృద్ధిని అడ్డుకునేందుకు చేసిన కుట్రపూరిత చర్య అని అదానీ అభివర్ణించారు. తన రిపోర్టును విడుదల చేసి గంటలు గడచిన తర్వాత కూడా హిండెన్ బర్గ్ అదానీ విషయంలో వెల్ల డించిన రిపోర్టుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. దాదాపు గా 413 పేజీల రిపోర్టులో అనేక ప్రశ్నలు లేవనెత్తింది. సోమవారం మరోసారి స్పందించిన హిండెన్ బర్గ్ రీసెర్చ్ జాతీయవాదంతో మోసాన్ని కప్పిపుచ్చలేరని



ఘాటు వ్యాఖ్యలు చేసింది. అదానీ గ్రూప్ తన సమాధానంలో వాస్తవ సమస్యల నుంచి దృష్టి మరల్చడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. ఆరోపణలకు సమాధానం చెప్పకుండా అదానీ గ్రూప్ జాతీయవాదాన్ని ఆశ్రయిస్తోందని హిండెన్‌బర్గ్ మరోసారి వ్యాఖ్యానించింది. అమెరికా సంస్థ రీసెర్చ్ రిపోర్ట్ విడుదలతో అదానీకి కంటి మీద కునుకు లేకుండా పోయింది. దీంతో నష్టనివారణ చర్యలు ప్రారంభించిన అదానీ గ్రూప్ జాతీయ వార్తా పత్రికలను ఆశ్రయించింది. వాటిలోని మొదటి పేజీల్లో పెద్దపెద్ద యాడ్స్‌తో ఇన్వెస్టర్లు, ప్రజల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేసింది. అదానీ గ్రూప్ హైడ్రోజన్, విమానాశ్రయాలు, రోడ్లు డేటా సెంటర్లు, డిజిటల్‌పై దృష్టిసారించిన వ్యూహాత్మక వ్యాపార పెట్టుబడులను కలిగి ఉందంటూ ప్రకటనలో పేర్కొంది. రీసెర్చ్ రిపోర్ట్ కారణంగా పతనం కొనసాగడంతో గందరగోళంలో ఉన్న ఇన్వెస్టర్లు అదానీ ఎఫ్‌పివోకు కొంతదూరం పాటించారు. అయితే సోమవారం అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ పుంజుకోవడంతో రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లకు మొగ్గుచూపారు.

## కోలుకున్న సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జనవరి 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. గత వారం రెండు సెషన్లలో ఏకంగా రూ.10 లక్షల కోట్లు నష్టపోయిన ఇన్వెస్టర్లకు సోమవారం ట్రేడింగ్ కొంత ఊరటనిచ్చింది. సోమవారం ట్రేడింగ్‌లో మధ్యాహ్నం వరకు కొంత నష్టాల్లో ఉన్నా, ఆ తర్వాత మెల్లగా లాభాల బాటపట్టాయి. అదానీ గ్రూప్‌లోని పలు కంపెనీలు షేర్లు కోల్పోయాయి. చివరికిసెన్సెక్స్ 169 పాయింట్లు పుంజుకొని 59,500 వద్ద, నిఫ్టీ కూడా 44 పాయింట్లు క్షీణించి 17,648 పాయింట్ల వద్ద నిలిచింది. ఒక దశలో అత్యధికంగా సెన్సెక్స్ 550 పాయింట్లు కోల్పోయింది. మళ్లీ చివరికి కోలుకుంది. రిలయన్స్ 1.2శాతం, టెక్ మహీంద్రా 0.8శాతం, హెచ్‌సిఎల్ టెక్ 2శాతం చొప్పున లాభపడ్డాయి. వొడాఫోన్ ఐడియా 6శాతం పెరిగింది. అదానీ ఎనర్జీ, అదానీ టోల్ గ్యాస్ 20శాతం విలువ కోల్పోయాయి. ఇక అదానీ ట్రాన్స్‌మెషీన్స్ 15శాతం నష్టపోయింది. అదానీ విల్మర్, అదానీ పవర్ షేర్ల విలువ కూడా 5శాతం మేర క్షీణించాయి.




## చిప్‌ల కొరతతో ఉత్పత్తిపై ప్రభావం: మారుతి

**న్యూఢిల్లీ, జనవరి 30:** సెమీకండక్టర్ల కొరత ఇంకా కొనసాగుతూనే ఉందని, చిప్‌ల సరఫరాపైనా అనిశ్చితి నెలకొనే ఉందని ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా సిఎఫ్ఒ అజయ్ సేఠ్ తెలిపారు. ఫలితంగా కార్ల ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ విడిభాగాలతోనే గరిష్ట స్థాయిలో ఉత్పత్తిని పెంచుకునేందుకు కంపెనీ ప్రయత్నాలు చేస్తోందని అజయ్ వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసకంలో సరఫరా కొంత మెరుగుపడినప్పటికీ, ఇంకా పరిస్థితి పూర్తిగా చక్కబడకపోవడంతో డిసెంబర్ త్రైమాసికంలో మారుతి 46వేల పైచిలుకు వాహనాలను ఉత్పత్తి చేయలేకపోయింది. మూడో త్రైమాసికం చివరి నాటికి మారుతి వద్ద 3.63 లక్షల వాహనాలకు ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీకి ఉన్న రెండు యూనిట్లకు మొత్తం 15 లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. మరోవైపు కొత్తగా ప్రవేశపెడుతున్న జిమ్నీ, ఫ్రాంక్స్ వాహనాల ద్వారా స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాల విభాగంలో లీడర్‌గా ఎదగాలని భావిస్తున్నట్లు అజయ్ చెప్పారు. అటు అమ్మకాలపరంగా చూస్తే పరిశ్రమను మించే స్థాయిలోనే తమ సంస్థ విక్రయాల వృద్ధి ఉండగలదని భావిస్తున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతీ తెలిపారు. మూడో త్రైమాసికంలో మారుతీ సుజుకీ ఇండియా మొత్తం 4,65,911 వాహనాలను విక్రయించింది.




## భారత్ ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** రాబోయే ఆర్థిక సంవత్సరంలో భారత ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లను దాటుతుందని అంచనా వేస్తున్నట్లు ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ రంగాన్ని విస్తరించే చర్యలు తీసుకుంటోందని, ఐటి హార్డ్‌వేర్, కాంపొనెంట్ తయారీదారులకోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని అమలు చేయనుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. దానివల్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వచ్చే యేడాది ప్రారంభానికి రూ.1.28 లక్షల కోట్లకు చేరుకోగలదని అన్నారు. ఇదివరకే మొబైల్‌ఫోన్‌ల ఉత్పత్తి కూడా రూ.లక్ష కోట్లకు అందుకోగలదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ విభాగం గణనీయంగా వృద్ధి సాధించగలదని తెలిపారు. తయారీకి విలువను జోడించేందుకు ఉత్పత్తిని పెంచాల్సి ఉంటుందని, దీనికోసం తాము కాంపొనెంట్స్, వేరబుల్, ఐటి సర్వర్‌లకు పిఎల్ఐ పథకాన్ని అందించడం లక్ష్యంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. కాగా ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ సంఘం ఇఎల్‌సిఐఎన్ఎ సెమీకండక్టర్లు కాకుండా ఇతర ఎలక్ట్రానిక్స్ భాగాలు, కీలక మాడ్యూళ్ల తయారీని పెంచేందుకు ఎనిమిదేళ్ల పాటు 80 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. రాబోయే బడ్జెట్‌లో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్, సెమీ కండక్టర్ తయారీని ప్రోత్సహించే పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు పొడిగించాలని అభ్యర్థించింది.




# వాణిజ్యం

## అదానీ గ్రూప్‌ను ప్రశ్నించే హక్కు మాకుంది: ఎల్ఐసి

**న్యూఢిల్లీ, జనవరి 30:** హిండెన్ బర్గ్ రీసెర్చ్ దెబ్బకు అదానీ సామ్రాజ్యం షేక్ అవుతోంది. స్టాక్ మార్కెట్లో ఈ కంపెనీ షేర్ల విలువ భారీగా పడిపోతోంది. లక్షల కోట్లు ఆవిరి అయిపోతున్నాయి. అదానీకి సంబంధించిన కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ఆఫ్ఇండియా (ఎల్ఐసి), ఎస్‌బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ యాజమాన్యంతో మాట్లాడుతామని ఎల్ఐసి తాజాగా ప్రకటించింది. తాము అదానీ సంస్థల్లో భారీగా పెట్టుబడులు పెట్టామని, అవసరమైన మేరకు ప్రశ్నించే హక్కు తమకు ఉందని వ్యాఖ్యానించింది. ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ కుమార్ సోమవారం మాట్లాడుతూ 'వాస్తవ స్థితి ఏమిటో మాకు తెలియదు, మేం అదానీ గ్రూప్‌లో పెద్ద పెట్టుబడిదారులం. కాబట్టి అవసరమైన ప్రశ్నలు అడిగే హక్కు మాకు ఉంది. మేం కచ్చితంగా వారితో సంప్రదింపులు జరుపుతాం' అని వెల్లడించారు. మరోవైపు తమ కంపెనీపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని అదానీ గ్రూప్ చెప్పింది. తమ గ్రూప్ వ్యాపారాల్లో ఎలాంటి అవకతవకలు కనుగొనలేకపోయిందని అదానీ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుగేష్ ఇందర్ సింగ్ చెప్పారు. ఈ ఆరోపణలను తమ కంపెనీపై చేసిన దాడిగా మాత్రమే చూడకూడదని, దేశీయ సంస్థల స్వాతంత్ర్యం, సమగ్రత, విశ్వసనీయత, దేశ అభివృద్ధిపై దురుద్దేశపూర్వక దాడిగా చూడాలని కోరారు.

## పతంజలి ఫుడ్స్ నికరలాభం రూ.269 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రైవేట్ రంగ సంస్థ పతంజలి ఫుడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్‌లో నికర లాభం 15శాతం వృద్ధితో 269 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది ఇదే కాలంలో 234 కోట్ల రూపాయలు సాధించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 26శాతం పెరిగి 7,964 కోట్ల రూపాయలకు చేరింది. గతంలో రుచీ సోయా ఇండస్ట్రీస్‌గా కార్యకలాపాలు సాగించిన కంపెనీ గత మూడవ త్రైమాసికంలో 6,301 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించింది. కాగా ఈ యేడాది తొలి 9 నెలల్లో నికర లాభం రూ.572 కోట్ల నుంచి రూ.623 కోట్లకు బలపడింది. మొత్తం ఆదాయం రూ.17,608 కోట్ల నుంచి రూ.23,858 కోట్లకు పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.